ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH
## LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

సోమవారము, ఫిబ్రవరి **18, 2002**

**11శా. స. VII స. వాల్యూం -- I సంబరు -- 1**

శకసంవత్సరము - **1923,** మాఘం - **29**

*MONDAY, THE 18th FEBRUARY, 2002*

**11 L.A. VII S. VOL-- I No. - 1**

29 - MAGH , 1923 - S.E.

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - **500 004.**

LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS
HYDERABAD
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | ః | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ కె. జయరాం |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | శ్రీ కె. హరిబాబు |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | ః | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ ఎం .ఎ.సిద్ధిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| | | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| | | శ్రీ డి . నరసింహులు |
| | | శ్రీ జి . నారాయణరెడ్డి |
| | | కుమారి బి.కె.ఆర్.లక్ష్మి |
| చీఫ్ రిపోర్టర్ | | శ్రీ యం .పాండురంగాచార్య |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

## ( ఏడవ సమావేశము : మొదటి రోజు )
## సోమవారము, ఫిబ్రవరి 18, 2002
## సభ ఉ. 8 గం.30 ని. లకు ప్రారంభమైనది
## ( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

విషయ సూచిక


1. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
2. స్వల్పవ్యవధి ప్రశ్నలు

3. ప్రకటన

1. ప్యానల్ ఛైర్మన్ నియామకం గురించి
2. గవర్నరు ప్రసంగం ప్రతిని సభాసమక్షంలో ఉంచుట గురించి
3. గవర్నరు ప్రసంగం పట్ల ధన్యవాదాలు తెలిపే ప్రతిపాదనకు సవరణలు ప్రతిపాదించుట గురించి

4. జీరో అవర్
5. అర్జీల సమర్పణ
6. సంతాప ప్రతిపాదనలు
   1. మాజీ శాసన సభ్యులు మాజీ శాసన సభ్యులు శ్రీ బెజవాడ పాపిరెడ్డిగారి మృతిపట్ల
   2. మాజీ శాసన సభ్యులు శ్రీ గొట్టిపాటి కొండప నాయుడు మృతిపట్ల
7. సభా కార్యక్రమము
8. సభా సమక్షములో ఉంచిన పత్రములు
   1. ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘాల (సవరణ) ఆర్డినెన్స్, 2002 ప్రతి
   2. 2002, ఫిబ్రవరి 15వ తేదీన సభా కార్యక్రమ సలహా సమితి సమావేశంలో తీసుకున్న నిర్ణయాల ప్రతి

9. ప్రభుత్వ దృష్టికి తెచ్చిన అత్యవసర ప్రజాప్రాముఖ్యం గల విషయములు
   1. కొత్త రేషన్ కార్డుల జారీకి సంబంధించి
   2. విజయనగరం జిల్లా సహకార బ్యాంకులో వ్యవసాయ రంగం విషయంలో పరపతికి సంబంధించి
10. 304వ నిబంధన క్రింద ప్రస్తావించబడిన అంశములు
    1. రాష్ట్రంలోని దేవాలయాలను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దడం గురించి
    2. రాష్ట్రంలో షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగలు, మహిళలు, అల్ప సంఖ్యాక వర్గాలు, ఇతర బలహీన వర్గాలపై పోలీసులు దురుసుగా ప్రవర్తించడం గురించి

&&&&&

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## కూచిపూడి గ్రామాన్ని అంతర్జాతీయ పర్యాటకకేంద్రంగా అభివృద్ధిచేయుట

ప్రశ్న నం . 1 (4079 )

శ్రీ దేవినేని ఉమా మహేశ్వరరావు (నందిగామ) – గౌ.పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ. కూచిపూడి గ్రామాన్ని అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరచాలని ప్రభుత్వం నిర్ణయించిన మాట వాస్తవమేనా?
ఆ. కూచిపూడి నృత్యం ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మాట కూడ వాస్తవమేనా?
ఇ. దానిని అంతర్జాతీయ ప్రమాణాలతో ఉత్తమ పర్యాటక కేంద్రాలలో ఒకటిగా మార్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకున్నదా?
ఈ. అయితే ఈ పథకం ఎప్పుడు అమలుపరుస్తారు?

**పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి (శ్రీ టి. శ్రీనివాసయాదవ్ ):-**

అ . అవునండి.
ఆ. అవునండి
ఇ. అవునండి
ఈ. కూచిపూడి గ్రామాన్ని అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరచే విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

శ్రీ డి. ఉమామహేశ్వరరావు : అధ్యక్షా, తెలుగువారికి గర్వకారణమైన కూచిపూడి నాట్యం ఎంతో మంది నాట్య కళాకారుల కృషి వల్ల ఖండాంతరాల్లో కూడ ఈ కూచిపూడి నృత్యం ప్రసిద్ధి చెందింది. సిద్దేంద్ర యోగి భామా కలాపాన్ని ఇక్కడే రచించి, ప్రదర్శించడం ద్వారా ఈ నాట్యానికి ఒక శాస్త్రీయ నృత్యంగా గుర్తింపు వచ్చింది. శ్రీ వేదాంతం సత్యనారాయణ శర్మ, వేదాంతం రాఘవయ్య, పెద సత్యం, చిన వెంపటి సత్యం వంటి ఎంతో మంది ఉద్దండుల కృషి వల్ల కూచిపూడి నృత్యం దేశ విదేశాల్లో ఖ్యాతి చెందింది. అయితే ఈ కూచిపూడి అగ్రహారంలో సరైన సౌకర్యాలు లేక ఎంతో ఇబ్బంది కల్గుతున్న మాట వాస్తవం . ప్రస్తుతం తెలుగు విశ్వవిద్యాలయం వారు అక్కడ ఒక కళాక్షేత్రాన్ని నిర్వహిస్తూ, కొన్ని కోర్సులను నేర్పిస్తున్నారు. కాబట్టి టూరిజం శాఖ వారు, వారితో సంప్రదించి కూచిపూడి గ్రామాన్ని వెలుగులోకి తీసుకొని రావడానికి ప్రయత్నం చేస్తారా? దానిని అభివృద్ధి చేయడానికి మీరేమైన మాస్టర్‌ప్లాన్‌ను రూపొందించి అమలు చేసే ఆలోచన చేస్తున్నారా? అంతేకాకుండా, మొవ్వ కళాక్షేత్రాన్ని, కృష్ణానది సముద్రంలో కలిసే హంసలదీవిని, విజయవాడలోని భవాని ఐలాండ్స్ ప్రాంతాన్ని , అమరావతి స్థూపాన్ని వీటన్నింటిని కలిపి ఒక ట్యూరిజం ప్యాకేజ్‌గా రూపొందించి, అంతర్జాతీయ ప్రమాణాలకు ధీటుగా పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకొంటారా? అదే విధంగా కూచిపూడి నృత్య కళాకారులకు ప్రభుత్వపరంగా ఏవైన ప్రోత్సహకాలు ఇస్తున్నారా? కూచిపూడి నృత్యంలో పి.జి.కోర్సును సిద్దేంధ్ర యోగి కళాక్షేత్రంలో ప్రారంభించేందుకు గాను తెలుగు విశ్వవిద్యాలయం సహకారం తీసుకొని, నిర్వహించే ఆలోచన ఏమైన ఉందా?

శ్రీ టి. శ్రీనివాసయాదవ్ :- అధ్యక్షా, కూచిపూడి నాట్యం యొక్క ప్రాధాన్యత గురించి అందరికీ తెలుసు. ఈ రాష్ట్రంలోనే కాకుండా దేశ, విదేశాల్లో కూడ ఈ నాట్యానికి ఉన్న ఆదరణను దృష్టిలో ఉంచుకొని ఈ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటున్నది. కృష్ణా జిల్లాలో కూచిపూడి ఒక కుగ్రామం . సిద్దేంద్రయోగి గారు ఈ గ్రామంలో కూచిపూడి నాట్యాన్నికి శ్రీకారం చుట్టారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఈ నాట్యాన్ని భారతదేశంలోనే కాకుండా, అంతర్జాతీయ స్థాయిలో ఒక గుర్తింపు తీసుకొని రావాలనే తలంపుతో 18-3-1999 వ తేదీన మన గౌ.ముఖ్యమంత్రిగారు ఒక ప్రకటన చేయడం జరిగింది. అందులో

భాగంగా, 5 కోట్ల 60 లక్షల రూ.లతో ఒక ప్రణాళిక రూపొందించడమయింది. ఈ నిధులతో పరిపాలన భవనాల నిర్మాణం, స్త్రీ, పురుషుల హాస్టల్స్, స్టాఫ్ క్వార్టర్స్, ఓపెన్ ఏయిర్ థియేటర్, ఎం .పి. థియేటర్ వంటి కనీస సదుపాయాలు కల్పించడానికి ఒక మాస్టర్ ప్లాన్ అమలు చేయడం జరుగుతున్నది. అయితే ప్రత్యేకంగా ఇది తెలుగు విశ్వవిద్యాలయ ఆధీనంలో ఉండటం వల్ల ఆ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, అదే విధంగా హయ్యర్ ఎడ్యుకేషన్ మినిస్టర్‌తోనూ నేను మాట్లాడటం జరిగింది.

ఇకపోతే కూచిపూడి నృత్య కళాకారులకు ప్రభుత్వం తరపున ప్రోత్సహకాలు కూడ ఇవ్వడం జరుగుతున్నది. పసుమర్తి కృష్ణశర్మకి సంగీత నాటక అకాడమి అవార్డు ప్రకటించడం జరిగింది. ఉషా గాయత్రికి, సరళా కుమారికి హంస అవార్డు ఇవ్వడం జరిగింది. రాధా రాజారెడ్డిలకు, వేదాంత సత్యనారాయణ శర్మ, ఈమని కృష్ణారావు, శ్రీమతి శోభానాయుడు, నటరాజ రామకృష్ణలకు అవార్డులు వంటి ప్రోత్సహకాలివ్వడం జరిగింది. అదే విధంగా కూచిపూడి నృత్యాన్ని అభివృద్ధి పరచాలనే ఉద్దేశ్యంతో , యెల్లా వేంకటేశ్వరరావు, నటరాజ రామకృష్ణ, శ్రీమతి శోభా నాయుడు, శ్రీమతి అరుణాభిక్షం , పి.వి.జి. శర్మ వంటి 17 మందితో ఒక కమిటీని వేయడం జరిగింది. అదే విధంగా సిద్దేంద్ర యోగి కళాక్షేత్రంలో సుమారు 40 లక్షల రూ.లతో కొన్ని కనీస సదుపాయాల్ని కల్పించడం జరుగుతున్నది. అక్కడ కొన్ని కోర్సులు కూడ నిర్వహిస్తున్నారు. కూచిపూడిలో ఎం.ఏ. పి.జి.కోర్సు, యక్షగానంలో సర్టిఫికేట్ కోర్సులు నిర్వహించడం జరుగుతున్నది. మిత్రులు అడిగినట్లుగా భవాని ఐలాండ్స్ వంటి ఇతర ప్రాంతాలన్నింటిని కలిపి ఒక ట్యూరిజం ప్యాకేజ్‌గా త్వరలోనే అనౌన్స్ చేయడం జరుగుతుంది.

శ్రీ ఎం .బుద్ధ ప్రసాద్(అవనిగడ్డ) :- అధ్యక్షా, తెలుగు సాంస్కృతిక వైభవాన్ని దిగంతాలకు వ్యాప్తి చెందించిన కూచిపూడి నృత్య జన్మస్థలమైన కూచిపూడి గ్రామాన్ని పర్యాటక కేంద్రంగా రూపొందిస్తామని మూడు సంవత్సరాల క్రితమే మన ముఖ్యమంత్రిగారు ప్రకటించారు. కాని ఇప్పటివరకు ఎటువంటి కార్యక్రమాలు చేపట్టలేదు. ఇప్పుడు మంత్రిగారి మాటల్లో కూడ స్పష్టత లేదు. తెలుగు విశ్వ విద్యాలయం వారు కోర్సులు మాత్రమే నిర్వహిస్తారు. టూరిజంతో దానికి సంబంధం లేదు. అయితే ఇప్పటికే తెలుగు విశ్వవిద్యాలయానికి నిధులు లేవు. కాబట్టి కూచిపూడి గ్రామాన్ని అంతర్జాతీయ స్థాయిలో పర్యాటక కేంద్రంగా వారు తీర్చిదిద్దుతారనుకొంటే అది పొరపాటే అవుతుంది. కాబట్టి టూరిజం శాఖ వారే కూచిపూడి గ్రామాన్ని టూరిస్ట్ సెంటర్‌గా తీర్చిదిద్దాలి. జస్టిస్ చలమేశ్వర్‌గారు ఆ ప్రాంతానికి చెందిన వారు కా వడంతో వారు కొంత చొరవ చూపిస్తున్నారు. అదే విధంగా రాజ్యసభ సభ్యులు ఇచ్చే నిధులతో కొన్ని పనులు చేస్తున్నారు. అయితే టూరిజం శాఖాపరంగా ఎటువంటి అభివృద్ధి పనులు చేపట్టడం లేదు. అక్కడ ఉన్న భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. ఆడిటోరియం కూలిపోయే స్థితిలో ఉంది. ఒకసారి మంత్రిగారు కూచిపూడి గ్రామాన్ని స్వయంగా సందర్శిస్తే, వారికి పరిస్థితులు అర్థమవుతాయి. అంతేకాకుండా, కోణార్క్ దేవాలయం ఉన్న ఒరిస్సా మొదలైన రాష్ట్రాల్లో నృత్యోత్సవాలు నిర్వహిస్తూ ఉంటారు. అదే విధంగా అంతర్జాతీయ స్థాయిలో టూరిజం ఫెస్టివల్ వంటి నృత్యో త్సవాలను కూచిపూడిలో నిర్వహిస్తే, కూచిపూడి గ్రామం అంతర్జాతీయంగా ప్రసిద్ది చెంది,తద్వారా రాష్ట్రంలో టూరిజం అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా మంత్రిగారికి సూచన చేస్తున్నాను.
ఉ.8.40

శ్రీమతి జి. మరియకుమారి(నిడుమోలు) :- అధ్యక్షా, నా నియోజకవర్గంలో కూచిపూడి గ్రామం ఎటువంటి సౌకర్యాలూ లేకుండా ఉంది. అక్కడ కనీసం బస్సు స్టాండు కూడా లేదు. దయచేసి పర్యాటక శాఖామంత్రి గారిని ఆ కార్యక్రమాలు త్వరగా చేపట్టాలని కోరుతున్నాను. ఎంతో దూరం నుంచి, విదేశాల నుంచి కూడా పర్యాటకులు వచ్చి నిరాశా నిస్పృహలతో తిరిగి వెడుతున్నారు. కనుక వెంటనే తగు చర్యలు తీసుకోవాల్సిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కోళ్ల అప్పలనాయుడు(ఉత్తరాపల్లి) :- అధ్యక్షా, అరసవిల్లి సూర్యనారాయణ స్వామి దేవాలయాన్ని కూడా పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడం చాలా అవసరం. ఎందుకంటే సూర్యభగవానుడు ఆదిదేవుడు. అందుచేత ఇటువంటి

దేవాలయాలను పునరుద్ధరించడం, సరైన వసతులు కల్పించడం చాలా అవసరం. యాత్రికులు సరైన వసతులు లేక అటువంటి చోట్లకు వెళ్లలేకపోతున్నారు. అదే విధంగా శృంగవరపుకోట పుణ్యగిరి తీర్థంలో ఒక శివాలయం ఉంది. అక్కడ భారతంలో పేర్కొన్న విరాట పర్వతం ఉంది. విరాటరాజు, పాండవులు అక్కడ కాలక్షేపం చేశారని ప్రతీతి. దానిని ఒక పర్యాటక కేంద్రంగా చేస్తే ఉత్తరాంధ్ర నుంచే కాక ఇతర ప్రాంతాల నుంచి శివరాత్రికి వచ్చే అనేకమంది యాత్రికులకు వీలుగా ఉంటుంది. కాబట్టి పుణ్యగిరిని కూడా పర్యాటక కేంద్రంగా చేర్చాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ టి. శ్రీనివాస్‌యాదవ్ :- అధ్యక్షా, సోదరులు చెప్పిన విధంగా సుమారు రూ.40 లక్షల వ్యయంతో కొన్ని సదుపాయాలను కల్పించి, ఆ వర్కును కూడా స్టార్టు చేయడం జరిగింది. రాజ్యసభ సభ్యుల ఫండ్సు ఉంటే ఉండవచ్చును. కాదనడం లేదు. ప్రభుత్వం కూడా డబ్బు మొబిలైజు చేసి, కనీస సదుపాయాలను కల్పించేందుకు ప్లాను చేస్తున్నాము. కృష్ణా జిల్లా కలెక్టరు గారితో మాట్లాడి, రోడ్లు తదితర సౌకర్యాలన్నీ కల్పించడానికి అంగీకరించడం జరిగింది. ప్రభుత్వం రూ.5 కోట్ల 60 లక్షలుతో ప్లాను చేస్తోంది.

అదే విధంగా తెలుగు విశ్వవిద్యాలయం అధీనంలో అది ఉంది. వారితో మాట్లాడటం జరుగుతోంది. టూరిజం ప్రమోట్ చేయాలనే ఉద్దేశంతో మేము ప్రయత్నం చేస్తున్నాము. తప్పకుండా టూరిజం కంట్రోల్‌లోకి తీసుకుని డెవలప్ చేయాలనే ఉద్దేశం ఉంది. సోదరి మరియకుమారి, కోళ్ల అప్పల నాయుడు గారు చెప్పినట్లు తప్పకుండా ఆ ప్రాంతాలన్నీ డెవలప్ చేయడానికి ప్రయత్నిస్తామని తెలియజేస్తున్నాను.

## సూర్యనారాయణ దేవాలయాన్ని, సరస్వతీ దేవాలయాన్ని అభివృద్ధి చేయుట

ప్రశ్న నెం.2 (3891)

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి (కోయిలకుంట్ల) - గౌరవనీయులైన దేవాదాయ శాఖా మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ. శ్రీకాకుళం జిల్లాలో అరసవెల్లిలోని సూర్యనారాయణ స్వామి దేవాలయాన్ని, శ్రీకూర్మం పుణ్య క్షేత్రాన్ని, ఆదిలాబాదులోని బాసరలోగల సరస్వతి దేవాలయాన్ని అభివృద్ధి పరచేందుకు ప్రభుత్వం తీసుకోదలచిన చర్య లేమిటి?
ఆ. ఆ దేవాలయాలకు చెందిన ఆస్తుల వివరాలేమిటి?
ఇ. ఆ ఆస్తులు దేవాదాయ శాఖ నియంత్రణ క్రింద ఉన్నాయా? లేక అన్యాక్రాంతమైనాయా?

**శ్రీ డి. శివరామరాజు ( దేవాదాయ శాఖామంత్రి ) :-**

అ. అరసవెల్లిలో ఇప్పటికే రూ.51.75 లక్షల వ్యయం గల పనులను పూర్తి చేయడమయింది. రూ.12,44,000 అంచనా వ్యయంతో షాపింగ్ కాంప్లెక్స్‌తో పాటు సత్రాల నిర్మాణం కొనసాగుతున్నది.
శ్రీకూర్మం దేవాలయానికి సంబంధించి కాలక్షేప మండపం, సమాచార కేంద్రం, పుష్కరిణి చుట్టూ ప్రహరీ గోడను నిర్మించే పనులను త్వరలో చేపట్టాలని ప్రతిపాదించడమయింది.
బాసరలోని జ్ఞాన సరస్వతి దేవాలయంలో 2000-2001లో రూ.51.65 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులను పూర్తి చేయడమయింది. రూ.350.19 లక్షల వ్యయం గల పనులు కొనసాగుతున్నాయి.

ఆ. ఆస్తుల వివరాలు ఈ విధంగా ఉన్నాయి :

శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయం, అరసవెల్లి, శ్రీకాకుళం జిల్లా మాగాణి భూమి 73.15 ఎకరాలు. శ్రీ కూర్మనాధస్వామి దేవాలయం, శ్రీకాకుళం, శ్రీకాకుళం జిల్లా మాగాణి భూమి 29.05 ఎకరాలు, మెట్టభూమి 51.34 ఎకరాలు. శ్రీ జ్ఞానసరస్వతీదేవి దేవాలయం, బాసర, ఆదిలాబాదు జిల్లా మెట్టభూమి 80.32 ఎకరాలు, దేవాలయ ప్రాంగణం 24 ఎకరాలు.

ఇ. శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయం, అరసవెల్లి, శ్రీకాకుళం జిల్లా :

9-9-1999 తేదీ గల రెవెన్యూ (దేవాదాయ 4) శాఖ ఎంఎస్ నెం.679 జీఓ ప్రకారం జీతాలకు బదులుగా దేవాలయానికి చెందిన 57 ఎకరాల 24 సెంట్ల భూమి అర్చకుల స్వాధీనంలో ఉన్నది. అంతేకాకుండా 15 ఎకరాల 91 సెంట్ల భూమి కౌలు క్రింద కౌలుదార్ల స్వాధీనంలో ఉన్నది. కౌలు పైకంగా సంవత్సరానికి రూ.40,000 ల మొత్తాన్ని వసూలు చేయడమవుతున్నది.

శ్రీ కూర్మనాధస్వామి దేవాలయం, శ్రీకాకుళం, శ్రీకాకుళం జిల్లా :

మొత్తం 80 ఎకరాల 39 సెంట్ల భూమి కౌలు కింద కౌలుదార్ల స్వాధీనంలో ఉన్నది. కౌలు పైకంగా రూ.1,21,900 మొత్తాన్ని వసూలు చేయడమవుతున్నది.

శ్రీ జ్ఞాన సరస్వతీ దేవి దేవాలయం, బాసర :

అర్చకుల సేవలకు గాను దేవాలయ భూములు వారి స్వాధీనంలో ఉన్నాయి. పై ఆస్తులు సంబంధిత సంస్థల నియంత్రణ క్రింద ఉన్నాయి.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి :- అధ్యక్షా, రాష్ట్రంలో మరెక్కడా లేని అరుదైన దేవాలయాలున్నాయి. అందులో ఒకటి, తమకు తెలుసు, మీ జిల్లాలో సూర్యనారాయణ స్వామి దేవాలయం, శ్రీకూర్మం దేవాలయం. ఇక్కడ బాసరలో సరస్వతీదేవి ఆలయం. తొలిరోజు,భక్తుడిగా నాకు తొలి ప్రశ్న ఇలా పవిత్రమైన దేవాలయాల గురించి వచ్చినందుకు ముందుగా ధన్యవాదాలు.

మేడమ్, మంత్రి గారు తమ జవాబులో సూర్యనారాయణ స్వామి దేవాలయానికి రూ.51.75 లక్షలు ఖర్చు పెట్టామని చెప్పారు. ఈ విషయాన్ని పరిశీలిస్తే, పేరుకే గాని వారు అక్కడ ఖర్చు ఎంత చేసిందీ వెళ్లి చూస్తే గాని తెలియదు. కలెక్టరు శేఖర్‌బాబు గారున్నపుడు శ్రీకాకుళం జిల్లాలో 4 సంవత్సరాల కిందట 25 స్నానపు గదులు, 30 మరుగుదొడ్లు కట్టారు. డెవలప్‌మెంటు అంటూ వారు చెప్పింది అదే. 2 సంవత్సరాల కిందట కలెక్టరు జవహరురెడ్డి, జన్మభూమి నిధులతో ఇంద్ర పుష్కరిణి కొంచెం మోడర్నయిజేషను చేశారు. ఇప్పుడు ఈ సత్రాల నిర్మాణం కోసం కూడా ఖర్చు చేస్తున్నారు. ఇంతకు మినహా ఇంకేం డెవలప్‌మెంటు అక్కడ లేదు. దేవాలయం డెవలప్‌మెంటు అంటే స్నానాల గదులు, లెట్రిన్స్ వంటి సదుపాయాలనా? ప్రభుత్వం చేసిన పనులు ఈ విధంగా వుంటే, అక్కడున్న దాతలు దేవాలయం దుస్థితిని చూడలేక శ్రీకుళం వద్ద ఉన్న అలుగు గ్రామవాసి వరదు బాబ్జీ అనే ఆయన సుమారు రూ.15 లక్షలు ఖర్చు చేసి ఆంత్రాలయంలో గర్భగుడి మరమ్మతు చేయించారు. అరసవెల్లిలో మండా జానకిరామ్ గారు రు.3 లక్షల వ్యయంతో మండపం కట్టించారు. శ్రీకాకుళం టౌనుకు చెందిన జగన్నాధరావు గారు రెండున్నర లక్షలు ఖర్చు చేసి, వెండితో 7 గుర్రాల రథం చేయించారు. వీరు చేసిందే తప్ప డిపార్టుమెంటు చేసిన డెవలప్‌మెంటు అంటూ ఏమీ లేదు. కేవలం లెట్రిన్సు కట్టించారు. పుష్కరిణిలో 4 మెట్లు జన్మభూమి నిధులతో కట్టించారు. రూ.51 లక్షల వ్యయం చేశామని చెప్పారు, మీకు కూడా తెలుసు.

డీప్‌గా పెడితే, టెంపుల్‌కు రూ.31 లక్షలు వార్షిక ఆదాయం వస్తే, వారి ముక్కు పిండి రూ.6 లక్షలు కంట్రిబ్యూషనుగా కమిషనరేట్ వసూలు చేస్తున్నారు. స్టాఫ్‌కు రూ.1 లక్షా 25 వేలు నెలసరి జీతం, రాజభోగాలకు ఖర్చు పోను, టెంపుల్‌కు ఒక్క రాగి పైసా మిగలడం లేదు. అక్కడ వుండే ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు పెద్దిరాజులు చాలా మంచివాడు. ఆయన కాళ్లూ చేతులూ కట్టిపడేసి, ఏమీ చేయలేని పరిస్థితులలో, దుస్థితిలో, గ్రామాలలో ఉండే అతి సామాన్య దేవాలయంగా ఉంచారు దానిని. సందుల్లో, గొందుల్లో ఉండే ఒక సాధారణ దేవాలయంగా ఉంది.

ఉ 8 . 50

ఇంకొక ముఖ్యమైన విషయం మీకు చెప్పాలి . మూలిగే నక్కపైన తాటికాయ పడ్డట్లు బాల సుబ్రహ్మణ్యం గారు దేవాదాయ శాఖ కమీషనర్‌గా వున్నప్పుడు దేవాలయం గురించి ఎడ్వర్టైజ్ చేస్తామని చెప్పి ఒకటిన్న ర లక్షలు స్టాఫ్ దగ్గర వసూలు చేశారు . ఎస్ పి బాలసుబ్రహ్మణ్యంగారు పాడిన భగవద్గీత క్యాసెట్లు అప్పగించి దానికి కూడా ఒకటిన్నర లక్షలు వసూలు చేశారు . దానికి దీనికి ఏమిటి సంబంధం ? ఎస్‌పి బాలసుబ్రహ్మణ్యం గారు పాడివుండవచ్చు,, మహమ్మద్ రఫీగారు పాడివుండవచ్చు, లతామంగేష్కర్‌గారు పాడివుండవచ్చు . ఇవన్నీ వారికి అంటగట్టి ఎడ్వర్టైజ్‌మెంట్‌కు వసూలు చేయడం ఏమిటి ? ముందే అక్కడ పరిస్థితి బాగాలేనప్పుడు ఇటువంటివి వారికి అంటగడితే ఎలా ?

ఇక శ్రీకూర్మానికి వెళితే దశావతారాలలో రెండవ అవతారం కూర్మావతారం . తాబేలు అవతారంలో శ్రీ మహా విష్ణుమూర్తి ఉంటారు .

మేడమ్ స్పీకర్ ః సబ్జక్టు మాట్లాడండి .

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి ః దయచేసి వినండమ్మా, నేను కరెక్టుగానే అడుగుతున్నాను . కరెక్టు ట్రాక్‌లోనే మాట్లాడుతున్నాను .

మేడమ్ స్పీకర్ ః ఎండోమెంట్స్ డిమాండ్స్ ఎలాగూ ఉన్నాయి . మీరు అడిగింది అంతా వారు చెబుతారు . అది బెటర్ కదా .

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి ః నేను చెప్పి తరువాత డిమాండ్ చేస్తాను . ఆయన రు 51 లక్షలు ఖర్చుపెట్టారు . దేనికి ఖర్చు పెట్టారు? బాత్‌రూంలు, లెట్రిన్‌లు కట్టడానికి ఖర్చుపెట్టారు తప్ప దేవాలయానికి ఇంతవరకు ఖర్చుపెట్టలేదు . ఈ శ్రీకూర్మం దేవాలయం గార మండలంలో శ్రీకాకుళానికి 15 కిలోమీటర్ల దూరంలో ఉంది . ఇది పూర్తి శిథిలావస్థలో ఉంది . ఇది తాబేలు అవతారం కాబట్టి అభివృద్ధి కూడా తాబేలు నడక నడుస్తున్నది . ఉన్న మొత్తం భూమిలో వెట్ 50 , డ్రై 30 ఎకరాలు . దానికి 5, 6 సంవత్సరాల క్రితంవరకు శిస్తు వసూలు చేస్తున్నది ఒక రూపాయి మాత్రమే ఇప్పుడు 5, రూపాయలు వస్తులు చేస్తున్నారు . అలాగే ధాన్యం గత 5, 6 సంవత్సరాల క్రితం వరకు 1 బస్తా మాత్రమే వసూలు చేసి ఇప్పుడు 5 బస్తాలు వసూలు చేస్తున్నారు . శ్వేత పుష్కరిణి ఎందుకు ఉపయోగపడుతుందో ఆయనను చెప్పమనండి . చేపల చెరువు చేస్తున్నారు . పవిత్రమైన పుష్కరిణిని దైవకార్యకలాపాలకు వినియోగిస్తారా లేక చేపల చెరువుగా వాడుతారా దయచేసి ఆయనను చెప్పమనండి . చేపల చెరువు ఏమిటి మేడమ్? 20, 25 సంవత్సరాల నుండి చేపల చెరువుగా వుంటే పట్టించుకునే నాథుడు లేడు . విజయనగరం మహారాజుల కాలం నుండి అలాగే జరుగుతుంది . డెవలప్‌మెంట్ యాక్టివిటీస్ అంటే సత్రాలు, గదులు కాదు . దేవాలయ పునరుద్ధరణ జరుగుతోందా ? గర్భగుడి కానీ, దేవాలయం కానీ ఏమయినా

మోడిఫికేషన్ చేస్తున్నారా ? ఇటువంటి పవిత్రమైన దేవాలయాన్ని ఏమి చేయదలచుకున్నారు ? దయచేసి వివరించాలని కోరుతున్నాను .

అరసవెల్లి దక్షిణభారతదేశంలో అరుదైన దేవాలయం . వ్యాసమహర్షి ప్రతిష్టించిన అరుదైన దేవాలయం . సరస్వతీ అమ్మవారు ....

మేడమ్ స్పీకర్ ః అరసవెల్లి కాదు బాసర .

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి ః అమ్మా, చదువుల తల్లి సరస్వతీదేవి గోదావరి ప్రాంతంలో ఇసుకతో చేసిన విగ్రహం . ప్రాంతంలో వారు గానీ దేశం నలు మూలల నుండి ఇక్కడకు వచ్చి అక్షరాభ్యాసం చేసుకుంటారు . డె వలప్‌మెంట్ కమిటీ వలన కొంత అభివృద్ధి జరిగింది . ఐ ఐటి రామయ్య గారితో, ప్రిన్సిపల్ సెక్రటరీ, హయ్యర్ ఎడ్యుకేషన్, ఎండోమెంట్స్ కమీషనర్‌గారు రిపోర్టు ఏమి సమర్పించారని అడుగుతున్నాను . రెండవది దీనిని మంచి పర్యాటక కేంద్రంగా తీసుకోడానికి ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా ? మూడవది సరస్వతీ అమ్మవారు చదువుల తల్లి కాబట్టి బాసరలో అన్ని రకాల ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ డెవలప్ చేయడానికి ప్రభుత్వం ఏమైనా కృషి చేస్తుందా ? ఈ మధ్య కూడా ఒక సంవత్సరం క్రితం సుద్దవాగు మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టుకు ఫౌండేషన్ వేయడానికి మన ముఖ్యమంత్రిగారు వెళ్లారు . బాసరను అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తామని చెప్పారు . అది ఏ విధమైన డెవలప్‌మెంటు ? దయచేసి తెలియజేయాలని సభాముఖంగా అడుగుతున్నాను .

శ్రీ జి అప్పల సూర్యనారాయణ (శ్రీకాకుళం)ః అధ్యక్షా, ముందుగా రామకృష్ణా రెడ్డిగారికి నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను . సరైన సమయంలో ఈ ప్రశ్న అడిగారు . నేను కూడా ఈ క్వశ్చన్ వేశాను . అది కూడా రాబోతున్నది . గతంలో కూడా డోనర్స్‌ను అడిగి బాబ్జీ అనే ఆయన రీ కనస్ట్రక్ట్ చేయాలని అన్నప్పుడు ఆయన ఆ కార్యక్రమం చేయడం జరిగింది . జానకిరాంగారు మండపాన్ని పూర్తి చేయించారు . టూరిజం శాఖ ద్వారా గతంలో శివాజీగారు చెరువు త్రవ్వించడానికి ఇచ్చారు . అక్కడ చాలా మౌలికమైన సదుపాయాలు కల్పించవలసిన అవసరాన్ని గురించి ముఖ్యమంత్రిగారితో చర్చించితే డిఫినిట్‌గా చేస్తామనే విషయం వారు చెప్పారు . అదే సందర్భంగా మంత్రిగారితో మాట్లాడితే బాసర సరస్వతీ ఆలయానికి ఏ విధంగా ఇచ్చామో అదేవిధంగా మీకు కూడా ఇస్తామని తెలియజేశారు . మిమ్ములను అడిగినప్పుడు తిరుపతి దేవస్థానం వారిని కంటాక్ట్ చేసి డబ్బులు ఇవ్వాలనే విషయంలో మీ గుడ్ ఆఫీసెస్ ఉపయోగించడం జరిగింది . కమీషనర్‌గారు, కలక్టరుగారు కూడా డబ్బులు ఇవ్వాలనే విషయం చెప్పడమే కాకుండా కమీషనర్‌గారు ఇంజనీర్‌ను అక్కడకు పంపడం జ రిగింది . ఈ సందర్భంగా సరస్వతీ టెంపుల్‌ను ఏ విధంగా అభివృద్ధి చేశారో అదేవిధంగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇవ్వాలని కోరుతున్నాను . మరి ఈ సందర్భంలో సి జి ఎఫ్ డబ్బులు పెట్టాలంటే చాలా కష్టమైన పని కాబట్టి దానికి ఎగ్జంప్షన్ ఇవ్వాలని కోరుతున్నాను . దీనికి ముఖ్యమంత్రిగారు, మంత్రిగారు పర్మిషన్ ఇచ్చారు కాబట్టి మీరు కూడా చెప్పారు కాబట్టి కమీషనర్‌గారు, కలక్టరుగారు దీనిపై చర్యలు తీసుకుంటున్నారు కాబట్టి తప్పకుండా రెండు మూడు కోట్ల రూపాయలు ఈ కార్యక్రమానికి ఇప్పించాలని కోరుకుంటూ, శ్రీకూర్మం టెంపుల్ అభివృద్ధి చేయడానికి అక్కడ ఉన్న కొలనును ఫిషింగ్‌కు ఇచ్చారనే విషయం తెలిసిన వెంటనే రియాక్ట్ అయి, చాలా తప్పు, టెంపుల్ కొలనులో చేపల పెంపకం మంచిది కాదనే విషయం చెప్పడమే కాకుండా క్యాన్సిలేషన్ చేసి నాకు చెప్పాలని ఆర్డర్స్ ఇచ్చారు కాబట్టి , అక్కడ వచ్చే ఆదాయం కూడా చాలా తక్కువగా ఉన్నందున షాపింగ్ కాంప్లెక్స్ కోసం అనేక రకాలైన డెవలప్‌మెంట్ యాక్టివిటీస్ కోసం డబ్బు ఎడ్జస్ట్ చేయాలని అనుకున్నా చేయలేక పోతున్నాము . అది మంచి టూరిజం సెంటర్ మాత్రమే కాకుండా చాలా ప్రాంతాల నుండి వస్తున్నారు . కోణార్క సూర్యదేవాలయం పూర్తి కాలేదు ఇది పురాతమైన

దేవాలయాలలో ఒకటి అయినందున మీ అందరూ గుడ్ ఆఫీసెస్ ఉపయోగించారు కాబట్టి మీ తాలూకు గౌరవం తగ్గకుండా, స్పీకర్‌గారు రికమండ్ చేశారు . ముఖ్యమంత్రిగారు రికమండ్ చేశారు ., మంత్రిగారు, కమీషనర్‌గారు అందరూ రికమండ్ చేశారు కాబట్టి వారి గౌరవం తగ్గకుండా డెవలప్ చేయాలని కోరుకుంటూ నా పేరు సూర్య నారాయణ మూర్తి ఆయన తాలూకు పేరే . ఆ దేవుని పైన విశ్వాసం ఉంది కాబట్టి ఆ విశ్వాసంతోనే ఇన్నిసార్లు పదవిలోకి వస్తున్నాను కాబట్టి ఈ పదవులను మాకు ఇచ్చిన సూర్యనారాయణ మూర్తి దేవాలయాన్ని డెవలప్ చేయాలని నేను కోరుతున్నాను .

శ్రీ గద్దె బాబూ రావు(చీపురుపల్లి) : మేడమ్ స్పీకర్, శ్రీకాకుళం జిల్లాలో అరసవెల్లి సూర్యనారాయణ మూర్తి దేవాలయం, శ్రీకూర్మం దేవాలయాల గురించి మా అందరికంటే మీకే బాగా తెలుసు . మంత్రిగారు చెప్పిన సమాధానంలో దేవాలయాలకు ఎన్నిభూములు ఉన్నాయి, వాటికి ఎంత ఆదాయం వస్తుంది చెప్పారు . మొన్న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం అక్కడ ఉన్న భూములన్నింటినీ మీరు అమ్మడానికి అధికారం ఉందని తెలుస్తున్నది . ఇప్పుడు వారికి వస్తున్న 75 శాతం కాకుండా వారి దగ్గర మార్కెట్ వ్యాల్యూ తీసుకుని ఇచ్చేదానికి అధికారం ఉంది . అలా తీసుకున్న డబ్బుతో దేవాలయం అభివృద్ధి చేస్తారా ? ఇంకొకటి రాష్ట్రంలో సూర్యనారాయణ స్వామి ఆలయం మరొకటి లేదు . దీనిని అభివృద్ధి పరచడానికి తక్కువ నిధులు ఇవ్వడం చాలా అసమంజసం . దీనికి చాలా ఎక్కువ నిధులు అవసరమనే విషయం మీకు తెలుసు . మీరు కూడా చెప్పడం జరిగింది . వెంటనే ఈ మూడు దేవాలయాల అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారా ? చల్లా రామకృష్ణా రెడ్డిగారు రెండు దేవాలయాల గురించి ఆయన శ్రీకాకుళం వా స్తవ్యుడి మాదిరిగా ప్రతి కిలోమీటరు దూరం, అక్కడి చేపల పెంపకం , అక్కడ ఉన్న ఆస్తుల గురించి చాలా వివరంగా అడిగారు .
ఉ.9.00

అవన్నీ ఆయన వెళ్లి చూసారని అనుకుంటున్నాను. ఆయన అక్కడ నుంచి పోటీ చేసే ఆలోచన ఏమైనా వుందా?

శ్రీ డి.శివరామరాజు : మేడమ్ స్పీకర్, పెద్దలు చల్లా రామకృష్ణారెడ్డిగారు మాట్లాడుతూ, ప్రభుత్వం ఏమీ చేయడం లేదని అన్నారు. ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవు. దేవాదాయ శాఖ అంటే భక్తులు ఇచ్చే కానుకలతో నడుస్తున్న శాఖ. టెంపుల్స్‌ను అభివృద్ధి చేయడానికి కాని, ఇతరత్రా కార్యక్రమాలు నిర్వహించడానికి కాని నేను మంత్రిని అయిన తరువాత ప్రభుత్వ ఖ జానా నుంచి ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టిన సందర్భం లేదు. మహా భక్తులు ఇచ్చిన కానుకలు, ఇతరత్రా దేవాలయాలకు చెందిన నిధులను దేవాదాయ శాఖ తరపున ఈ దేవాలయానికి కొంతవరకు డైవర్ట్ చేసి, తద్వారా అభివృద్ధి చేయడం జరుగుతోందని నేను సవినయంగా మనవి చేస్తున్నాను.

బాసర సరస్వతీ దేవాలయం, అరసవిల్లి సూర్యనారాయణ స్వామి వారి దేవస్థానం, శ్రీకూర్మం లోని దేవాలయం, ఈ రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన దేవాలయాలు. ఇటువంటి దేవాలయాలు మన రాష్ట్రంలో ఎక్కడా లేవు. వెంకటేశ్వర స్వామి దేవాలయం, శివాలయం, ఇంకా ఇతర దేవాలయాలు అనేక ప్రదేశాలలో వున్నాయి. కాని సరస్వతీ దేవాలయం బాసర లోను, సూర్యనారాయణ స్వామి వారి దేవాలయం అరసవిల్లి లోనూ, అలాగే శ్రీకూర్మంలో వున్న దేవాలయం రాష్ట్రంలో మరెక్కడా లేవు.

ఈ రాష్ట్రంలో చదువుకోని వారు ఎవరూ లేకుండా చేయాలి, ఈ రాష్ట్రాన్ని దేశంలోనే లిటరసీకి సంబంధించి ప్రథమ స్థానంలో వుంచాలి, అందుకు చదువుల తల్లి దీవెనలు వుండాలనే సత్సంకల్పంతో రు.4.51 కోట్లతో బాసరలో అభివృద్ధి పనులకు మన గౌరవ ముఖ్యమంత్రిగారు శ్రీకారం చుట్టగా, అక్కడ పనులను ప్రారంభించాము. రు.100.00 కోట్ల వ్యయంతో తిరుమల తిరుపతి దేవస్థానం వారు అక్కడ కార్యక్రమాలను చేపడుతున్నారు.

ఒక్కొక్క గెస్ట్‌హౌజ్‌లో 3 సూట్స్ వుండే విధంగా 5 గెస్ట్‌హౌజ్‌లను కడుతున్నాము. ఇప్పటికే బాసర రూపురేఖలు మారిపోయాయి. రు.4,59,80,000/- లతో అక్కడ అభివృద్ధి పనులను చేపడుతున్నాము. ఇప్పటివరకు రు.34.00 లక్షలతో పనులను చేపట్టాము. పైపులైన్లు, టాయిలెట్స్ కొరకు రు.13.00 లక్షలు డ్రైనేజ్ లైన్స్‌కు రు.2.95 లక్షలు, కోనేరు అభివృద్ధికి రు.1.70 లక్షలు, మొత్తం రు.51.65 లక్షలు ఖర్చుపెడుతున్నాము. రు.350.19 లక్షలను 5 దేవస్థానాల నుంచి ఖర్చు పెట్టాము. శ్రీశైలం, వేములవాడ, ద్వారకా తిరుమల, యాదగిరిగుట్ట, విజయవాడ దేవస్థానాల వారు అక్కడ పనులను చేపట్టారు.

ఆ రకంగానే ఇంకొక రు.58.00 లక్షలతో కాలక్షేపం మండలం, క్యూ కాంప్లెక్స్‌లు వగైరా పనులను చేపడుతున్నాము. రు.4,59,80,000/-లతో బాసరను తీర్చిదిద్దుతున్నాము. అప్పల సూర్యనారాయణగారు, బాబూరావుగారు చెప్పినట్లుగా శ్రీకూర్మం దేవస్థానానికి ఆదాయం ఏమీ లేదు, రాదు. అర్చకులు ఈనాం క్రింద ఇచ్చిన ఆస్థి. ఈ దేవాలయాలలో రెలిజియస్ స్టాఫ్‌ను సెక్యులర్ స్టాఫ్‌గా మేనేజ్ చేస్తున్నాము. ధూప, దీప నైవేద్యాల కోసం, ప్రసాదాలు, పల్లకి మోతల కోసం ఈనాములు ఇచ్చిన సందర్భాలు తప్ప మరేమీ లేదు. భక్తులు ఇచ్చిన కానుకల నుంచి అడ్మినిస్ట్రేషన్‌కే చాల ఖర్చవుతోంది.

సూర్యనారాయణ స్వామి దేవాలయం గురించి తమరికీ తెలుసు. నేను అక్కడకు వెళ్లాను, వారి శ్రీమతి గారే నాకు స్వాగతం చెప్పి ప్రతి విషయం ఎక్స్‌ప్లెయిన్ చేసారు. ఆమె ఒప్పుకున్నారు, కాని ఆయన ఒప్పుకోవడం లేదు. రు.51.00 లక్షలను డోనార్స్ ఇచ్చారు. ఇలా వచ్చే డొనేషన్ల వల్లనే దేవాలయాల అభివృద్ధి సాధ్యపడుతుంది. ఆ ప్రకారంగా రు.12.40 లక్షలతో కాంప్లెక్స్ చౌల్ట్రీ నిర్మాణమవుతోంది. ఇవన్నీ తమరు అంగీకరిస్తారని అనుకుంటున్నాను.

శ్రీకూర్మంలో పరిస్థితి చూస్తే చాలా దారుణంగా వుంది. అక్కడ ఒక కోనేరు వుంది. అక్కడే దూడలను కడుగుతున్నారు, అక్కడే కర్మకాండ చేస్తున్నారు. అక్కడే చేపల పెంపకానికి లీజుకు ఇవ్వడం జరుగుతోంది. అది పవిత్రమైన పుష్కరిణి కాదు. నేను చూసి చాలా మనస్తాపం చెందాను. అది పుష్కరిణిగా వుండాలనే ఉద్దేశ్యంతో మధ్యలో ఒక వాడకట్ట వేసి దానిని పూర్తిగా అభివృద్ధి చేయాలి. సమ్మర్‌లో అయితే శ్రీకూర్మంలో మంచినీటికి, ఇతరత్రా అన్నిటికీ ఉపయోగపడుతుంది. కాబట్టి దానిని రెండింటిగా చేసి ఒక వైపున ఆ కార్యక్రమాలను చేసే విధంగాను, ఇంకొక వైపున ఈ పర్పస్‌కు ఉపయోగపడే విధంగాను చేస్తే బాగుంటుందని అనుకుంటున్నాము.

కాలక్షేపం మండపం, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి, సూర్యనారాయణ గారు చెప్పినట్లుగా, బాసర దేవస్థానం అంత స్థాయిలో ఎక్కువగా చేయకపోయినా, మొత్తం మీద ఈ 3 దేవాలయాలలో పవిత్రతను కాపాడడానకి వీలైనంతవరకు శాయశక్తులా కృషి చేసి ఒక ప్రత్యేక స్థానం కల్పిస్తామని మీకందరికీ తెలియజేస్తున్నాను. శ్రీకాకుళం అంటే మాటలు కాదు. శ్రీకాకుళంలో శ్రీముఖలింగం వుంది. అది పవిత్రమైన దేవాలయం. గొల్లు సీతారాంపురం దేవాలయం వుంది, దానిని అభివృద్ధి చేయాలి. కాబట్టి శ్రీకాకుళానికి చెందిన శాసన సభ్యులు ముందుకు వస్తే, ఆ రెండు దేవాలయాలు, రెండు దేవాలయాలు ఒక ప్రాజక్ట్‌గా తీసుకుని, ఎక్కడా లేని పద్ధతిలో దీనిని అభివృద్ధి చేస్తాము. సుప్రీం కోర్టులో కేసు వేసారు మీరు. మేము ఆ పనులలోనే వున్నాము. మా వారికి ఇంకా ఉత్సాహం పెరగాలి. జడ్జిమెంట్ వచ్చి చాలా కాలమైంది. ఇంకా రూల్స్ చూస్తున్నామంటున్నారు. దానిని కూడా సహించము. వెంటనే రూల్స్ ప్రిపేర్ చేసి, ఆ జడ్జిమెంట్ ద్వారా మాగ్జిమమ్ అభివృద్ధి జరిగేటట్లు చేస్తాము.

ఇంకా 19,000 ఎకరాల సైట్స్ వున్నాయి. వాటిని అమ్మడమా లేకపోతే షాపింగ్ కాంప్లెక్స్‌లు కట్టడమా అనేది జాగ్రత్తగా ఆలోచించి చర్యలు తీసుకుంటాము. నేను ఈ శాఖను తీసుకున్న తరువాత 1999-2000లో రు.12,03,72,000 కోట్ల ఆదాయం వస్తోంటే, ఈనాడు అది రు.24.00 కోట్లకు చేరుకుంది. గ్రాస్ ఇన్‌కమ్ 1999-2000లో రు.263,08,45,752

వుంటే, ఈనాడు అది రు.450.00 కోట్లకు పెరిగింది. అదే విధంగా ఈ దేవాలయాల అభివృద్ధికి పార్టీరహితంగా శాసన సభ్యులు కలిసి వస్తే అన్ని దేవాలయాలను పునరుద్ధరించడానికి, ధూప దీప నైవేద్యాలను కొనసాగించడానికి ప్రయత్నం చేస్తామని తమరి ద్వారా గౌరవ సభ్యులందరికీ తెలియజేస్తున్నాను.

ఉ.9.10

## మహబూబ్‌నగర్ జిల్లాలోని మార్కెటు యార్డులలో వరి ధాన్యాన్ని నిల్వచేయటానికి గోదాములు

ప్రశ్న నెం. 3 (3943)

శ్రీ జి. జైపాల్ యాదవ్ (కల్వకుర్తి) – గౌరవనీయులైన మార్కెటింగ్, గిడ్డంగుల శాఖామంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ. మహబుబ్‌నగర్ జిల్లాలోని మార్కెటు యార్డులలో వరి ధాన్యాన్ని నిల్వ చేయడానికి గోదాములను నిర్మించడానికి ఈ సంవత్సరం ఏవైనా నిధులను కేటాయిస్తారా?

ఆ. అయితే, వాటిని ఎప్పుడు కేటాయిస్తారు?

**మార్కెటింగ్ శాఖామంత్రి ( శ్రీ డి. ఆంజనేయులు )**

అ. 2001.02 సంవత్సరంలో 400 మెట్రిక్ టన్నుల సామర్ధ్యంగల గోడౌన్ మహబుబ్‌నగర్ వ్యవసాయ కమిటికి శాంక్షన్ చేయడం జరిగింది.

ఆ. ఇంతకుముందే కేటాయించడం జరిగింది. పని జరుగుతోంది.

శ్రీ జి. జైపాల్‌యాదవ్: మహబుబ్‌నగర్ జిల్లాలో 16 ప్రధానమయిన మార్కెట్‌యార్డ్ కమిటిలు ఉన్నాయి. ఇంకా కొన్ని సబ్ యార్డ్స్ కూడా ఉన్నాయి. ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలనే ఉద్ధేశ్యంతో ఎఫ్‌సిఐకాని, సివిల్‌సప్లయిస్‌గాని మార్క్‌ఫెడ్ నుండి కొనుగోలు చేయడానికి ఏర్పాటు చేయడం జరిగింది. కానీ రబీ సీజన్‌లో అక్కడ గోడౌన్స్ లేనందువల్ల కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిలువ చేయడానికి చాలా ఇబ్బందికరమయిన పరిస్థితులు ఏర్పడ్డాయి. అక్కడ అధికారులు, గోడౌన్స్ లేనందువల్ల సినిమాహాల్స్, పాఠశాల భవనాలు, ఇతర ప్రాంతాలలో ఈ ధాన్యాన్ని పెట్టడం జరిగింది. దానివల్ల విద్యార్ధులకు ఇబ్బంది జరిగింది. 27,725 మెట్రిక్ టన్నుల సామర్ధ్యం ఉందని చెప్పడం జరిగింది. కానీ 50,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగింది. దీనివల్ల ఈ మహబూబ్‌నగర్ జిల్లాలో ఉన్న రైతాంగం దగ్గర పండించిన పంటలో పెద్ద మొత్తంలో కొనుగోలు చేయడానికి అవకాశం లేకుండా ఉంది. కాబట్టి తమ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసేదేమంటే, ముఖ్యమయిన కేంద్రాలయిన మహ బూబ్‌నగర్, గద్వాలు, జడ్చర్ల, షాద్‌నగర్ ఇటువంటి ప్రాంతాల్లో ఎఫ్‌సిఐ ద్వారా అదనంగా గోడౌన్ల నిర్మాణం చేయాలి. ముఖ్యంగా కల్వకుర్తి నియోజకవర్గంలో కల్వకుర్తి, ఆమన్‌గల్ ఉన్నాయి. అక్కడ గోడౌన్స్ లేవు.ప్రభుత్వం వెంటనే మహ బూబ్‌నగర్ జిల్లాలో ఉన్న అన్ని మార్కెట్‌యార్డ్‌లలో ఈ గోడౌన్స్ కట్టించడానికి ఏదయినా ప్రయత్నం చేస్తుందా? చేస్తే ఈ సంవత్సరం నిధులు మంజూరు చేసి నిర్మాణం పనులు ప్రారంభిస్తుందా?

శ్రీ డి. ఆంజనేయులు(కొండెపి): గౌరవసభ్యులు అడిగారు. ఎక్కడయినా వారు కావాలని అడిగితే, అప్లికేషన్ పెడితే పరిశీలించి తప్పకుండా, అక్కడ గోడౌన్ అవసరమని అనుకుంటే కట్టించడానికి ఉంది.

## ప్రయివేటు మెడికల్ ప్రాక్టీషనర్ల ఎన్‌లిస్ట్‌మెంటు

ప్రశ్న నెం . 4 (3809-T)

S/Sri N. Indrasena Reddy(Malakpet) , K. Haribabu(Visakhapatnam-1) and T. Venkataramana Reddy (Metpalli) - "Will the Minister for Health, Medical and Family Welfare be pleased to state:

a) Whether it is a fact that report dated 17-01-1976 of the Expert Committee constituted for enlistment of Private Medical Practitioners is not implemented so far;
b) Whether it is also a fact that the Hon'ble Minister assured the House on 22-03-1979 that the Report will be implemented within a couple of months; and
c) If so, the reasons for not implementing the same even after a lapse of 26 years?

**Minister for Health, Medical and Family Welfares (Dr. N. Janardhan Reddy )**

a) Government is shortly introducing a bill in the Assembly for registration and regulation of Private Clinical Establishments in the State and for matters connected therewith or incidental thereto,
b) Measures will be taken immediately for regulation of Private Medical Practioners immediately'
c) Doesn't arise.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: గ్రామాలలో ఉన్న బీదవారికి వెంటనే మెడికల్ ఎయిడ్ కోసం అక్కడున్న రిజిష్టర్డ్ మెడికల్ ప్రాక్టీషనర్స్ వారందరికి సర్వ్ చేస్తున్నారు. ఆ విషయంలో వారిని రికగ్నైజ్ చేయాలని ఈనాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారితోసహా 221 మంది యంయల్ఏలు అప్పుడున్న ప్రభుత్వానికి ఒక మెమోరాండం ఇచ్చారు. ఇప్పుడు వారు ముఖ్యమంత్రిగా అప్పుడు వారిచ్చిన రిప్రజెంటేషన్‌ను ఇంప్లిమెంట్ చేయాలని నేను ఒక లేఖను కూడా వ్రాయడం జరిగింది. 1994లో ప్రభుత్వం ఒక ఉత్తర్వును ఇచ్చి ఒక రెవ్యూ కమిటిని ఏర్పాటు చేయడం జరిగింది. ఉత్తర్వు నెం: 1194 ఎస్ఎస్ఎమ్ఏడి, తేది: 9.9.74, దాని మీద ఆ కమిటి ఏర్పాటు చేసిన తరువాత వారు ఒక రిపోర్ట్ 12.12.74న ఇచ్చారు. దానిని ఇంప్లిమెంట్ చేయమని చెబుతున్నారు. దానిని ఎప్పుడు ఇంప్లిమెంట్ చేస్తారో చెప్పమనండి. ఈ రిపోర్ట్ ఇంప్లిమెంట్ చేయమని ముఖ్యమంత్రిగారితోసహాఆ రోజు 221 మంది ఎంఎల్ఏలు సంతకం చేసిన కాపీకూడా ముఖ్యమంత్రిగారికి పంపించడం జరిగింది. దానిని ఇంప్లిమెంట్ చేస్తామని చెప్పమనండి.

డా.ఎన్. జనార్ధనరెడ్డి: 1976అని ప్రశ్నలో ఇచ్చారు. 22.3.79లో ఒక హామీని కూడా ఇచ్చామని అన్నారు. నేను మా జాయింట్ డైరెక్టర్, అసిస్టెంట్ డైరెక్టర్‌లతో అసెంబ్లీ లైబ్రరీలో దీని కోసం చూడడం జరిగింది. అష్యూరెన్స్‌కమిటి సెక్షన్ ఆఫీసర్‌తోకూడా చర్చించడం జరిగింది. ఆ సమాచారం లేదు. వారంతా 1986 తరువాతి రికార్డ్స్ ఉన్నాయని అన్నారు. ఆ సమాచారం వారి దగ్గర లేదు. ఇక్కడ మా డిపార్ట్‌మెంట్ డియంఇ దగ్గర లేదు. వారి వద్ద ఉంటే సమాచారం పంపించమని చెప్పండి. అది పరిశీలించి దాని మీద చర్య తీసుకుంటాము. మన రాష్ట్రంలో చాలా హాస్పిటల్స్ వస్తున్నాయి. వాటిలోపల ఏ సదుపాయాలు ఉన్నాయి, డాక్టర్స్ ఎవరు, వారి క్వాలిఫికేషన్స్ ఏమిటి, అక్కడుంటే ఇక్విప్‌మెంట్ ఏమిటి, వారు ఆపరేషన్స్ చేయగలరా, ఏమి ట్రీట్‌మెంట్ ఇవ్వగలరుఅనే పూర్తి సమాచారం రోగులకు ఇవ్వవలసిన బాధ్యత ఉంది. అదే విధంగా, హాస్పిటల్ మేనేజ్‌మెంట్ కమిటీలు మొదలయిన వాటినన్నింటిని రెగ్యులేట్ చేయాలనే ఉద్దేశ్యంతో ఈ శాసనసభలో we are trying to

bring in a necessary legislation. అందుకుగాను ఈ ఆస్పత్రులలో పేద ప్రజలు చీటింగ్‌కి గురికాకుండా ఉండాలని, మిగతా అన్ని సదుపాయాలు కల్పించాలనే ప్రయత్నం చేస్తున్నాము.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డిః నేను ఆసుపత్రుల గురించి అడగడం లేదు. ఈ రోజు గ్రామాలలో ఉన్న పేదలు మంచం మీద ఉన్నవారిని మోసుకొని ఆస్పత్రులకు తీసుకునివెళ్లే పరిస్థితిలో లేరు. కనీసం వారికి అక్కడ ప్రిలిమినరి ట్రీట్‌మెంట్ ఇచ్చేవారున్నారు. సెంట్రల్ గవర్నమెంట్ యాక్ట్ తెచ్చింది. దానిని దృష్టిలో పెట్టుకొని ఇక్కడున్నవారిని రికగ్‌నైజ్ చేయమని అడుగుతున్నాను. ఇంతకుముందు రిక్వెస్ట్ కూడా చేయడం జరిగింది. వివరాలు ఇవ్వమంటే ఇస్తాను. ఈనాడు పేద ప్రజలకు ఆస్పత్రులకు వెళ్లే సత్తా, ఆర్థిక స్తోమత లేదు. కాబట్టి వారికి కనీసం ప్రిలిమినరి ట్రీట్‌మెంట్ చేయడం కోసం వీరిని రికగ్‌నైజ్ చెయాలని కోరుతున్నాను.

డా.ఎన్. జనార్ధనరెడ్డిః ఏదయినా రిజిస్టర్ చేయాలంటే మెడికల్ కౌన్సిల్ ఉంది. యునాని, ఆయుర్వేదం, హోమియో మొదలయిన కోర్సులు ఉన్నాయి. వీటిలో డిగ్రీ చేసిన తరువాత మాత్రమే రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుంది. అప్పుడు ప్రాక్టీస్ చేయడానికి అనుమతి లభిస్తుంది. ఎలాంటి డిగ్రీ లేకుండా వారి సర్వీసులను ఏ విధంగా రికగ్‌నైజ్ చేయాలనేది మన ముందు ఉన్న ప్రశ్న. ఈ విషయంలో చూసినట్లయితే బేర్‌ఫుట్ డాక్టర్స్ చైనాలో ఉన్నారు. గతంలో రాజ్‌నారాయణ్‌గారు యూనియన్ హెల్త్ మినిస్టర్‌గా ఉన్నప్పుడు ఒక విధానాన్ని ప్రవేశపెట్టారు. దానిని కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకుంది. ఈ విధంగా గ్రామీణ ప్రాంతాలలో ఏ డిగ్రీలేని వారు కొంత మంది ప్రైవేట్ డాక్టర్స్‌గా ఇతరత్రా ట్రైనింగ్ పొంది ప్రాక్టీస్ చేస్తున్నారు. వారి సర్వీసులను రికగ్‌నైజ్ చేయాలంటే ఏ డిగ్రీ లేకుండా వారిని చేయడం కష్టం . నర్సింగ్‌హోమ్స్, ప్రైవేట్ క్లీనిక్స్ ఎస్టాబ్లిష్‌మెంట్ మాత్రం టోటల్‌గా రెగ్యులేట్ చేయడం కోసం ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతోంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డిః వీరికి సంబంధించి రికగ్‌నైజ్ చేయమని ఇంతకుముందు ముఖ్యమంత్రిగారు సంతకం చేసి మెమోరాండం ఇచ్చారు. దానిని ఇంప్లిమెంట్ చేయమని చెబుతున్నాము. ఊళ్లలో రికగ్‌నైజ్డ్ మెడికల్ ప్రాక్టీషనర్స్ ఉన్నారు. మినిమం ఫస్ట్ ఎయిడ్ చేసే అటువంటి వారిని రికగ్‌నైజ్ చేస్తే సరిపోతుంది.

శ్రీ అయ్యాజి వేమ, మానేపల్లి (నగరం) ః ఈ గ్రామీణ ప్రాంతాలలో దళితులు, వెనకబడిన వర్గానికి అందుబాటులో ఆర్ఎంపి, పిఎంపి డాక్టర్స్ ఉన్నారు. తక్కువ ఖర్చుతో సూది వైద్యం చేస్తున్నారు. పెద్ద డాక్టర్ల వద్దకు వెళ్లడానికి లేకుండా ఉంది. ప్రత్యేకించి పశ్చిమ గోదావరి జిల్లాలో వీరిని పోలీసులు తరిమి వేధించి వారి మీద కేసులు పెడుతున్నారు. ప్రభుత్వానికి ఈ పోలీసు వేధింపులను అదుపు చేసే ఆలోచన ఉన్నదా? పెట్టిన కేసులను పునరాలోచించి వారి మీద వేధింపులు లేకుండా చేసే ఆలోచన ఏదయినా ప్రభుత్వానికి ఉన్నదా?

శ్రీ టి. జీవన్‌రెడ్డి(జగిత్యాల)ః ఈనాడు గ్రామీణ ప్రాంతాలలో ప్రధానంగా వైద్య సేవలు అందించే ప్రైవేట్ ప్రాక్టీషనర్స్‌కి ప్రమాద పరిస్థితులు ఉన్నాయి. వీరిని ఆదుకోవడం కోసం ప్రభుత్వం ఏమయినా సూచనలు చేస్తుందా, వీరిని ఏ విధంగా ఆదుకోవాలని చూస్తుంది.

ఉ.9.20

అత్యవసర పరిస్థితుల్లో వైద్య సేవలందించే ప్రయివేటు మెడికల్ ప్రాక్టీషనర్స్‌ని రికగ్నైజ్ చేస్తే, పోలీసుల వేదింపులు, ఇతరత్రా వేదింపుల నుండి వారు బయట పడడానికి అవకాశం ఉంటుంది. ఇంద్రసేనారెడ్డి గారు మాట్లాడుతూ,1979 వ సంవత్సరంలో శాసనసభలో మంత్రిగారు ఇచ్చిన హామీ గురించి చెప్పారు. ఆ హామీకి సంబంధించిన రికార్డులు అసెంబ్లీలో అందుబాటులో లేవని

చెప్పడం ఆశ్చర్యంగా వుంది. గౌరవ మంత్రిగారు మాట్లాడుతూ, 1976లో నిపుణుల కమిటి రిపోర్టు ఇచ్చిందని, 1979వ సంవత్సరంలో అప్పటి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి గారు ప్రయివేటు మెడికల్ ప్రాక్టీషనర్స్‌ని గుర్తించి వారు ప్రాక్టీసుని కొనసాగించుకొనే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని సభలో హామీ ఇచ్చారని చెప్పారు. ఈ రోజు ఎమ్.బి.బి.ఎస్. చదివిన డాక్టర్లు గ్రామాల్లోకి వెళ్లి ప్రాక్టీస్ చేసే పరిస్థితి లేదు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు వైద్య సేవలను అందించాలనే ఆలోచన ఉన్నట్లయితే ప్రయివేటు మెడికల్ ప్రాక్టీషనర్స్‌కి గుర్తింపు ఇచ్చే కంటే మరో మంచి అవకాశం లేదు. గత సంవత్సరం అదిలాబాద్ జిల్లాలో వైద్యసేవలు అందక వంద మంది గిరిజనులు చనిపోవడం జరిగింది. ఇప్పటికైన ప్రభుత్వం కాలయాపన చేయకుండా, you please conduct necessary departmental test to these private medical practitioners as to whether they can render minimum medical services to the patients concerned? మీరు వారికి సర్టిఫికెట్ జారీ చేస్తే, గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు విస్తరించిన వారౌతారని తెలియజేస్తున్నాను.

డా.డి. శివరామ్(కందుకూరు) :- అధ్యక్షా, ఈ సజషన్ కొంత వరకు హాస్యాస్పదంగా కనిపిస్తున్నది. క్వాక్‌లు, అన్ క్వాలిఫైడ్ మెడికల్ ప్రాక్టీషనర్స్ ఆపరేషన్స్ చేస్తూ, రోగుల ఆరోగ్యాన్ని పాడుచేస్తున్నట్లుగా రోజూ పేపర్స్‌లో చూస్తున్నాము. దీని వల్ల ప్రజలకు హాని జరుగుతోంది. ప్రయివేటు మెడికల్ ప్రాక్టీషనర్స్, ఆర్.ఎమ్.పి.లు తదితరులను రికగ్నైజ్ చేసి ప్రజలపై వదిలేస్తే అది అనార్కి ఔతుంది. మంత్రి గారు చెప్పిన నిపుణుల కమిటి ఏమిటో, వారే విధంగా చెప్పారో అర్థం కావడం లేదు. సరైన టెక్నికల్ క్వాలిఫికేషన్స్ లేని వారికి లైసెన్సులు ఇచ్చి, ప్రజలపై వదిలితే, వారు లైసెన్స్డ్ కిల్లర్స్‌గా మారరా అని అడుగుతున్నాను. దయచేసి ప్రభుత్వం ఈ విషయంలో చాలా స్ట్రిక్టుగా ఉండాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం అన్ని గ్రామాలకు వైద్య సదుపాయం అందించాలన్న సంకల్పముతో ముందుకు వెళుతోంది. ఇంకా ముందుకు వెళ్లాల్సినదిగా మనందరం ప్రభుత్వాన్ని కోరుదాము. అంతే కానీ అన్ క్వాలిఫైడ్ వారికి లైసెన్సులు ఇచ్చి, ప్రజలపై వదిలేయడం మంచిది కాదని మంత్రి గారి దృష్టికి తెస్తున్నాను.

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం):- అధ్యక్షా, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఆర్.ఎమ్.పి. వైద్యుల పరిస్థితులు చాలా అవసరంగా ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో, ఏజన్సీ ప్రాంతాల్లో ఉంటున్న హరిజన, గిరిజన, బలహీన వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటున్న వీరిని రికగ్నిషనైజ్ చేయాల్సిన అవసరం ఉంది. మా నియోజకవర్గం పక్కన మారేడుమిల్లి వద్ద ఒక యాక్సిడెంట్ జరిగింది. చింతూరు మండలం లోని ఆర్.ఎమ్.పి. డాక్టరు, పోలీసులు మేము అరగంటలో అక్కడకు వెళ్లి 15 మంది ప్రాణాలు రక్షించాము. వీరు ఈ విధంగా ఉపయోగపడుతున్న దృష్ట్యా వీరిని రికగ్నైజ్ చేయాలని కోరుతున్నాను.

డా.ఎన్.జనార్ధనరెడ్డి :- అధ్యక్షా, మొదట్లో చెప్పినట్లు ఏదైనా ఒక డిగ్రీ లేకపోతే డిప్లమా వారికి ఒక క్వాలిఫికేషన్ ఉన్నప్పుడు మాత్రమే రిజిస్ట్రేషన్ ఉంటుంది. వీరంతా ప్రయివేటు డాక్టర్ల దగ్గర పనిచేసో, ఆసుపత్రులలో పనిచేసో, కొంత వైద్య పరిజ్ఞానాన్ని సంపాదించుకొని, గ్రామీణ ప్రాంతల నుండి వైరల్‌ఫీవర్, గ్యాస్ట్రోఎంటిరైటిస్ వంటి చిన్న చిన్న రోగాలతో వచ్చే ప్రజల రోగాలను తగ్గించుతారు. కానీ, దురదృష్టవశాత్తు కొంత మంది పెద్ద పెద్ద ఆసుపత్రులను నెలకొల్పి సర్జరీలు కూడా చేయడం జరుగుతోంది. That is not actually advisable. మొన్నీ మధ్య వేసిన House Committee on how to regulate the clinical establishments in the State, రెగ్యులేషన్స్‌ని, 1976వ సంవత్సరంలో నిపుణుల కమిటి చేసిన రికమండేషన్స్‌ని అన్నిటిని పరిగణలోకి తీసుకొందాము. గ్రామీణ ప్రాంతాలలో పోలీసులు వేధిస్తుంటే , ఎవరు ఆసుపత్రులు ఎస్టాబ్లిష్ చేస్తే, అక్కడున్న క్వాలిఫైడ్ డాక్టర్స్ ఎవరు, వారు ఏమి చేయగల్గుతారన్న విషయాలు ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉంది. ఈ క్వాక్స్ చేతిలో ప్రాణాలు పోతే దానికి సమాధానము చెప్పుకోలేని పరిస్థితి ఉంటుంది. కొన్ని లిమిటేషన్స్ ప్రకారంగా వారు గ్రామీణ ప్రాంతాలో చేస్తున్నారు. ఏ వసతులు లేని ఆసుపత్రుల్లో కూడా గుండెకి సంబంధించిన ఆపరేషన్స్ చేస్తామని అనడం మంచిది కాదు. There is a need to regulate these clinical establishments and in this connection, the Government is proposing to bring in a necessary legislation in this session itself. జీవన్‌రెడ్డి గారు మాట్లాడుతూ అసెంబ్లీలో

ఇచ్చిన హామీ గురించి చెప్పారు. అది కూడా తెప్పించుకొని చూస్తాము. అదిలాబాద్ జిల్లాలో చాలామందికి వైద్య సహాయం అందక చనిపోయారని అన్నారు. మేము ఫస్ట్‌టైమ్ 'ట్రైబల్ హెల్త్ సర్వీసెస్'ని క్రియేట్ చేశాము. 8వేల మంది హెల్త్ వర్కర్స్‌ని రిక్రూట్ చేశాము. ట్రైబల్ ఏరియాల్లో ప్రజల రోగాలను నయం చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. శివరామ్ గారు చెప్పినట్లు టెక్నికల్ క్వాలిఫికేషన్స్ తప్పక అవసరమౌతాయి. రాజయ్య గారు చెప్పినట్లు ఎక్స్‌పర్ట్స్ కమిటి 1979వ సంవత్సరంలో ఇచ్చిన రిపోర్టును, హౌస్‌లో మంత్రి గారు ఇచ్చిన హామిని పరిగణలోకి తీసుకొని ప్రయివేటు నర్సింగ్ హోమ్స్ కిఈ రెగ్యులేషన్ ఎట్లా వర్తింపచేయాలో చేద్దామో ఆలోచించి చేస్తామని తెలియజేస్తున్నాను.

## శ్రీకాకుళం జిల్లాలో విద్యుత్ పకరాల నిల్వ సదుపాయం

ప్రశ్న నెం. 5 (3810-క్యూ)

శ్రీ జి.అప్పల సూర్యనారాయణ - గౌరవనీయులైన ఇందన శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

అ. ప్రతి జిల్లాలోనూ విద్యుత్ పరికరాలను నిల్వ చేసే సదుపాయం కల్పించిన మాట వాస్తవమేనా ?
ఆ. అయితే, శ్రీకాకుళం జిల్లాలో అట్టి సదుపాయం కల్పించనందుకు సదరు నిల్వ చేసే సౌకర్య కోసం తన పొరుగు జిల్లాలపై ఆధారపడుతున్న మాట వాస్తవమేనా ?
ఇ. అయితే, ఆ జిల్లాలో సదరు సదుపాయాన్ని ఎప్పుడు సమకూరుస్తారు ?

**ఇంధనం, బొగ్గు, బాయిలర్ల శాఖ మంత్రి ( శ్రీ కె. సుబ్బరాయుడు )**

అ. అవునండి. శ్రీకాకుళం జిల్లాలో మినహా అన్ని జిల్లాలలోను సౌకర్యాన్ని కల్పించడమయింది.
ఆ. అవునండి.
ఇ. ఈ విషయం పరిశీలనలో ఉన్నది.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ:- ఈనాడు రాష్ట్రములో సుమారు మూడు వేల కోట్ల రూపాయల హయ్యస్టు సబ్సిడీతో సబ్ స్టేషన్స్, ట్రాన్స్‌ఫారమ్‌లను, మోటార్లను ఇస్తున్నారు. అంతటా డిస్ట్రిబ్యూషన్‌ని బ్రహ్మండముగా చేస్తున్నాను. శ్రీకాకుళంలో విద్యుత్ పరికరాలను నిల్వ చేసే స్టోర్ లేకపోవడం వల్ల కొన్ని ప్రాబ్లమ్స్ వస్తున్నాయి. శ్రీకాకుళం జిల్లాలో ఈ స్టోర్‌ని నెలకొల్పాలని కోరుతున్నాను.

శ్రీ కె. అచ్చన్నాయుడు(హరిశ్చంద్రాపురం) :- అధ్యక్షా, ఈ విద్యుత్‌కి సంబంధించిన ట్రాన్స్‌ఫార్మర్లు, కేబుల్స్ నిల్వ చేసుకొనే స్టోర్ మిగతా జిల్లాలన్నింటిలో ఉండి కేవలం శ్రీకాకుళం జిల్లాలో లేకపోవడమన్నది చాలా అన్యాయమని తెలియజేస్తున్నాను. ఈ రాష్ట్రములో మా జిల్లానే కరెక్టుగా విద్యుత్‌ని వినియోగించుకొని, దానికి గాను చెల్లించాల్సిన సొమ్ముని చెల్లిస్తోంది. ఇటువంటి మా జిల్లాలో విద్యుత్ పరికరాలను నిల్వ చేసే స్టోర్ లేకపోవడమన్నది అన్యాయమని తెలియజేస్తున్నాను. విజయనగరం జిల్లా గరివిడిలో ఆ స్టోర్ ఉంది. టాన్స్‌ఫారం లు కాలిపోయినప్పుడు మెటీరియల్స్ అక్కడ నుండి తెచ్చుకోవాలంటే సమయం పడుతోంది. సకాలంలో పనులు జరగడంలేదు. శ్రీకాకుళం జిల్లాలో స్టోర్‌ని ఏర్పాటు చేయడమన్నది చాలా చిన్న విషయం, మీర ఏర్పాటు చేయాలనుకొంటే గంటలో చేయగల్గుతారు. కాబట్టి, ఈ స్టోర్‌ను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె.సుబ్బారాయుడు :- అధ్యక్షా, గతంలో కొన్ని జిల్లాలో మాత్రమే ఈ స్టోర్స్ ఉండేవి. నేడు 22 జిల్లాల్లో స్టోర్స్‌ని పూర్తి చేశాము. గౌరవ సభ్యుల అభ్యర్ధన మేరకు, శ్రీకాకుళం జిల్లాలో తప్పనిసరిగా ఈ స్టోర్స్‌ని ఏర్పాటు చేస్తామని తెలియజేస్తున్నాను.
ఉ. 9.30

## నెల్లూరు జిల్లాలోని కొన్ని ప్రాజెక్టులకు మరమ్మత్తులు

ప్రశ్న నం.6 (3812-ఎఫ్)

శ్రీమతి ఎన్.రాజ్యలక్ష్మి(వెంకటగిరి), శ్రీమతి జి.కుతూహలమ్మ(వేపంజరి) - గౌరవనీయులైన చిన్న తరహా సాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ. నెల్లూరు జిల్లాలోని ప్రాజెక్టులు అంటే అలప్పలేం డ్యాం, దేవునికోన ఆనకట్ట(డి.చెరువు), కోటవాకిలి ఆనకట్టలకు గండ్లుపడినందున, అవి నిరుపయోగం అవుతున్నాయన్న విషయం వాస్తవమేనా?
ఆ. అయితే , నెల్లూరు జిల్లాలోని ఈ ప్రాజెక్టుల క్రింద రైతుల ఉపయోగం కోసం పైన పేర్కొన్న మూడు ప్రాజెక్టులను తిరిగి నిర్మించడానికి ప్రభుత్వం వద్ద ఏవేని ప్రతిపాదనలు ఉన్నాయా?

**గౌ. చిన్నతరహా సాగునీరు, భూగర్భజల శాఖ మంత్రి ( శ్రీ కె.ఇ. ప్రభాకర్ ):**

అ. అవునండీ.
ఆ. దెబ్బతిన్న ఈ మూడు ప్రాజెక్టులను శాశ్వతంగా పునరుద్ధరించడానికి ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయి.

శ్రీమతి నేదురుమల్లి రాజ్యలక్ష్మి :- అధ్యక్షా, నా నియోజక వర్గం వెంకటగిరి పూర్తిగా మెట్ట ప్రాంతం . ఎలాంటి నదులూ అక్కడ ప్రవహించవు. ఈ నియోజక వర్గంలో తెలుగుగంగ, కెపి కెనాల్ పోతున్నా దాని క్రింద ఎంతమాత్రం సాగు కాదు. ఉన్న తూర్పు కనుమలలో వర్షంపడి ప్రవహించే చిన్న చిన్న వాగులు మాత్రమే వున్నాయి. వర్షం ఎక్కువ పడితే అదీ తూర్పు కనుమలలో వర్షం ఎక్కువ పడితే మా ప్రాంతానికి ప్రమాదం వస్తుంది. ప్రయోజనం క్రింది వారికి కలుగుతుంది ఈ విధంగా ప్రమాదానికి గురి అం యిన మూడు చెక్ డ్యామ్‌లు అలప్పలేం, దేవుని కోన, కోటవాకిలి. దీని క్రింద సుమారు 19 చెరువులు వున్నాయి. సుమారు నాలుగు వేల ఎకరాల ఆయకట్టు వుంది.

ఈ మూడు ఆనకట్టలే మా ప్రాంతానికి ప్రాణాధారం . ఇటీవల అకాల కుంభ వృష్టి కురవడం మూలంగా మా నియోజక వర్గం అతలాకుతలం అయిపోయింది. స్వయంగా ముఖ్యమంత్రి గారు ఈ ప్రాంతాన్ని సందర్శించారు. సంబంధిత అధికారులకు ఈ డ్యాం రిపేరుకుగాను ప్రపోజల్స్‌ను పంపవలసిందిగా ఆదేశించారు.

కానీ మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నట్లు చెపుతున్నారు. మరి ముఖ్యమంత్రిగారి ఆదేశాల మేరకు వీటి మరమత్తులకు సుమారు రూ. 2 కోట్లు మంజూరు అయి వుంటుందన్న వార్త విందామని నేను ఈ ప్రశ్నను పంపించాను. కానీ ఈ నాడు మంత్రి గారి జవాబుతో నిరాశ ఎదురయింది. పనులు ఎప్పుడు చేపడతారు? ఎంత డబ్బు మంజూరు చేస్తున్నారు? ఎప్పటికి పనులు పూర్తి చేస్తారో చెప్పవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కె.ఇ.ప్రభాకర్ :– అధ్యక్షా, గౌరవ సభ్యురాలు చెప్పినట్లు అక్టోబరులో అనూహ్యమైన వర్షం కురవడం వల్ల వారి నియోజక వర్గానికి నష్టం వాటిల్లిన మాట వాస్తవం అయితే అలప్పలేం, డి.చెరువు, కోటవాకిలి ఆనకట్టల వల్ల పూర్తిస్థాయిలో వాటిని పునరుద్ధరించడానికి కావలసిన చర్యలు తీసుకుంటున్నాము. అందుకుగాను ఎస్టిమేషను కూడా ఏప్రెల్ రెండవ వారంలోగా పూర్తి చేయవలసిందిగా అధికారులకు ఆదేశాలు యిచ్చాము. రైతాంగాన్ని ఆదుకోవాలన్న ఉద్దేశ్యంతో టెంపరరీగా రెస్టోర్ చేశాము. రీ బండ్ ఫార్మ్ చేశాము. ఇప్పటికే రిస్టోరేషన్‌కు రూ. ఒక కోటి 18 లక్షలు నెల్లూరు జిల్లాలో ఖర్చుపెట్టాము. శాశ్వతంగా పునరుద్ధరించడానికిగాను వారన్నట్లుగా రూ. 2 కోట్లు కాదు 3 కోట్లు అయినా అవసరం అవుతుంది. వాటిని కూడా ప్రతిపాదించాము. ఈ బడ్జెటులో ప్రొవిజను పెట్టడం జరిగిందని గౌరవ సభ్యురాలికి తెలియజేస్తున్నాను.

MADAM SPEAKER: Question Nos.7 (3812-G) and Q.No.8 (3811-V) postponed at the request of the Members.

## ప్రభుత్వ, ఎయిడెడ్ కళాశాలల గ్రంథాలయాలలో పదవుల భర్తీ

ప్రశ్న నెం . 9 (3846)

శ్రీ కె. వెంకట రెడ్డి (నల్లగొండ)– గౌరవనీయులైన ఉన్నత విద్యా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ. రాష్ట్రంలోని ప్రభుత్వ, ఎయిడెడ్ కళాలల్లో అసిస్టెంట్ లైబ్రేరియన్లు, లైబ్రరీ అటెండర్లతో సహా మంజూరైన పదవుల సంఖ్య ఎంత?

ఆ. భర్తీ చేసిన పదవుల సంఖ్య ఎంత? ఆ పదవులకు నిర్ణయించిన అర్హతలు ఏమిటి?

ఇ. రాష్ట్రంలోని కళాశాల లైబ్రరీలన్నింటికి రీడింగ్ రూమ్స్, ఫర్నీచరు మున్నగు వాటికి సౌకర్యాలను సమకూర్చడం జరిగిందా?

**శ్రీ కరణం రామచంద్రరావు,( ఉన్నత విద్యాశాఖ మంత్రి ):–**

అ. అవునండీ రాష్ట్రంలో మంజూరయిన అసిస్టెంట్ లైబ్రేరియన్లు, లైబ్రరీ అటెండర్ల పదవుల వివరాలు దిగువ పేర్కొనడమయింది.

| | | ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు | ఎయిడెడ్ డిగ్రీ కళాశాలలు |
|---|---|---|---|
| 1) | అసిస్టెంట్ లైబ్రేరియన్లు | 6 | 72 |
| 2) | లైబ్రెరీ అటెండర్లు | 172 | 183 |

ఆ. భర్తీ చేసిన పదవుల సంఖ్యను , నిర్ణయించిన అర్హతల వివరాలను ఇగువ తెలియజేయడమైంది.

| | | ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు | ఎయిడెడ్ డిగ్రీ కళాశాలలు |
|---|---|---|---|
| 1) | అసిస్టెంట్ లైబ్రేరియన్లు | 6 | 63 |

| | | | |
|---|---|---|---|
| 2) | లైబ్రరీ అటెండర్లు | 146 | 168 |

<u>విద్యార్హతలు</u>

| | | |
|---|---|---|
| 1) | అసిస్టెంట్ లైబ్రేరియన్లు | ప్రభుత్వ, ప్రయివేటు ఎయిడెడ్ కళాశాలలు రెండింటికీ లైబ్రరీ సైన్స్‌లో సర్టిఫికేట్ కోర్సుతోపాటు ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత |
| 2) | లైబ్రరీ అటెండర్లు | ప్రభుత్వ, ప్రయివేటు ఎయిడెడ్ కళాశాలలన్నింటికి 8 వ తరగతి ఉత్తీర్ణత. |

ఇ. అవునండి.

శ్రీ కె. వెంకట రెడ్డి :- అధ్యక్షా, లైబ్రరీ సైన్స్‌లో పి.జి చేసిన వారిని లైబ్రేరియన్స్‌గా నియమించాలనే నిబంధన వుంది . కాని మంత్రి గారు చెప్పిన ప్రకారం లైబ్రెరీ సైన్స్‌లో ఇంటర్మీడియట్ క్వాలిఫికేషన్‌గల వారిని తీసుకుని నియమిస్తున్నామని అన్నారు. కానీ గతంలో మాదిరి పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసిన వా రిని లైబ్రేరియన్స్‌గా నియమించాలని, అలాగే ముఖ్యంగా ఈ రో జు ప్రభుత్వ కళాశాలలో అన్ని లైబ్రేరీలలో కూడా పాత బుక్స్ తప్ప కొత్తవి ఏవీ లేవనీ, మా నల్గొండ జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో (గరల్స్, బాయిస్) ఎటువంటి బుక్స్ లేవు. దానితోబాటు అటెండర్స్‌గానీ, అసిస్టెంట్ లైబ్రేరియన్స్ గానీ లేరు. ముఖ్యంగా లైబ్రరీలు వున్నప్పటికీ పుస్తకాలు లేక పేద విద్యార్థులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. దానితోబాటు నల్గొండ జిల్లా కోదాడ కళాశాలలో లైబ్రెరియన్ మరియు పిఇటి పోస్టులు లేవు. మంత్రిగారు ఈ విషయాలపై సమాధానం యివ్వాలని తమ ద్వారా కోరుతున్నాను. ముఖ్యంగా ఈ సంవంత్సరం నుంచి ప్రభుత్వ కళాశాలలో ఎమ్‌సెట్ నిమిత్తం విద్యార్థులకు కోచింగ్ యివ్వడం జరుగుతుందని ప్రభుత్వం చెప్పడం జరిగింది అయినా దానికి సంబంధించి ఇంతవరకూ ఎమ్‌సెట్ కోచింగ్ బుక్స్‌గానీ, ఇతర బుక్స్‌గానీ ఏవీ లేవు. కనుక ప్రభుత్వం వెంటనే కోచింగ్ నిమిత్తం స్టాఫ్‌ను నియమించాలని కోరుతున్నాను. ముఖ్యంగా ప్రభుత్వ కళాశాలలో విద్యా ప్రమాణాలను పెంచడానికిగాను, బుక్స్‌ను, సరైన స్టాఫ్‌ను నియమించాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. నల్గొండ జిల్లాలో 10 సంవత్సరాల క్రితం వున్న బుక్స్ మాత్రమే లైబ్రేరీలలో వున్నాయి తప్ప కొత్తవి ఏవీ లేవు. రాలేదు. కనుక వెంటనే సంబంధించిన బుక్స్ లేకపోవడానికి గల కారణాలను తెలుసుకోవాలనీ, వెంటనే వాటిని తెప్పించే ఏర్పాటు చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కరణం రామచంద్ర రావు :- అధ్యక్షా, లైబ్రెరీస్‌లో బుక్స్‌గానీ, కళాశాలలకు కావలసిన ఫర్నిచర్, ల్యాబ్ ఎక్విప్‌మెంట్ మొదలైన వాటిని కొనడానికి 2001-02 సంవత్సరంలో రూ.20.69 లక్షలను రిలీజ్ చేయడం జరిగింది. దానిలో రూ. 18 కోట్లతో ఇప్పటికే కళాశాలలకు కావలసిన ఫర్నిచర్ బుక్స్ కొనడం జరిగింది ఈ విద్యా సంవత్సరంలో కూడా రూ.14.74 లక్షలతో అవసరమయిన సామగ్రిని కొనడానికి గాను నిధులు విడుదల చేయడం జరిగింది అందులో లైబ్రరీలు, బుక్స్ వున్నాయి. ఇప్పటికే రూ 5 లక్షలు ఎక్స్‌పెండిచర్ పుస్తకాలు మిగతా పరికరాలు, ఫర్నిచరును కొనడానికి రిలీజ్ చేయడం జరిగింది.

ఒక 12 కళాశాలల్లో లైబ్రేరియన్ పోస్ట్‌లు లేవు. ఇన్‌చార్జ్ లైబ్రేరియన్స్ పోస్టులు వున్నాయి. వీటికి కూడా డిపిసి నిర్వహించడం జరిగింది . ఈ నెల 5 వ తేదీన డిపిసి జరిగింది. త్వరలోనే ఆ పోస్ట్‌లను భర్తీ చేస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ కె.వెంకట రెడ్డి ః- అధ్యక్షా, నల్గొండ జిల్లాకు చెందిన జిల్లా హెడ్‌క్వార్టర్‌లోని కాలేజీలలో బుక్స్ లేవు. పోయిన సంవత్సరం రూ 20 కోట్ల69 లక్షలను యివ్వడం జరిగిందని వారు చెప్పారు. కానీ ఎక్కడా బుక్స్ లేవు. దానికి కారణం ఏమిటి? ఆ విషయాలను తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కరణం రామచంద్ర రావు ః- అధ్యక్షా, 176 ప్రభుత్వ కళాశాలలో పుస్తకాలు కొనడానికి గత సంవత్సరం బడ్జెటు యివ్వడం జరిగింది . కరెంట్ ఇయర్‌లో కూడా బడ్జెటును యివ్వడం జరిగింది. ఎంత బడ్జెటు, ఎన్ని కళాశాలలు అనే వివరాలను నేను తరువాత తెలియజేస్తాను. 5 వ తారీకున లైబ్రేరియన్ పోస్టులకు గాను డిపిసి జరిగిందనీ, ఒక వారంలో గాని, 10, 15 రోజులలో లైబ్రేరియన్ పోస్టలను భర్తీ చేస్తామని తెలియజేస్తున్నాను.

ఉ.9.40

## గుంటూరు నుండి నెల్లూరుకు డబుల్ రోడ్డు

ప్రశ్న నెం .10 (3047)

సర్వశ్రీ డా.డి.శివరామ్, సీతంసెట్టి వెంకటేశ్వరావు(ఎల్లవరం), కొండబాల కోటేశ్వరరావు(మధిర) – గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియ జేస్తారా?

అ. ప్రస్తుతం సింగిల్ రోడ్డుగా ఉన్నట్టి కందుకూరు, కొండేపి, కనిగిరి 3 శాసన సభ నియాజకవర్గాల ద్వారా వెళ్లే ప్రకాశం జిల్లాలోని చాలా ముఖ్యమైన ఎన్.హెచ్.5 నుండి గుంటూరు నెల్లూరు రోడ్డు రెండు సమాంతర రోడ్లుకు కలిపే ఓ.వి. రోడ్డు చాలా అధ్వాన్న స్థితిలో ఉన్న విషయం వాస్తవమేనా?
ఆ. సింగిల్ రో డ్డును డబుల్ రోడ్డుగా తిరిగి వేసేందుకోసం ప్రభుత్వం వద్ద ఏమైనా ప్రతిపాదనలు ఉన్నాయా?
ఇ. అయితే, ఎప్పుడు వేస్తారు?
ఈ. లేనట్లయితే, అందుకు గల కారణాలేమిటి?

**రోడ్లు, భవనాల శాఖ మంత్రి ( శ్రీ తుమ్మల నాగేశ్వరరావు)**

అ. ఈ రోడ్డు మంచి స్థితిలో ఉన్నది. 22.50 కి.మిల పాడైపోయిన స్ట్రేచ్చస్‌ను నవీకరించడానికి చర్యలు చేపట్టడం జరిగింది. దీనిని 2002, మార్చి ఆఖరునాటికి పూర్తి చేయడం జరుగుతుంది. ఇంతేకాకుండా, మొత్తం రోడ్డు సింగిల్‌లేన్ రోడ్డు కాదు. ఇది కొన్నిచోట్ల డబుల్‌లేన్ రోడ్డుగాను ఇంటర్మీడియేట్ లేన్‌గా ఉన్నది.
ఆ. ప్రస్తుతానికి మొత్తం రోడ్డును డబుల్‌లేన్ రోడ్డుగా వెడల్పు చేయడానికి ప్రతిపాదన ఏది లేదు.
ఇ,ఈ. ట్రాఫిక్‌రద్దీ 10వేల ప్యాసెంజర్ కార్ యూనిట్లు (పిసియులకు) పెరిగినప్పుడు డబుల్‌లేన్ వేసే విషయాన్ని పరిశీలించడం జరుగుతుంది.

డా.డి.శివరామ్: అధ్యక్షా, ఈ రోడ్డు అనేది బ్రిటిష్ కాలంలో వేసినది. మిగతా రోడ్లు ఆనాడు లేవు. నేషనల్ హైవే 5కి తరువాత ఆవతల ఉన్న మెయిన్ ఇంటర్ డిస్ట్రిక్టు రోడ్డుకి సమాంతరంగా వేశారు. ఆ ప్రాంతం నుంచి సింగరాయకొండ నుంచి ఇన్‌సైడ్ పోయేదానికి రైల్వే లైన్ కూడా లేదు. మొత్తం రవాణా రోడ్డు మీద డెపెండ్ అవుతుంది. అక్కడక్కడ డబుల్ లేన్ వుంది అన్నారు. ఓన్లీ 14 ప్లస్ 3 మొత్తం 17 కిలోమీటర్లు మాత్రమే డబుల్‌లేన్ రోడ్డు వుంది. మొత్తం రమారమీ 93 కిలోమీటర్ల రోడ్డు. 10 వేల ప్యాసెంజర్ కార్ యూనిట్లు అని చెబుతున్నారు. అది టెక్నికల్‌గా మాకు మాత్రం అర్థం కావడం లేదు, మమ్ములను గడబిడ చేశారు. అయితే ఇక్కడ అవసరమా? కాదా? అనే విషయం చూడవలసిందిగా కోరుతున్నాను. మొన్న మంత్రిగారు వచ్చి కొంతవరకు చూశారు. కాజ్ వేస్, బ్రిడ్జెస్ 4,5 చోట్ల పడిపోయే పరిస్థితి వుంది . ఈ రోడ్డు 1940కి ముందు వేశారు. ఆ తరువాత ఎంత సేపటికి రిపేర్లు చేసుకుంటూ పోతున్నారు. ఒక శాస్త్రీయంగా మాత్రం జరగలేదు. వెరీ వెరీ ఇంపార్టెంటు రోడ్డు దయచేసి రోడ్డు వేయించవలసిందిగా కోరుతున్నాను. మొన్న ప్రామిస్ కూడా చేశారు. ఈ క్వొశ్చన్ అంతకు ముందు వేసినది. డబుల్‌లేన్ రోడ్డు వేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు: అధ్యక్షా, ఈ 77 కిలోమీటర్ల రోడ్డు ట్రాఫిక్ ఇంటెన్సిటీని బట్టి తప్పకుండా అవసరాన్ని బట్టి డబుల్‌లేన్ రోడ్డుగా చేస్తామని చెప్పాము. ఈ సంవత్సరం మళ్లీ వెరిఫై చేసి ట్రాఫిక్ ఏరకంగా వుందో చూసుకొని దానిని చేపట్టడం జరుగుతుందని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

## కర్నూలు మార్కెట్ యార్డులో ఉల్లిపాయల అధిక ధరలు

ప్రశ్న నెం . 11(4070)

డా. ఎం .వి. మైసూరారెడ్డి (కమలాపురం) – గౌరవనీయులైన మార్కెటింగ్, గిడ్డంగుల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ. కర్నూలు మార్కెటింగ్ యార్డులో ఉల్లిపాయలను ఉత్పత్తి దారుల నుండి తక్కువ ధరకు మధ్యదళారులు కొనుగోలుచేసి బయటి వారికి వాటిని విపరీతమైన అధిక ధరలకు విక్రయిస్తున్న విషయం వాస్తవమేనా?
ఆ. అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకొన్న చర్య ఏమిటి?

**మార్కెటింగ్ , గిడ్డంగుల శాఖ మంత్రి ( శ్రీ డి.ఆంజనేయులు)**

అ. కర్నూలు మార్కెట్ యార్డులో ఉల్లిపాయలను బహిరంగ వేలంలో లైసెన్సు పొందిన కమీషన్ ఏజంట్ల ద్వారా విక్రయించడం జరుగుతుంది. మార్కెట్ యార్డులో లైసెన్సు లేని మధ్యదళారులు లేదా కమీషన్ ఏజంట్లు లేరు.
ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

డా.ఎం .వి. మైసూరారెడ్డి: అధ్యక్షా, ఇది రైతులకు సంబంధించిన సమస్య. రైతులను దోపిడికి గురిచేస్తున్నది. ఎందుకంటే రాయలసీమలో , మహబూబ్‌నగర్, బళ్లారి, రాయచోటి ప్రాంతాలలో ఉల్లిపాయలను పండిస్తున్నారు. కర్నూలు మార్కెట్ యార్డుకు ఉల్లిపాయలు తీసుకొని వస్తారు. మంత్రిగారు చెప్పినట్లు బహిరంగ వేలంలోనే కొంటారు. అయితే ఇక్కడ జరుగుతున్న సమస్య ఏమంటే దళారీలు అనండి, కమీషన్ ఏజెంట్లు అనండి వేరే వాళ్లను రానీయకుండా రేటును నియంత్రించి తక్కువ రేటుకు కొని ఎక్కువ రేటుకు ఇతర ప్రాంతాలలో అమ్ముకుంటున్నారు. దీనివల్ల ఒక ప్రక్క రైతులు నష్టపోతున్నారు

మరొక ప్రక్క వినియోగ దారులు ఎక్కువ రేటుకు కొనుక్కోవలసిన అవసరం ఏర్పడుతుంది. అందువల్ల మంత్రిగారు చెప్పకనే , ఒప్పుకున్నారు. కమీషన్ ఏజెంట్సును మార్కెటింగ్ కమిటిలో వినియోగించడం జరుగుతుందని, ఇక్కడే మతలబ్ జరుగుతుంది. ఈ కమీషన్ ఏజెంట్సు రింగ్ అయి , సిండికేట్‌గా ఏర్పడి తక్కువ రేటుకు కొంటున్నారు. కమీషన్ ఏజెంట్సు మీద ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకొంటారు? సిండ్‌కేట్ బ్రేక్ చేసేదానికి ఏమి చర్యలు తీసుకుంటారు? ''వాస్తవం''అనేది సత్యదూరం అయిన మాట. ఎందుకంటే నవంబరు నెలలో ''ఈ నాడు'' పేపర్లో పెద్ద ఐటమ్ వచ్చింది. ధరలను శాసిస్తున్న ఉల్లి సిండికేటు, ఉల్లి వ్యాపారులు రాష్ట్రంలో కోట్లాది మంది వినియోగదారులను శాసిస్తున్నారు అంటే నమ్మగలరా? కోట్లకు పడగలెత్తిన వీరు కనుసన్నులలో జరిగేలా చేసి వినియోగదారులను బేంబేలు ఎత్తిస్తున్నారు. దానితో ఆరుగాలం శ్రమించి పండించిన రైతులకు 3 నుంచి 6 రూపాయలు ధర లభిస్తు ండగా వినియోగదారులు 12 నుంచి 15 రూపాయలకు కిలోఉల్లిపాయలు కొనుగోలు చేసే పరిస్థితి వస్తుంది. ఈ నిలువ దోపిడిలొ దళారులకు 6 నుంచి 10 రూపాయల దాకా మిగులుతుంది. కోట్లాది రూపాయలు సంపాదించారు అని చెప్పి ఈ నాడు పేపర్లో వచ్చింది. మంత్రిగారు చెప్పిన సమాధానం చూస్తే 11 మంది లైసెన్సు పొందిన కొనుగోలుదార్లు మార్కెటింగ్ కమిటీ సెక్రటరీతో కుమ్మక్కై రైతులకు గిట్టుబాటు ధర రాకుండా చేస్తూ బయట వినియోగదార్లకు ఎక్కువ రేటుకు అమ్ముతున్నారు. కాబట్టి సిండికేట్‌ను బ్రేక్ చేసే దానికి మంజూరు చేసిన లైసెన్సు క్యాన్సిల్ చేసే దానికి ఏమి చర్యలు తీసుకుంటారు?

శ్రీ డి ఆంజనేయులు: అధ్యక్షా, లైసెన్సు ఇచ్చిన కమీషన్ ఏజెంట్సు ఉంటారు. దీని మీద గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రత్యేకంగా రాష్ట్ర స్థాయిలో ఒక సీనియర్ అధికారిని నియమించడం జరిగింది. ఆ అధికారి టైము టు టైమ్ ఎక్కడెక్కడ మార్కేట్ కమిటీలు ఉన్నాయో ఎక్కడెక్కడ తక్కువ, ఎక్కువ రేట్లు ఉన్నాయో అవి అన్ని పరిశీలించి రైతులకు అన్యాయం జరుగకుండా ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటుంది. ఈ ప్రభుత్వం ఎల్ల వేళల రైతుల సేవకు కట్టుబడి వుంటుంది అనిగౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

డా.ఎం . వి . మైసూరారెడ్డి:అధ్యక్షా, కమీషన్ ఏజెంట్సుకు లైసన్సు ఇస్తే వాళ్లు సిండికేట్ అవుతున్నారు. రైతులకు ధరలు రాకుండా చేస్తున్నారు. బయట ప్రాంతాలలో ఎక్కువ ధరలకు అమ్ముతున్నారని ఆరోపణ చేశాను. ప్రభుత్వమే వాళ్లకి లైసన్సు ఇస్తే వాళ్లు సిండికేటు అవుతున్నారు అంటే కంచే చేను మేసినట్లు అయింది. కమీషన్ ఏజెంట్సు మీద ఏమి చర్యలు తీసుకుంటారు? వీళ్ల లైసెన్సు రద్దు చేస్తారా? మరి ఏమి చర్యలు తీసుకుంటారు? పేపర్లో పెద్ద హెడ్ లైన్సులో వచ్చిన ఐటమ్. నేను కూడా విచారించాను. అక్కడ కమీషన్ ఏజెంట్సు సిండికేట్ అయి రేటు రాకుండా చేస్తున్నారు. ఉల్లిగడ్డ వల్ల దేశంలోనే సంక్షోభం వచ్చింది. అటువంటి పరిస్థితిలో ఉల్లి గడ్డ కమీషన్ ఏజెంట్సు మీద ఏమి చర్యలు తీసుకుంటారు?

శ్రీ డి. ఆంజ నేయులు: అధ్యక్షా, గౌరవ సభ్యులు అక్కడ వాళ్లు సిండికేట్ అయినట్లు రుజువు చేయగల్గితే వాళ్ల లైసెన్సు రద్దు చేస్తాము. అటువంటిది జరగడానికి వీలులేదు. జరిగితే తప్పక చర్య తీసుకుంటాము. ప్రతి రోజు కూరగాయల దగ్గర నుంచి ధాన్యం దాకా ప్రతి ఐటమ్ సమీక్ష చేస్తున్నాము.

డా.ఎం .వి. మైసూరారెడ్డి: అధ్యక్షా, సిండేకేట్ అయినదని పత్రికలోనే వచ్చింది. ప్రతిపక్ష శాసన సభ్యునిగా రుజువు చేయవలసిన బాధ్యత నాది కాదు. ప్రభుత్వంలో జవాబుదారి తనంగా ఈ ప్రభుత్వమే విచారణ జరిపించాలి.

శ్రీ డి. ఆంజనేయులు: అధ్యక్షా, నేను స్వయంగా పోయి పరిశీలించి రేట్లు అన్నీ గమనించి వారు కనుక సిండికేట్ అయినట్లు మా నోటీసుకు వస్తే తగు చర్యలు తీసుకుంటాము. నేను స్వయంగా పోయి మీ సమక్షంలోనే రుజువు చేసుకొని వాళ్లను పిలచి ఏరకంగా సిండికేట్ అయ్యారో పరిశీలన చేసి ప్రజలతో కూడా కనుక్కొని తప్పక పరిశీలించి చర్య తీసుకుంటాము.

ఉ.9.50

## పోలీసు శాఖలో మహిళా సిబ్బందిని పెంచుట

ప్రశ్న నం.12 (4102)

సర్వశ్రీ ఎన్. స్వామిదాస్ (తిరువూరు), ఎ. ప్రభాకరరెడ్డి (అల్లూరు) – గౌరవనీయులైన హోంశాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

అ. పోలీసులలో మహిళా సిబ్బంది శాతాన్ని ప్రస్తుతమున్న 1.5% నుండి 10% పెంచుటకు ప్రభుత్వం నిర్ణయించిన విషయం వాస్తవమేనా?

ఆ. తమ విధుల నిర్వహణలో ఏవైనా సమస్యలు వస్తే ఎదుర్కొనడానికి అవసరమైన సదుపాయాలను కల్పించడానికి ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుంటున్నదా?

ఇ. అయినచో, వాటిని ఎప్పటిలోగా అమలుచేస్తారా?

**హోంశాఖామంత్రి (శ్రీ టి. దేవేందర్‌గౌడ్):**

అ. అవునండీ.

ఆ. అవునండీ.

ఇ. అమలుచేయడం జరుగుతున్నది.

శ్రీ ఎన్. స్వామిదాస్: మేడమ్ స్పీకర్, రాష్ట్ర ప్రభుత్వం మహిళాభ్యున్నతి కోసం, సుమారు 50 లక్షలమంది డ్వాక్రా మహిళల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నది. 33 1/3% రిజర్వేషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్నది. దీనిని పోలీసుశాఖలో కూడా అమలుచేయాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉన్నదా? అయితే ఇది ఎప్పటిలోగా అమలుచేస్తారు? మహిళా పోలీసులకు సౌకర్యాలు పెంపొందిస్తామని చెబుతున్నారు. అందుకొరకు ఒక మహిళా ఐ.పి.ఎస్. అధికారి ఆధ్వర్యంలో ఏదైనా ఒక సలహాసంఘాన్ని ఏర్పాటుచేస్తారా? మహిళా నేరస్తులను పురుష కానిస్టేబుల్స్ అరెస్ట్ చేస్తున్న మాట వాస్తవమేనా? దీనిని నివారించేందుకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు?

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: మేడమ్ స్పీకర్, పోలీసులలో మహిళల సంఖ్య తగ్గిపోతున్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించింది. కనుక ఆ సంఖ్యను పెంచటానికి చర్యలుతీసుకోవటం జరుగుతున్నది. రిక్రూట్‌మెంట్స్ ద్వారా ఆ సంఖ్యను పెంచటం జరుగుతున్నది. వారు కోరినట్లుగా ఈ విషయమై మహిళా పోలీసు ఆఫీసర్స్‌తో, మిగిలినవారితో చాలాసార్లు డిస్కస్ చేయటం జరిగింది. వారికి కల్పించే ఫెసిలిటీస్ విషయంలో, వారు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం విషయంలో వారందరి సలహాలను తీసుకోవటం జరుగుతోంది. చాలా పోలీస్ స్టేషన్స్‌లో కొన్ని ఫెసిలిటీస్ కల్పించాము. మహిళలను అరెస్ట్ చేయటానికి మగవారిని పంపించటం జరుగుతోందని గౌరవసభ్యులు చెప్పారు. మహిళా పోలీసులు అందుబాటులో ఉన్నట్లయితే సాధ్యమైనంతవరకు

వారినే పంపిస్తున్నాము. అటువంటి సంఘటనలు ఏమైనా జరిగి ఉంటే గౌరవసభ్యులు మా దృష్టికి తీసుకువచ్చినట్లయితే చర్యలు తీసుకుంటాము.

## పొంగు, పోలియో వ్యాధుల నివారణకు వ్యాధి నిరోధక చర్యలు

స్వల్పవ్యవధి ప్రశ్న నెం. 12-ఎ (4536-జె)

Sri K. Revathipathi (Tekkali) - Will the Minister for Medical & Health be pleased to state:-

a. The number of children immunized against Measles & Polio this year;
b. Whether it is a fact that the immunization for Measles was not totally done; and
c. If so, the steps being taken by the Government in this regard?

**Dr.N. JANARDHANA REDDY :**

a) Polio vaccine was administered under Pulse Polio Programme to children below five years. 1.06 crore children were immunized on 2nd December, 2001 and 1.07 crore children were immunized on 20th January, 2002.Besides, under routine immunization, 12.4 lakh infants below one year age were immunized against Measles and 13.2 lakh were immunized against Polio from April, 2001 to January, 2002.
b) Evaluation survey (Rapid Household Survey) has indicated a coverage varying from 66% to 94% in different districts of Andhra Pradesh.
c) The following steps are taken up to strengthen the immunizatrion programme.

i. Action Plans for conduct of immunization sessions in all villages were freshly drawn-up

ii. Mother and Child Health Care Teams called "Janani" Teams headed by Sarpanches have been constituted to facilitate the ANMs in conduct of the immunization sessions.

iii. Besides, National maternity Benefit Scheme (NMBS) has also been link ed to the immunization programme.

iv. Also, Heptatitis-B vaccine has been introduced in the six districts of Anantapur, Chittoor, Kurnool, Cuddapah, Mahaboobnagar and Guntur. The vaccine will also be introduced in other districts in a phased manner.

శ్రీ కె. రేవతీపతి: రెస్పెక్టెడ్ మేడమ్ స్పీకర్, గౌరవ మంత్రివర్యులు సమాధానం చెబుతూ హెపటైటిస్-బి వ్యాక్సిన్ ఆరు జిల్లాల్లో ఇంట్రడ్యూస్ చేశామని చెప్పారు. ఈ హెపటైటిస్-బి అతి ప్రాణాంతకమైన వ్యాధి. ఎయిడ్స్ మాదిరిగా ఇది చాలా ప్రమాదకరమైనది. ఇటువంటి వ్యాధి నివారణ కోసం వేసే వ్యాక్సిన్ కూడా చాలా ఖరీదైనది. దీనిని ఆరు జిల్లాల్లో మాత్రమే ప్రవేశపెడుతున్నామని మంత్రివర్యులు చెబుతున్నారు. ఈ వ్యాక్సిన్‌ను ఇతర జిల్లాల్లో కూడా ప్రవేశపెడితే బాగుంటుందని నా ఉద్దేశ్యం. ఇది ఎప్పటిలోగా అన్ని జిల్లాల్లో ప్రవేశపెడతారు? రెండు సంవత్సరాల కాలవ్యవధిలో 13.2 లక్షలమందికి పోలియో వ్యాక్సిన్ వేయటం జరిగిందని మంత్రివర్యులు చెప్పారు. అయితే అతి ప్రమాదకరమైన మీజిల్స్ వ్యాధికి సంబంధించి 25 లక్షల మందికి మాత్రమే ఇమ్మ్యునైజేషన్ ఇవ్వటం జరిగిందని చెప్పారు. మంత్రివర్యులు స్వతహాగా డాక్టర్‌గారు. మీజిల్స్ వ్యాధి అనేది చాలా ప్రాణాంతక మైనది. చిన్నపిల్లలకు సంబంధించినంతవరకు వారికి సంక్రమించే వ్యాధుల్లో ఇంతకంటే ప్రాణాంతకమైన వ్యాధి మరొకటి లేదు. దీనిని నివారించేందుకుగాను మ్యూజిల్స్ వ్యాక్సిన్‌పై ప్రత్యేక దృష్టి సారించ వలసిన అవసరమున్నది. 4, 5 సంవత్సరాల క్రితం ఈ వ్యాక్సిన్‌కు రియాక్షన్ రావటంవలన దీనిని అదే దృష్టితో చూస్తూ చాలా నెగ్లెక్ట్ చేస్తున్నారు.

ఈ వ్యాధి వచ్చినట్లయితే కిడ్నీలు చెడిపోవటం, డయేరియా రావటం, కంటిచూపు మందగించటంవంటి వ్యాధి లక్షణాలన్నీ బయటపడతాయి. అంతటి ప్రాణాంతకమైన ఈ వ్యాధికి సంబంధించిన ఇమ్యునైజేషన్ కార్యక్రమంలో కేవలం 25 లక్షల మందికి మాత్రమే ఇమ్యునైజేషన్ ఇవ్వటం జరిగిందని మంత్రివర్యులు చెప్పారు. 1/8th of the children were only immunised against measles and polio. టోటల్ ఇమ్యునైజేషన్ చేయటంలో ప్రభుత్వం దృష్టిని సారిస్తుందా? ఈ కార్యక్రమం ఎప్పటిలోగా పూర్తిచేస్తారని మంత్రివర్యులను కోరుతున్నాను.

డా. ఎన్. జనార్ధనరెడ్డి: గత సంవత్సరం ఈ రాష్ట్రంలో 15,57,780 మంది పిల్లలు జన్మించారు. మన రాష్ట్రంలో infant mortality rate per 1000కు 66గా ఉన్నది. ఆరు రకాలైన వ్యాక్సిన్స్ మనం ఇస్తున్నాము. బి.సి.జి., ఓరల్ పోలియో వ్యాక్సిన్, డి.పి.టి., మీజిల్స్ మొదలైన వ్యాక్సిన్స్ వేస్తున్నాము. చిన్నపిల్లలందరికీ ఇవి అందుబాటులోకి తీసుకురావటంవల్ల వారిలో మోర్టాలిటీ రేటు తగ్గించవచ్చు. ప్రభుత్వంయొక్క ఉద్దేశ్యం కూడా అదే. పల్స్ పోలియో వ్యాక్సిన్స్ కార్యక్రమం చేపట్టిన తరువాత రెండు సంవత్సరాల క్రితంనుండి ఒక్క కేసు కూడా రిపోర్ట్ కాలేదు. ఈ కార్యక్రమాన్ని మనం చాలా చక్కగా ఆర్గనైజ్ చేసుకున్నాము. అందరు చిల్డ్రన్స్‌ను దీని క్రింద కవర్‌చేయటం జరుగుతోంది. దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో సర్పంచ్ అధ్యక్షతన జనని టీమ్స్ ఫామ్ చేసుకున్నాము. జనని టీమ్స్ ఉద్దేశ్యం institutional deliveries, hundred percent coverage of immunisation, acute nutritional status of the pregnant and latent mothers. ఫ్యామిలీ ప్లానింగ్‌గురించి టోటల్‌గా అందరినీ ఎడ్యుకేట్ చేయటానికి, ప్రభుత్వానికి సలహాలు ఇవ్వటానికి, సేవలు అందించటానికిగాను జనని టీమ్స్ ఫామ్ చేసుకోవటం జరిగింది. హెపటైటిస్-బి ఎయిడ్స్‌కంటే కూడా అతి భయంకరమైనది. దీని ఇమ్యునైజేషన్ కార్యక్రమం మొదటగా 6 జిల్లాలో ప్రవేశపెట్టాము. తరువాత ఫేజ్డ్ మ్యానర్‌లో రాష్ట్రం అంతటా తీసుకుంటామని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

## బి.ఇ., ఎం.బి.ఎ., ఎం.సి.ఎ. కోర్సులను చదువుతున్న అల్పసంఖ్యాక వర్గాలవారికి స్కాలర్‌షిప్‌లు

ప్రశ్న నెం .12-బి(4536-ఐ)

గౌరవనీయులైన మున్సిపల్ పరిపాలన, వక్ఫ్, అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమశాఖా మంత్రిగారూ దయచేసి ఈక్రింది సమాచారాన్ని తెలియచేస్తారా?

అ. బి.ఇ., ఎం.బి.ఎ., ఎం.సి.ఎ. కోర్సులను చదువుతున్న అల్పసంఖ్యాక వర్గాలవారికి పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్‌లను నిరాకరించిన విషయం వాస్తవమేనా?

ఆ. అయితే అందుకుగల కారణాలేమిటి?

**మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి, అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమశాఖా మంత్రి (శ్రీ ఎస్.ఎమ్‌డి. ఫరూఖ్):**

అ. లేదండీ.

ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

SRI YOUNIS SULTAN(Khammam): Madam Speaker, as per the letter dated 9th December, 1997 from the Principal Secretary to Goverment addressed to the District Minorities Officers it is clearly stated that the post-matric scholarships would be disbursed at one level and for the professional courses except Engineering, MBA and MCA The Minister is saying no in the answser. There are a number of courses given liberally and the poorest of the poor are denied scholarships and the procedure for disbursement is through the District Minority Officer. On paper it says that there are Minorities Officers aided by eight people. But, in reality, there is only one officer in the district and even for the disbursement of the post-matric scholarships the procedure is very selective. In my own district out of 152 colleges only 20 colleges are identified by the District Minorities Officer and he is very selective. My question is why B.E/B.Tech, MBA and MCA course minorities students are denied the post-matric scholarships? When the Government has liberalised the policy the minorities are denied the post-matric scholarships. With regard to performance hats-off to the M.D., Minorities Finance Corporation. There are six districts which have zero sanction. It is unfortunate that Ranga Reddy district which has pre-dominantly Muslim population is shown Zero sanction. Srikakulam, Cuddapah and East Godavari are shown as Zero sanction. In his own district of the Hon'ble Minister the target is 9.28 lakhs. But, only Rs.26,000 have been disbursed. It is unfortunate that the Minorities Welfare Department has no exclusive Minister. There are so many loop-holes in the welfare activities of this Department. Therefore, the Hon'ble Chief Minister should have a full-fedged Minister for the Minorities Welfare Department so that regular monitoring can be conducted during the financial year. This is the performance and they are denying post-matric scholarships for the minorities students who are studying Engineering, MBA and MCA courses.

ఉ.10.00

శ్రీ ఎన్.ఎండి. ఫరూఖ్ః మేడమ్ స్పీకర్, గౌ.సభ్యులు బి.ఇ., ఎమ్.బి.ఎ. ఎమ్.సి.ఎ. చదువుతున్న అల్ప సంఖ్యాక వర్గాలకు చెందిన విద్యార్థులకు పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్పులను నిరాకరించిన విషయం వాస్తవమేనా అంటే లేదండీ అని చెప్పాను. లేదండీ అంటే ఇస్తున్నామని అర్థం అధ్యక్షా. కాబట్టి పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్పులు ఇస్తున్నామని వారికి తెలియజేస్తున్నాను. ఈ స్కాలర్‌షిప్పులను రాష్ట్రవ్యాప్తంగా టార్గెట్ పది వేలు ఉంటే అందులో 7730 వరకు ఇవ్వడం జరిగింది. అయితే ఈ పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్పులు చెల్లించడంలో గౌ.సభ్యులు చెప్పినట్లు కొన్ని కారణాల వల్ల కొన్ని చోట్ల వెనుకబడిఉన్న విషయం వాస్తవమని తెలియజేస్తున్నాను.

SRI YOUNIS SULTAN: The Principal Secretary wrote a letter in 1997.

శ్రీ ఎన్. ఎండి. ఫరూఖ్ః మీరు చెబుతున్నది ప్రి-మెట్రిక్ స్కాలర్‌షిప్పుల గురించా లేక పోస్ట్ -మెట్రిక్ స్కాలర్‌షిప్పుల గురించా?

SRI YOUNIS SULTAN: It is a letter from the Principal Secretary to Government addressed to the M.D., A.P. State Minorities Finance Corporation. I am talking about giving post-matric scholarships to the minorities studying Engineering, MBA and MCA Courses.

SRI N. MD. FAROOQ: They are getting. I will clarify.

## ప్రకటన

## 1. ప్యానల్ ఛైర్మన్ నియామకం గురించి

MADAM SPEAKER: I am to announce to the House that I have nominated the following Members on the panel of the Chairmen for the 7th Session.

Sri M.V. Krishna Rao
Smt. D. Sobha Nagi Reddy
Sri K. Jayaram
Sri C. Mutyam Reddy
Sri D.S. Reddya Naik
Sri K. Hari Babu

## 2. గవర్నరుగారి ప్రసంగం ప్రతిని సభాసమక్షంలో ఉంచుట గురించి

I am to acquaint the House that on 15th February, 2002 the Governor was pleased to address the Members of this House and a true copy of the Address has been placed on the Table of the House. (Annesure-1)

## 3. గవర్నరుగారి ప్రసంగం పట్ల ధన్యవాదాలు తెలిపే ప్రతిపాదనకు సవరణలు ప్రతిపాదించుట గురించి

I am to announce to the House that amendments to the Motion of Thanks to the Address given by the Governor will be received by the Secretary to the State Legislature upto 1.30 P.M on Tuesday, the 19th February, 2002.

Now, Zero Hour

## జీరో అవర్

శ్రీ జె.రత్నాకర రావు(బుగ్గారం)ః మేడమ్ స్పీకర్ గారూ, మీ పర్మిషన్ లేకుండా దీనిని తీసుకువచ్చాను క్షమించాలి (అంటూ చిన్న సైజు కిరసనాయిల్ దీపాన్ని సభలో చూపుతూ) ఈమధ్య తరచుగా కరెంటు సరఫరాకు అంతరాయం కలుగుతున్నది. అందువల్ల దీనిని వాడినట్లయితే కరెంటు పోతుందన్న సమస్య ఉండదు.దీనివల్ల ప్రభుత్వానికి భారం కూడా ఉండదు. ఎందుకంటే కరెంటు బిల్లులను ముట్టుకుంటే షాక్ తగులుతున్నది. దీనివల్ల అటువంటి ప్రమాదం ఉండదు.

శ్రీ టి.జీవన్ రెడ్డిః ప్రికాషనరీగా తెచ్చారు, మేడమ్.........

శ్రీ జె.రత్నాకర రావుః మేడమ్ స్పీకర్, ఈ మధ్య డి.ఎస్.సి. జరిగిన తరువాత కూడా చాలా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఎవరయితే సెలెక్ట్ అయ్యారో వారు జాయిన్ కానందువల్ల ఆ పోస్టులు అలాగే ఖాళీగా ఉంటున్నాయి. అటువంటి చోట్ల కొత్తవారికి అవకాశం కల్పించవలసిన ఆవసరముండగా మళ్లీ డి.ఎస్.సి. జరుపుతామంటే దానివల్ల విపరీతమైన కాలయాపన జరుగుతుంది తప్ప ఆ ఖాళీలు భర్తీ కావు. ఈ విధంగా రా ష్ట్రవ్యాప్తంగా అనేక ఖాళీలున్నాయి. మా కరీంనగర్ జిల్లాలోనే 52 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఇటీవల జరిగిన మండల జనరల్ బాడీ మీటింగ్‌లో కూడా సభ్యులంతా ఆందోళన తెలియజేశారు. మొన్న గవర్నర్ గారి ప్రసంగంలో కూడా కనీసం క్లాసుకు ఒక టీచర్ చొప్పున నియమిస్తామని చెప్పడం జరిగింది. కాబట్టి కనీసం క్లాసుకు ఒక టీచరు చొప్పునఉపాధ్యా యులను నియమించడానికి వీలుగా చర్యలు తీసుకోవలసిన ఆవసరముందని ప్రభుత్వానికి తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

SRI K. VIJAYA RAMA RAO: I have noted and action will be taken. It will be brought to the notice of the concerned Minister. I have noted both the matters brought to the notice of this House and action will be taken. గౌ.సభ్యులు చెప్పిన విషయాలు నోట్ చేసుకోవడం జరిగింది. వాటిని సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకువెళ్లి తగిన చర్య తీసుకొమని చెప్పడం జరుగుతుంది.

శ్రీ ఎమ్.అయ్యాజీ వేమ, మానేపల్లిః మేడమ్ స్పీకర్, మా కోనసీమ ప్రాంతంలో రెండో పంట వేసినసందర్భంలో సాగునీటి సమస్య వచ్చినప్పుడు గౌ.ముఖ్యమంత్రి గారు, మా పార్లమెంటు సభ్యులు , గౌరవ లోక్‌సభ స్పీకర్ శ్రీ బాలయోగి గారు మరియు మా జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి గారైనటువంటి శ్రీ తుమ్మల నాగేశ్వర రావు గారు ఆ ప్రాంతాలను సందర్శించి మా కోనసీమ యొక్క దూర ప్రాంతాల, తీర ప్రాంతాల రైతులు తమ రెండో పంట పండించుకోడానికి వీలుగా ఎటువంటి సాగునీటి ఇబ్బందులు లేకుండా చేశారు. అయితే ఇప్పుడు ఇంకా వేసవి రాకుండానే కోనసీమలోని దూర ప్రాంతాలు , తీర ప్రాంతాలలో సాగునీటి ఇబ్బంది ఎదురయ్యింది. కాబట్టి మా జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి గారైన శ్రీ తుమ్మల నాగేశ్వర రావు గారు కిన్నెరసాని నుండి మా కోనసీమకు సాగునీరు అందేలా చర్యలు తీసుకొని ఆ ప్రాంత రైతులను ఆదుకోవలసిన ఆవసరం ఉందని మనవి చేస్తూ తద్వారా మా ప్రాంత రైతులు రెండో పంట పండించుకునే అవకాశం కల్పించవలసిందిగా తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావుః అధ్యక్షా, గౌ.సభ్యులు వేమ గారు ప్రస్తావించిన అంశం ప్రభుత్వ ఆలోచనలో ఉంది. ఆ విషయంలో ఎటువంటి సమస్య లేకుండా చేయడానికి ప్రయత్నాలు చేయడం జరుగుతుంది.

SRI ASADUDDIN OWAISI (Charminar): Madam Speaker, this pertains to the Hon'ble Minister for School Education. In the last Session I raised this matter. This is regarding removal of roaster system for the Urdu Teachers posts. You remember that at that time the Minister for School Education had given an assurance that the issue of roaster system would be taken up in a week. Now, counseling is going on. More than 50% seats are reserved for Urdu teachers. I request the Minister for Municipal Administration & Minorities Welfare to take up the issue with the concerned Minister within this counseling period. Otherwise those posts will remain vacant. I request the Minister to please take up the issue of removal of roaster system immediately.

శ్రీ ఎన్.ఎండి. ఫరూఖ్ః మేడమ్ స్పీకర్, గౌ.సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. ఈ విషయాన్ని సంబంధిత మంత్రివర్యుల దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుంది. ముస్లిం మైనారిటీలకు రోస్టర్‌సిస్టంలో జరుగుతున్న అన్యాయం గురించి

ఇదివరకే ఆయన దృష్టికి తీసుకువెళ్లి దానిని సరిదిద్దడానికి తగిన జి.ఓ.ఇష్యూ చేయమని కోరడం జరిగింది. ఆ విషయమై నేను కూడా పర్స్యూ చేయడం జరుగుతున్నది.

శ్రీ నోముల నర్సింహయ్య(నక్రెకల్)ః అధ్యక్షా, నేను మీ ద్వారా ప్రస్తావించే సమస్య ఏమిటంటే రైతుల నడ్డి విరుస్తున్న వడ్డీ సమస్య. దీనికి సంబంధించి ప్రభుత్వం వివక్షత చూపుతున్నది. దీనికి ఉదాహరణగా రిజర్వ్ బ్యాంకు వారు ఇచ్చిన సర్క్యులర్‌లోని అంశాలను తమరి దృష్టికి తీసుకువస్తున్నాను.

ఉ 10.10

22 డిసెంబర్,2001 నాడు ఆర్‌బిఐ ఒక సర్క్యులర్ జారీ చేసింది. దీని ప్రకారం వాణిజ్య బ్యాంకులలో రుణాలు తీసుకున్న రైతాంగానికి మాత్రమే ఓవర్ డ్యూ అయిన అప్పుల మీద వడ్డీ మాఫీతో వన్ టైమ్ సెటిల్‌మెంటు జరుగుతోంది. కోఆపరేటివ్ బ్యాంకులకు మాత్రం ఇది అప్లై కావడం లేదు. ఇప్పటికే కోఆపరేటివ్ బ్యాంకులలో వడ్డీ రేటు ఎక్కువగా వుంది, వాణిజ్య బ్యాంకుల్లో మాత్రం వడ్డీ రేటు తక్కువగా వుంది. పేద రైతులందరూ కోఆపరేటివ్ సెక్టారులోని బ్యాంకుల్లోనే రుణాలు తీసుకుంటారు, కొద్దో గొప్పో పెద్ద రైతులు మాత్రం వాణిజ్య బ్యాంకుల్లో రుణాలు తీసుకుంటున్నారు. ఇప్పటికైనా సరే ఈ వన్ టైము సెటిల్‌మెంటుకు సంబంధించి, ఆర్‌బిఐ ఇచ్చిన సర్క్యులర్‌కు సంబంధించి, కేంద్రంలో మన రాష్ట్ర ప్రభుత్వానికి మంచి ఇన్‌ఫ్ల్యూయన్స్ వుంది కాబట్టి, రెండు ప్రభుత్వాల అలయన్స్ సక్రమ కలయికో లేక, అపవిత్ర కలయికో ఏ కలయికైనా సరే దీనిపై చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా వుంది. ఈరోజు రైతులు ఆత్మహత్యల పాలవుతున్నారు. ఈ ప్రభుత్వం మాత్రం రైతులకోసం ప్రాణమైనా ఇస్తామంటోంది. ప్రాణం వద్దు కానమ్మా, కనీసం కేంద్రంతో ఈ విషయం గురించి ఆలోచించి చర్యలు తీసుకుంటే చాలు . ఆర్‌బిఐ వాణిజ్య బ్యాంకులకు సబ్సిడీ ఇస్తోంది. ఈవిషయంలో ప్రభుత్వం భరోసా ఇచ్చి, ఏ రకంగానైనా ప్రత్యేకంగా ఈ కోఆపరేటివ్ బ్యాంకులకు సంబంధించి, అందులో రుణాలు తీసుకున్న రైతాంగాన్ని ఆదుకుని వారిని ఆత్మహత్యల నుంచి కాపాడాలని ముకుళిత హస్తాలతో ప్రభుత్వాన్ని మీద్వారా కోరుతున్నాను. ఈవిషయంలో ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకోకపోతే రైతులు ఆవేదనకు గురవుతారని మనవి చేస్తున్నాను.

శ్రీ చిక్కాల రామచంద్రరావుః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నేను నోట్ చేసుకున్నాను. తప్పకుండా దీన్ని పరిశీలిస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ రాథోడ్ రమేష్(ఖానాపూర్)ః అధ్యక్షా, ఆదిలాబాదు జిల్లాకు అటవీ జిల్లా అనే పేరుంది. ఈరోజు ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు అడవులను అభివృద్ధి చేయడం జరుగుతోంది. ఆదిలాబాదు జిల్లా, జిన్నారం డివిజనులో దట్టమైన అడవి వున్నప్పటికీ పెద్ద ఎత్తున టేకు చెట్లు నరికేయడం జరుగుతోంది. అడవుల విషయంలో ఈరోజు ప్రభుత్వ అధికారులు తీసుకుంటున్న చొరవ కేవలం ఐఎస్ఎస్ ల వరకే పరిమితం అవుతోంది. నరికివేతకు గురవుతున్న ఈ ఫారెస్ట్‌ను సంరక్షించడానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని మంత్రివర్యులను కోరుతున్నాను. అంతేగాకుండా ఈరోజు మాప్రాంతంలో సి.సి. రోడ్లు, హౌసింగ్ కార్యక్రమాలు పెద్ద ఎత్తున ప్రారంభించి చేస్తున్నందున ఈ అటవీ ప్రాంతంలో ప్రవహించే నదుల నుండి ఇసుక తీసుకోవలసిన అవసరం ఎంతైనా వుంది. కాని ఈ అభివృద్ధి పనుల కోసం ఇసుక తీసుకుపోకుండా ఆపివేయడం జరిగింది. కావున మంత్రిగారి ఈవిషయంలో తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్.అయ్యన్నపాత్రుడుః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను, దాన్ని ఎంక్వైరీ చేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని మీద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ కె. గణపతిరావు(ఉణుకూరు)ః అధ్యక్షా, మద్దివలస ప్రాజెక్టు పనులు త్వరిత గతిన పూర్తి అవుతున్నాయి. కాని నిర్వాసితుల కోసం ఎటువంటి కార్యక్రమాలు చేపట్టడం లేదు. మంత్రిగారు కూడా అక్కడికి వెళ్లి వచ్చారు. ముందు రెండు వేల ఇళ్లు ఇస్తే దాన్ని నాలుగు వేలుగా మార్చి ఒక ప్యాకేజీ స్కీమును ఏర్పాటు చేశారు. పశువులకు దాణా, దాని ట్రాన్స్‌పోర్టుకు సంబంధించి రూ.2కోట్ల ప్యాకేజీ స్కీము వుంది. దాన్ని త్వరితగతిన ఇరిగేషన్ మంత్రిగారు శాంక్షన్ చేసి వారిని ఆదుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె.ఇ.ప్రభాకర్ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. దీనిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

MADAM SPEAKER: Zero Hour is over. Now Petitions.

## అర్జీల సమర్పణ

SRI D. PRASADA RAO: Madam Speaker, this petition is regarding loss of revenue to a tune of Rs. 8.00 crores to the Government...

(గౌరవ సభాపతికి అర్జీని సమర్పించారు)

SRI P. KISTA REDDY: Madam Speaker, this is pertained to the violation of rules in recently conducted D.Sc-2000 in Medak District.

(గౌరవ సభాపతికి అర్జీని సమర్పించారు)

## సంతాప తీర్మానములు

## 1. ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ్యులు శ్రీ బెజవాడ పాపిరెడ్డిగారి మృతిపట్ల

మేడమ్ స్పీకర్ః 1. ''ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభా సభ్యులు శ్రీ బెజవాడ పాపిరెడ్డిగారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది''.

శ్రీ బెజవాడ పాపిరెడ్డిగారు 1958-62 సంవత్సరములలో శాసనమండలి సభ్యునిగా, 1967-72, 1983-84 సంవత్సరములలో నెల్లూరు జిల్లా అల్లూరు నియోజకవర్గమునకు శాసనసభ్యునిగా మరియు 1972-78 సంవత్సరములలో రాజ్యసభ సభ్యునిగా పని చేశారు. 1984 సంవత్సరములో లోక్‌సభకు ఎన్నికయ్యారు. వీరు ఎపిఐడిసి ఛైర్మన్‌గా, వివిధ శాసనసభ, మరియు పార్లమెంటరీ కమిటీలలో, సభా సమావేశములలో ఆసక్తిగా, చురుకుగా పాల్గొనేవారు. వీరు మంచి చతురోక్తులు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి, జిల్లా అభివృద్ధికి ఎంతో కృషి చేశారు.

వీరు 2002, జనవరి 7వ తేదీన మరణించారు. వీరి వయస్సు 75 సంవత్సరములు.

## 2. ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ్యులు శ్రీ గొట్టిపాటి కొండపనాయుడు మృతిపట్ల

" ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభా సభ్యులు శ్రీ గొట్టిపాటి కొండపనాయుడు గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది."

శ్రీ గొట్టిపాటి కొండపనాయుడు గారు 1972–78 సంవత్సరములలో నెల్లూరు జిల్లా, కావలి నియోజకవర్గమునకు శాసన సభా సభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు. వీరు సుమారు రెండు దశాబ్దాల పాటు గ్రామ సర్పంచ్‌గా, పంచాయితీ సమితి ప్రెసిడెంట్‌గా మరియు జిల్లాపరిషత్ వైస్ ఛైర్మన్‌గా పని చేశారు. వీరు తన నియోజకవర్గ అభివృద్ధికి మరియు జిల్లా అభివృద్ధికి ఎంతో పాటుపడ్డారు. వీరు క్విట్ ఇండియా ఉద్యమంలో కూడా పాల్గొన్నారు. వీరు మనం – మనదేశం, ఆంధ్రప్రదేశ్ పుస్తకాలను ప్రచురించారు.

వీరు 2002, జనవరి 25వ తేదీన మరణించారు. వీరి వయస్సు 74 సంవత్సరములు .

వీరి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, రెండు నిముషముల పాటు మౌనం పాటిద్దాం .

(సభ రెండు నిముషముల పాటు మౌనం పాటించినది.)

MADAM SPEAKER: Now Tea Break for ten (10) minutes.

(The House then adjourned for Tea Break at 10.18 a.m.)

(టీ విరామానంతరం సభ తిరిగి ఉ.10.27 ని.లకు సమావేశమైనది.)

( గౌరవ ఉపసభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

## సభాకార్యక్రమము

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి(మడకసిర): అధ్యక్షా, గతంలో జీరో అవర్‌లో మెన్షన్ చేసిన వాటి గురించి, స్పెషల్ మెన్షన్‌ల గురించి సంబంధిత మంత్రుల ద్వారా ఆయా సభ్యులకు సమాదానాలు పంపమని స్పీకర్‌గారు ఒకటికి నాలుగుసార్లు చెప్పడం జరిగింది. కాని ఇప్పటి వరకు చాలా మంది మంత్రులు సమాధానాలు పంపలేదు. రూల్ 74, రూల్ 304 క్రింద మేము గతంలో నోటీసులు ఇచ్చి చర్చకు రాని వాటికి సంబంధిత సభ్యులకు సమాధానాలు పంపమని స్పీకర్‌గారు ఆదేశాలు ఇచ్చినా, మా నోటీసులకు సమాధానాలు ఇంతవరకు రాలేదు. జీ రో అవర్‌కు, స్పెషల్ మెన్షన్స్‌కు, రూల్ 74, రూల్ 304లకు సమాధానాలు రాలేదు. ఆవిధంగా అయితే హౌస్‌కు శాంక్టిటీ ఉండదు కాబట్టి సమాధానాలు పంపవలసిందిగా మీ ద్వారా మంత్రులందరిని కోరుతున్నారు. ఆ విధంగా మీరు రూలింగ్ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

MR. DEPUTY SPEAKER : All papers deemed to have been laid on the Table of the House.

## సభాసమక్షంలో ఉంచిన పత్రములు

1. A copy of the Andhra Pradesh Municipalities (Amendment) Ordinance, 2002 (AP Ordinance No.1 of 2002), as required under Clause 2 (a) of Article 213 of the Constitution of India.

2. A copy of the Report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 15th February, 2002.

శ్రీ వై.రామకృష్ణుడు: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన దాని గురించి మొన్న జరిగిన బిఎసిలో చర్చకు వచ్చింది. జీరో అవర్‌లో గౌరవ సభ్యులు రెయిజ్ చేసిన ఇష్యూస్‌కు, హౌస్‌లో సమాధానం చెప్పడం లేదు. కాబట్టి వారం రోజులలో మంత్రులందరూ సమాధానం పంపాలని చెప్పడం జరిగింది. ట్రెడిషన్ కూడా ఉంది.

ఉ. 10.40

దానికి సంబంధించి తప్పకుండా స్పీకర్‌గారి ఆదేశాలు పాటించడం జరుగుతుంది. అదే విధంగా క్యాబినెట్ కొలీగ్స్‌కు కూడా చెప్పడం జరుగుతుంది. ఏదయినా ఎస్యూరెన్స్ విషయంలో కానీ ఏదయినా సమాచారం పంపవలసి ఉన్నా వెంటనే పంపమని మళ్లీ చెబుతాను. రూల్ 74, రూల్ 304 అంశాలకు సంబంధించి, హౌస్‌లో ఆన్సర్ చెయ్యలేకపోయిన వాటికి ఆన్సర్స్ అసెంబ్లీకి వస్తే, వాటిని సంబంధిత శాసన సభ్యులకు పంపాలని మేము కూడా స్పీకర్‌గారిని రిక్వెస్ట్ చేశాము. ఆ విధంగా ల్యాప్సెస్ ఉంటే తప్పకుండా రెక్టిఫై చేస్తాము.

Mr. Dy.Speaker: Now Call Attention.

## ప్రభుత్వ దృష్టికి తెచ్చిన అత్యవసర ప్రజాప్రాముఖ్యం గల విషయములు

## 1. కొత్త రేషన్ కార్డుల జారీకి సంబంధించి.

డా. కోడెల శివప్రసాద రావుః

అధ్యక్షా, ఎం.పి.హెచ్.ఎస్ డేటాలో తెలియచేసిన విధంగా మొత్తం 1,68,53,169 కుటుంబాలకు గాను ప్రస్తుత 1,67,57,250 కుటుంబ సరఫరా రేషను కార్డులు ఉన్నాయి. వీరిలో 1,13,60,090 మంది దారిద్ర్య రేఖకు దిగువన వుండగా 53,97,100 మంది దారిద్ర్య రేఖకు ఎగువన ఉన్నారు.

బియ్యం, కిరోసిన్ వంటి నిత్యావసర సరుకులు అసలైన కార్డు దార్లకు అందేటట్లు చూడడానికి వీలుగా, ఈ కార్డులను అదనంగా, కూపను విధానాన్ని ప్రవేశపెడుతూ 12.10.2000 తేదీ ఆహార, పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల (సిఎస్) శాఖ ఎంఎస్ నెం.84 జి.ఒలో ఉత్తర్వులు జారీ చేయడమైనది. ఈ విధానం క్రింద, దారిద్ర్య రేఖకు దిగువన వున్న కార్డు దారులందరికి, వారి అనుకూలాన్ని బట్టి, చౌక ధరల దుకాణాల నుండి సరకులను పొందడానికి వీలుగా, కూపన్లను జారీ చేయడం జరుగుతున్నది. ఈ విధానం సత్ఫలితాలనిచ్చింది.

ఈ విధానం క్రింద ప్రస్తుతం వున్న 1,13, 60,090 మంది దారిద్ర్య రేఖకు దిగువన వున్న తెల్ల కార్డులు 6,22,800 ఎఎవై కార్డులకు గాను 98,82,053 కూపన్లను ఇంత వరకూ జారీ చేయడమయింది. ఈ కూపను విధానాన్ని ఏ ఏ ఏవై కార్డులను ప్రవేశపెట్టుట ద్వారా ప్రతి కుటుంబానికి కిలో రు. 3 వంతున 25 కిలోల బియ్యాన్ని ఇవ్వడమవుతున్నది. ప్రజా పంపిణీ కోసం ఉద్దేశించిన బియ్యంలో నెలకు 15,569 మెట్రిక్ టన్నులు, 7098 కిలో లీటర్ల కోరోసిన్ ఆదా అవుతున్నది. దీని ఫలితంగా, ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ మొత్తాలు కూడా ఆదా అవుతున్నాయి.

అన్ని జిల్లాలలో కూపను పంపిణీ విధానం పూర్తి అయినందున దారిద్ర్య రేఖకు ఎగువన ఉన్న కుటుంబాలకు కొత్తగా పింక్ కార్డులను జారీ చేయడానికి 22-12-2001 ప్రభుత్వ మెమో నెం.4448 సి ఎస్ 1/2001-1 ద్వారా ఉత్తర్వులను జారీచేయడమైనది.

మల్టిపర్పస్ హౌస్ హోల్డ్ సర్వే డేటా పూర్తయిన పిదప, వాటిని లబ్దిదారులకు రిజిష్టర్లతో సరిచూచిన తరువాత అవసరమైన, అర్హత గల కుటుంబాలకు కొత్త కార్డులను జారీ చేసే విషయాన్ని పరిశీలించడం జరుగుతుంది.

శ్రీ టి. జీవన్ రెడ్డిః అధ్యక్షా,  ఇది దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నటువంటి లక్షలాది కుటుంబాలు, నిరుపేదలకు సంబంధించిన సమస్య. ఈ మధ్యనే రాష్ట్ర ప్రభుత్వం శాసన సభలో బడ్జెట్‌ను ప్రతిపాదించేందుకు ముందుగా బడ్జెట్ ముసాయిదాను విడుదల చేసి, ప్రజాభిప్రాయానికి అనుగుణంగా బడ్జెట్ అంచనాలను రూపొందించి శాసన సభలో ప్రవేశపెట్టడం జరుగుతుందనేది  తెలిసిందే. ప్రజాభిప్రాయానికి విలువ అంటే మన రాష్ట్రంలో నిర్వహించబడుతున్న జన్మభూమి సమావేశాల కంటే వేరే ప్రజాభిప్రాయం ఉంటుందని నేను అనుకోను. రాష్ట్రంలో ఇంతవరకూ నిర్వహించిన 16 విడతల జన్మభూమి కార్యక్రమాల సందర్భంగా ఏ ప్రాంతం కానీ, ఏ గ్రామం కానీ అధికంగా అందిన విజ్ఞప్తులలో నిరుపేదలయిన, దారిద్ర్య రేఖకు దిగువన గల దళితులు, బలహీన వర్గాల వారిలో అర్హత గల పేదవారికి వైట్ కార్డ్ లభింపచేయాలని విజ్ఞప్తులు వచ్చాయి. నిజంగా రాష్ట్రప్రభుత్వం ప్రజాభిప్రాయాన్ని గౌరవిస్తుంది అనే నమ్మకం కలిగించాలంటే, అర్హత గల పేద వారికి బియ్యం కార్డు ఇస్తే, నిజంగా ప్రజాభిప్రాయాన్ని గౌరవిస్తున్నారు అని మేము కూడా ఆనందిస్తాము. 1,13,60,090 వైట్ కార్డ్స్  ఉంటే కూపన్ విధానం ప్రవేశపెట్టడంవల్ల 15,560 మెట్రిక్ టన్నుల బియ్యం ఆదా అయినట్లు మంత్రిగారు ప్రకటించారు. 1994-95 బడ్జెట్ నుంచి చూస్తే 2001 వరకూ ప్రతి సంవత్సరం దాదాపు 800 కోట్ల పైన సబ్సిడీ బియ్యం పంపిణీ మీద ఖర్చు చేస్తున్నాము. గత సంవత్సరం 2001-02  ఆర్థిక సంవత్సరానికి రు. 600 కోట్లు మంజూరు పొందితే, ఖర్చు చేసింది కేవలం రు. 500 కోట్లు మాత్రమే. రు. 100 కోట్లు సబ్సిడీ బియ్యం మీద ఆదా అయితే దానిని కొత్త వైట్ రేషన్ కార్డ్స్ ఇవ్వడానికి వినియోగిస్తే, ఈ రాష్ట్రంలోని నిరుపేద కుటుంబాలను ఆదుకున్నవారం అవుతాము అనే భావనను వ్యక్తం చేస్తున్నాను. దళితుల, బలహీన వర్గాల వారి సంక్షేమానికి కట్టుబడి ఉంటుంది ఈ ప్రభుత్వం అని ప్రకటనలు ఇస్తున్న సందర్భంగా,16 విడతల జన్మభూమి  సందర్భంగా దారిద్ర్య రేఖకు ఎగువన గల ఉన్నత వర్గాల వారికి సంబంధించి పింక్ కార్డులను జారీ చేశారు. దారిద్ర్య రేఖకు దిగువన గల పేదలకు బియ్యం, ఇతర నిత్యావసర వస్తువులను తక్కువ ధరకు అమ్ముతామని చెప్పి, ఎన్నికల తరువాత రెండు రూపాయలకు కిలో బియ్యంను రు. 5.20 కు తెచ్చారు. బియ్యం ధర పెంపు సంగతి ఎట్లా ఉన్నా, కనీసం రేషన్ కార్డ్స్ అయినా ఇస్తే, సబ్సిడీ బియ్యం, కిరోసిన్‌తో పాటు ఏ ప్రభుత్వ హాస్పటల్‌లో అయినా వైద్యసహాయం పొందాలన్నా తెల్లకార్డు ఉంటేనే ఉచితంగా సహాయం పొందే అవకాశం ఉంటుంది. ఆపద్బంధు పథకం కానీ, హౌసింగ్ స్కీముకు కానీ ఏ సంక్షేమ కార్యక్రమానికయినా అర్హత తెలియచేసేది తెల్ల కార్డు.  ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలకు అనుగుణంగా 17,81,919 బోగస్ రేషన్ కార్డులు, వారి దృష్టిలో కూపన్స్ పొందని వారి కుటుంబాలు కనిపిస్తున్నాయి.  18 లక్షల కార్డులను  గత సంవత్సరం ఆమోదం పొందిన బడ్జెటుకు అనుగుణంగా క్రొత్తగా ఇచ్చే అవకాశం ఉంది. కనుక గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. ప్రజాభిప్రాయాన్ని గౌరవిద్దాము. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు గారు బాధ్యతలు చేపట్టిన తరువాత ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు అంటే  పేదల పట్ల ఈ ప్రభుత్వానికి ఎంత అభిమానం ఉందో తెలుస్తోంది. రాజకీయంగా భావించకుండా ప్రజాభిప్రాయాన్ని గౌరవిద్దాము అంటే 16 విడతల జన్మభూమి కార్యక్రమాల సందర్భంగా ఎకౌంట్ ఉంది. ఏ గ్రామంలో ఎన్ని విజ్ఞప్తులు వచ్చాయి రేషన్ కార్డ్స్ కోసం అనేది ప్రభుత్వం బాధ్యతగా గుర్తించాలి. పేద వర్గాలను ఆదుకోవాలని కోరుతున్నాను.

ఉ. 10.50

అధ్యక్షా, 1995-96 ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం బియ్యం జారీ ధర పెంచినప్పుడు సబ్సిడీ భారం రాష్ట్రప్రభుత్వంపై అదనంగా పడుతుంది కాబట్టి  క్రొత్తగా బియ్యం కూపన్లు జారీ చేయడం కష్ట సాధ్యం అని తలచడం జరిగింది. సబ్సిడి బియ్యం పంపిణీ  కొరకు గతంలో ప్రతి సంవత్సరం 8 కోట్ల రూపాయకన్నా మించి ఖర్చు పెట్టారు.  2000-2001 ఆర్థిక సంవత్సరం వరకు 600 కోట్ల రూపాయలు మంజూరు పొందినా కానీ ఖర్చు పెట్టినది కేవలం 500 కోట్ల రూపాయలు మాత్రమే. ప్రభుత్వ లెక్కల  ప్రకారం 100 కోట్ల రూపాయలు ఆదా అవుతుందని చెబుతున్నారు.  17 లక్షల 81 వేల 919 రేషన్ కార్డులు కలిగి వున్న వాళ్లు కూపన్లు పొందలేదని వారు అంటున్నారు. బోగస్  రేషన్ కార్డులను అరికట్టినా అభ్యంతరం లేదు.  ఇప్పుడు కూపన్లు జారీ చేయబడిన తరువాత  బోగస్ రేషన్ కార్డులు కలిగి  వున్నారనే సమస్య ఉత్పన్నం కాదు.  కాలయాపన చేయడం కొరకు ఈ బోగస్ రేషన్ కార్డులనే దాని వాడుకోవడం సమంజసం కాదు.  పింక్ కార్డులు జారీ చేయాలని ప్రభుత్వం నిర్ణయం

తీసుకున్నదో అది కేవలం ఉన్నత వర్గాల వారికి మాత్రమే సహాయపడుతుంది. దయచేసి దారిద్రరేఖకు దిగువన వున్న దళిత, బలహీన వర్గాలకు సంబంధించిన రేషన్ కార్డుల జారీ విషయం వెనువెంటనే నిర్ణయం తీసుకోవాలి. అర్హులైన పేద వాళ్లందరికి ఈ తెల్ల కార్డులు అందించాలని నేను సభ దృష్టికి తెస్తున్నాను.

డా. కోడెల శివప్రసాదరావు:- అధ్యక్షా, పేద వాళ్లకు ఇచ్చే సబ్సిడీ బియ్యం భారత దేశంలోనే ఆంధ్ర ప్రదేశ్‌లో మనం అత్యధికంగా ఖర్చు పెట్టి పేదకుటుంబాలను ఆదుకొంటున్న విషయం గౌరవ సభ్యులకు తెలియజేయాలని అనుకుంటున్నాను. మన రాష్ట్రంలో 1 కోటి 68 లక్షల 53 వేల 169 కుటుంబాలు వుంటే అందులో బి.పి.ఎల్. కానీ, ఎ.పి.ఎల్. కానీ కార్డుల రూపంలో లబ్ది పొందుతున్న కుటుంబాలు 1 కోటి 67 లక్షల 57 వేల 285. ఇందులో దారిద్ర రేఖకు దిగువన వున్న వాళ్లు 1 కోటి 13 లక్షల 6 వేల 90 మంది . అంటే 50 శాతం పైన బి.పి.ఎల్. పేరుతో లబ్ది పొందుతున్న సంగతి వారి దృష్టికి తెస్తున్నాను. లక్‌డావాలా కమీషన్ రిపోర్టు ప్రకారం భారత ప్రభుత్వం మన రాష్ట్రంలో గుర్తించిన లబ్దిదారులు కేవలం 40 లక్షలు మాత్రమే. మిగతా వాళ్లందరికి రాష్ట్ర ప్రభుత్వ సబ్సిడీతో ఇస్తున్నాము. సబ్సిడీ రూపంలో ఇస్తున్న డబ్బు తగ్గించారని గౌరవ సభ్యులు జీవన్‌రెడ్డి అన్నారు. తగ్గించలేదు. అనేక కారణాల వలన తగ్గింది. కూపన్ సిస్టం పెట్టినందువలన గ్రామ సభలలో ఇంతకు ముందు వున్న బినామీ కార్డులు కానీ, లేకపోతే దుకాణదారుల వద్ద వుండే అదనపు కార్డులు కానీ, లేకపోతే దారిద్ర రేఖకు పైన వున్న వారు, దారిద్ర రేఖకు క్రింద వున్న వారుగా ముద్ర పడిన వాళ్లందరు కూడా బైటకు వచ్చి చెప్పుకోడాకి బిడియపడి ఈ విధంగా కొన్ని కార్డులు తగ్గాయి.

రెండవది భారత ప్రభుత్వం ఇచ్చిన 'అంత్యోదయ అన్నదాన పథకం ' క్రింద వచ్చిన లబ్దిదారులు 6 లక్షల పై చిలుకు వున్నారు. అదే విధంగా 'అన్నపూర్ణ పథకం ' క్రింద వచ్చిన లబ్దిదాయలు 93 వేల మంది. వీటి వలన వచ్చిన ఆదాయం కొంత. అదే విధంగా భారత ప్రభుత్వం ఇచ్చే ఇష్యూ ప్రైస్ ఆఫ్ రైస్‌లో తగ్గిన రేటు వలన కొంత , సబ్సిడీ క్రింద కొంత తగ్గింది. సబ్సిడీ ఇవ్వలేక కాదు. సబ్సిడీ తగ్గించాలనే కోరిక కాదు. ఈ విధంగా సబ్సిడీ తగ్గింది తప్పితే వేరే కారణం కాదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అదే విధంగా జన్మ భూమి విషయం జీవన్‌రెడ్డిగారు చెప్పారు. ఒకటి నుంచి పదహారు విడతల జన్మభూమి కార్యక్రమంలో తెల్ల కార్డులు కావాలని మొత్తం 11 లక్షల 29 వేల 977 ధరఖాస్తులు వచ్చాయి. వీటిలో జెన్యూయన్‌గా వున్న 2 లక్షల 49 వేల 878 మందికి కార్డులు ఇవ్వడం జరిగింది. 7 లక్షల 70 వేల 632 ధరఖాస్తులు తొలగించడం జరిగింది. ఇప్పటికి కూడా 8 వేల 723 ధరఖాస్తులు పెండింగ్‌లో వున్నాయి. ఈ రోజున రాష్ట్ర ప్రభుత్వం మల్టీ పర్‌పస్ హౌస్ హోల్డ్ డేటా సర్వే చేస్తున్నది. అది పూర్తి అయినప్పుడు ఇందులో కూడా అవకాశం వున్నంత వరకు ఈ పెండిగ్ లిస్ట్‌లో నుంచి లబ్దిదారులను గుర్తించి ఇవ్వడం జరుగుతుంది. అంతేగాకుండా భారత ప్రభుత్వం ఇచ్చే 'అన్నపూర్ణ ' పథకం క్రింద లబ్దిదారులకు కానీ, లేకపోతే 'అంత్యోదయ అన్నదానం' పథకం క్రింద లబ్దిదారులకు కానీ ఇవ్వాలన, ఇంకా కొంత మందికి సహాయం చేయడానికి అవకాశం వుంటుందని భారత ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ప్రభుత్వం అంగీకరించడం జరిగింది. ఎంత మందికి వస్తుందో చూసి అవకాశం వున్నంత మేరకు ఇంకా పేద వాళ్లకు సహాయం చేస్తామని గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను. ఇది తప్పితే ఈ ప్రభుత్వం ఈ కార్యక్రమానిక నీరు కార్చే ప్రశ్న లేదు. నిజమైన లబ్దిదరులకు సహాయం చేయడం జరుగుతుందని స్పష్టంగా తెలియజేస్తున్నాను.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు ఈ కూపన్ల జారీ విధానాన్ని సమర్థవంతంగా అమలుచేయడంతో ఆదా చేయబడిన బియ్యం గురించి చెబుతున్నారు. అలాగే బోగస్ కార్డులను అరికట్టడం గురించి చెబుతున్నారు. చాలా సంతోషం. బోగస్ రేషన్ కార్డులను అరికట్టడానికి ఏ విధానాన్ని అవలంభించినా మేము సంతోషపడతాము. కూపన్ల విధానం పటిష్టంగా అమలు చేసిన తరువాత ఫర్‌దర్‌గా భోగస్ కార్డులు కలిగి వుండే అవకాశం లేదు. ఎందుకంటే కూపన్లు జారీ చేసేటప్పుడు మండల్ రెవిన్యూ అధికారులు స్వయంగా కుటుంబ సభ్యులు కార్యాలయానికి వెడితేనే కూపన్లు ఇవ్వడం జరిగింది. కాబట్టి బోగస్

రేషన్ కార్డుల నెపంతో అర్హులైన పేద వారికి తెల్ల రేషన్ కార్డుల జారీ నిలిపి వేయడం సమంజసం కాదు. మేము అర్హులైన పేద వారి గురించి మాట్లాడుతున్నాము. నిజంగా అర్హత లేని వారి గురించి చెప్పడం లేదు. నిజంగా అనర్హత కలిగిన వాళ్లు సబ్సిడీ బియ్యం లబ్ధి పొందుతూ వుంటే వాళ్ల పైన చర్య తీసుకోండి. అంతే కానీ ఆ నెపం పెట్టి అర్హులైన పేద వారి పొట్ట కొట్టడం సమంజసం కాదు. ఏ విధంగా అయినా కానీ ఈ రాష్ట్ర ప్రభుత్వానికి సబ్సిడీ బియ్యం పైన ఖర్చు పెట్టే 100 కోట్ల రూపాయలు బడ్జెట్‌లో ఆదా అవుతున్నది. అది ఈ ప్రభుత్వ సమర్థత కారణమే కానియ్యండి.ఆ వంద కోట్ల రూపాయలు పేద వర్గాల కొరకు ఖర్చు పెట్టే బడ్జెట్ అంచనా వున్నదో దానిని ఆ పేద వారికే ఖర్చు చేయండి. ఈ వంద కోట్ల రూపాయలను ఇతరత్రా మరలించాలని తలంచడం చూస్తే ప్రభుత్వం దళితుల మీద, బలహీన వర్గాల మీద ఎంత పక్షపాత వైఖరి వుందో అర్థం అవుతోంది. 2001 సంవత్సరం, డిసెంబరులో పింక్ కార్డులు జారీ చేయడం కోసం ప్రభుత్వం విధాన నిర్ణయం తీసుకుని వాటిని జారీ చేస్తామని చెప్పడం జరిగింది. పింక్ కార్డులు జారీ చేయడంలో చూపించే శ్రద్ధ తెల్ల కార్డులు జారీ చేయడంలో చూపించకపోవడంతో పేద వర్గాలపై పక్షపాతం చూపించడం అవుతుంది. నేను ఎన్ని లక్షలని చెప్పడం లేదు . మా అంచనా ప్రకారం దాదాపు ఇరవై లక్షల పేద కుటుంబాలు ఈవేళ జన్మభూమి కార్యక్రమంలో రేషన్ కార్డులు కావాలని దరఖాస్తు చేసుకున్న వారున్నారు. మీ లెక్కల ప్రకారం ఏవైనా వేరే చూపెడితే వెరిఫై చేయండి. వెరిఫై చేసి అర్హులైన పేద వారికి తెల్ల రేషన్ కార్డులు అందించాలి. పేద వర్గాల వారి పొట్టలు కొట్టాలని ఈ ప్రభుత్వం చూస్తే, పేద వర్గాల వారు చూస్తూ ఊర్కోరు.

ఉ.11. 00

శ్రీ డి.యస్. రెడ్యానాయక్(డోర్నకల్): అధ్యక్షా, ప్రభుత్వం బోగస్ కార్డులను ఏరివేయాలనే పేరుతో, వాటి స్థానంలో కూపన్ సిస్టం ప్రవేశపెట్టింది. ఇందులో కూడా చాలా అవకతవకలు జరిగాయి. కూపన్స్ యిచ్చే సమయంలో వైట్ కార్డ్ హోల్డర్స్‌ను మండల్ హెడ్‌క్వార్టర్స్‌కు రమ్మన్నారు. గ్రామీణులు అక్కడకు వెళ్లినతరువాత , కంప్యూటర్‌లో వారి పేర్లు లేవనో, డబుల్ కార్డ్స్ వున్నాయనో, యింకా యితర కారణాలతో ప్రతి గ్రామంలో 40, 50 మంది వైట్ కార్డ్ హోల్డర్స్‌కు కూపన్స్ యివ్వకుండా రిఫ్యూజ్ చేయడం జరిగింది. కంప్యూటర్‌లో పొరబాటున వేరే పేరుపడినా, డబుల్ నంబర్ పొరబాటున పడినా, అది లబ్ధిదారుడి తప్పు కాదు. ప్రతి గ్రామంలో 50, 60 కుటుంబాలవారికి కూపన్స్ యివ్వకుండా వుండడం జరిగింది. ప్రతి మండలంలో 1000 నుండి 1500 మంది తెల్లకార్డులు గలవారికి కూపన్స్ యివ్వలేదు. వాటి స్థానంలో కూపన్స్ యిస్యూ చేస్తారా, లేదా? ఈ విషయాలను జిల్లా కలెక్టర్ దృష్టికి, యంఆర్‌వో దృష్టికి కూడా తీసుకురావడం జరిగింది. కంప్యూటర్‌లో కార్డు నంబర్ లేకపోతే అది లబ్ధిదారుని తప్పు కాదు. కార్డులను ప్రభుత్వమే యిస్యూ చేసింది కదా. తరువాత కార్డులు యిస్యూ చేసిన వారికి కూపన్స్ యివ్వడం లేదు, బియ్యం యివ్వడం లేదు. తెల్లకార్డ్ హోల్డర్స్‌కి, కూపన్స్ యిస్యూ చేయని వారికి కూపన్స్ యిస్యూ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ గద్దె బాబూరావు: అధ్యక్షా, పేద, బడుగు, బలహీన వర్గాల వారికి సంబంధించి బిపియల్ సర్వే చేయడం జరిగింది. అందులో ఎంతమంది అర్హులైన కుటుంబాల వారు తేలారు? వారు యిప్పుడిస్తున్న వైట్ కార్డ్ హోల్డర్స్ కంటే ఎక్కువా, తక్కువా? పేద, బడుగు, బలహీనవర్గాల వారికి సబ్సిడీ రేటుకు బియ్యం ఏదయితే యిస్తున్నామో, ఆ ప్రకారం యితర రాష్ట్రాలలో యిస్తున్నారా? ఈ రాష్ట్రంలో వున్నన్ని తెల్ల కార్డులు వున్నాయా? ఇంకా ఎక్కువ వున్నాయా లేక తక్కువ వున్నాయా? ఈ రాష్ట్రంలో కంటే ఎక్కువ యిస్తున్నారా? తక్కువ యిస్తున్నారా లేక సమానంగా యిస్తున్నారా? అసలు యివ్వడం లేదా? దయచేసి మంత్రిగారిని సమాధానం యివ్వవలసిందిగా కోరుతున్నాను.

డా. కోడెల శివప్రసాదరావు: అధ్యక్షా, భారత ప్రభుత్వ లెక్కల ప్రకారం మనకు బిపియల్ కుటుంబాల సంఖ్య సుమారు 22 శాతం వరకు వుంది. మన రాష్ట్ర లెక్కల ప్రకారం ఆ జనాభా 25. 68 శాతం వుంది. మన రాష్ట్ర జనాభా 7 కోట్ల 57 లక్షల 27 వేల 549 మంది. ఈరోజు బిపియల్ కార్డ్స్ కోటి కుటుంబాల పైచిలుకు వారికి అందిస్తున్నాము. అంటే సుమారు 50 శాతం పై చిలుకు కుటుంబాలకు మనం యిస్తున్నాము. సబ్సిడీ బియ్యం కానీయండి, నిత్యావసర సరుకులు కానీయండి మనం వీరికి

అందిస్తున్నాము. ఇప్పటికే అర్హులైన వారికంటే ఎక్కువ మంది లబ్ది పొందుతున్నారు. ఆపేరుతో కార్డులను తీసివేయడం యిష్టంలేక ప్రభుత్వం సబ్సిడీని భరిస్తోంది. లబ్దిదారుడు నేరుగా ప్రయోజనం పొందుతే ఫరవాలేదు. ఒక్కొక్కరికి రెండు కార్డులు వుండడం, చౌకధరల దుకాణదారుడి దగ్గర కొన్ని కార్డులు వుండడం, ఈ రకంగా వున్నప్పుడు అటువంటి వారికి యిస్తే ప్రభుత్వ ధనం దుర్వినియోగం అవుతుంది. అందుకనే గ్రామ సభల్లో అటువంటి వాటిని ప్రజల ముందు పెట్టినప్పుడు, అనర్హమైన కార్డులను, అంటే ఒకరు రెండు కార్డులను కలిగి వుండడం, రేషన్ డీలర్ దగ్గర కార్డులు వుండడం మొదలైనవాటిని తొలగించగా, ఆసంఖ్య 7 లక్షలు అని తేలింది. మొదటి విడత జన్మభూమి నుండి 16వ విడత జన్మభూమి వరకు వచ్చిన అప్లికేషన్స్‌కు సంబంధించి , రెండు లక్షలకు పైన వైట్ కార్డ్స్ యిస్యూ చేయడం జరిగింది. పింక్ కార్డులకు సంబంధించి ఎపియల్ రైస్ తీసుకున్నా లబ్దిదారుడికి ఆర్థికంగా లాభం చేకూరుతుంది. పింక్ కార్డ్స్ యిస్తామని జీవో యిస్యూ చేశాము. కానీ వైట్ కార్డ్స్ యివ్వవద్దని ఎక్కడా చెప్పలేదు. ఇకముందు చెప్పబోము కూడా. మల్టీపర్పస్ హౌస్‌హోల్డ్ డాటా సర్వే జరుగుతోంది. సర్వే పూర్తి కాగానే వైట్ కార్డ్స్ యివ్వడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందని తమ ద్వారా గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ టి. జీవన్‌రెడ్డి: అధ్యక్షా, గౌరవ మంత్రిగారు ప్రభుత్వంలో వున్నారు. కూపన్ విధానం ప్రవేశపెట్టిన తరువాత ఆయా కుటుంబాలను ప్రత్యక్షంగా పర్యవేక్షించిన తరువాతనే సంబంధిత అధికారులు కూపన్స్ జారీ చేస్తున్నారు. కూపన్ సిస్టం ప్రవేశపెట్టిన తరువాత 17 లక్షల కుటుంబాలకు సంబంధించిన కార్డులను బోగస్ కార్డులుగా పరిగణించి ఎలిమినేట్ చేసినట్లుగా చెప్పినారు. కేంద్రప్రభుత్వ లెక్కలు, రాష్ట్ర ప్రభుత్వ లెక్కలు చెప్పి, ఇంత ఎక్కువమంది లబ్దిపొందుతున్నారని చెబుతున్నారు. దారిద్ర్య రేఖకు ఎగువన వున్నవారు బోగస్ రేషన్ కార్డుల ద్వారా లబ్దిపొందుతూ వుంటే, అటువంటి వారిపై చర్య తీసుకోండి. మాకు అభ్యంతరం లేదు. ఆ నెపంతో అర్హులైన పేదవారికి తెల్ల రేషన్ కార్డులను జారీ చేయకపోవడం అనేది సరియగు విధానం కాదు. పింక్ కార్డులను జారీ చేస్తామని చెబుతున్నారు. ఇదేమి జవాబు? పింక్ కార్డులను జారీచేయడానికి ప్రభుత్వం నుండి ఉత్తర్వు వచ్చినట్లు చెబుతున్నారు. ఎందుకు ఆ విధంగా ఉత్తర్వు యివ్వవలసి వచ్చింది? Definitely, there is a ban. Definitely, I can say that this Government is not issuing new white ration cards to the eligible persons for the last five years. మీ లెక్కల ప్రకారం రెండు లక్షల మందికి తెల్ల కార్డులు కావలసి వుంటాయని చెప్పారు. 20 లక్షల రేషన్ కార్డులు కావాలని ప్రతి జన్మభూమి సభలో ప్రజలు చెబుతున్నారు. జన్మభూమికి వస్తున్నవారు పెన్షన్ లబ్దిదారులు, కొత్త రేషన్ కార్డులు కావాలని అడిగేవారు, వారు తప్ప వేరేవారు కనబడరు. ప్రజాభిప్రాయానికి అనుగుణంగా యిస్తున్నామని చెబుతున్నారు. ఇంతకంటే ప్రజాభిప్రాయం ఏమి వుంది? ప్రజాభిప్రాయాన్ని గౌరవించి, జన్మభూమి సమావేశాలు ప్రాతిపదికగా, ప్రజాభిప్రాయానికి అనుగుణంగా నిర్ణయం తీసుకొని రేషన్ కార్డులను జారీ చేయవలసిందిగా కోరుతున్నాను. అందువల్ల రు. 100 కోట్లకంటే ఎక్కువ కాదు. మీరు ప్రచారానికి చేసే ఖర్చులో యిది 20 శాతం కూడా కాదు.

డా. కోడెల శివప్రసాదరావు: పేదవారికి కార్డుల ద్వారా నిత్యావసర వస్తువులు సబ్సిడీకి యిచ్చే రాష్ట్రం మన రాష్ట్రం కాకుండా వేరే ఏదయినా వుందా? ఇంతవరకు లేదు. బహుశా భవిష్యత్తులో కూడా వుండకపోవచ్చు. అంతేకాకుండా మండల స్థాయిలో యంఆర్‌వోలు, రెవిన్యూ యిన్‌స్పెక్టర్స్ కార్డ్సు విషయం పర్యవేక్షిస్తున్నారు అని అన్నారు. గ్రామస్థాయిలో , గ్రామసభల్లో కూపన్స్ యిచ్చే సిస్టం ప్రవేశపెట్టాము. కార్డ్స్ వెరిఫికేషన్ మండలస్థాయిలో జరగలేదు. డిసెంట్రలైజ్ చేసి, బోగస్ కార్డులు వుంటే వాటిని తీసివేశాము. 113 లక్షల కార్డులలో 106 లక్షల కార్డులు యిచ్చి, 7 లక్షల కార్డులకోసం వెనుకడుగు వేయవలసిన అవసరం లేదు. దుర్వినియోగం కాకూడదనే తప్ప, ఇది పెద్ద మొత్తం ఏమీ కాదు. ప్రజల ప్రయోజనాలను దృష్టిలో వుంచుకొని ఈ రకంగా చేయడం జరిగింది. 2002 సంవత్సరం జూన్ నాటికి మల్టీ పర్పస్ డాటా సర్వే పూర్తవుతుంది. ఆనాటికి నిజమైన లబ్దిదారులు పెండింగ్‌లో వుంటే, ఒక లక్షా ఎనిమిది వేల మందికి తప్పకుండా, ఎలిజిబుల్ అవుతే ఇవ్వడం జరుగుతుంది. This Government is pro-poor. పేదవారికి లబ్ది చేకూర్చడానికి ఈ ప్రభుత్వం వెనుకాడదని మనవి చేస్తున్నాను.

డా. వై.యస్. రాజశేఖరరెడ్డి(పులివెందుల): అధ్యక్షా, మా సభ్యులు జీవన్‌రెడ్డిగారు, రెడ్యానాయక్ గారు అడుగుతున్నది ఒకటే సమస్య గురించి. గడచిన ఐదారు సంవత్సరాలుగా మీరు మాకు తెలిసినంతవరకు - మేము కూడా ప్రజా జీవితంలో వున్నాము - ఒక్క గ్రామంలో , ఒక్క మండలంలో ఒక్క కొత్త బిపియల్ రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదు. రెండు లక్షల కార్డులు మంజూరు చేసినట్లుగా చెబుతున్నారు కానీ ఎక్కడా కనపడడం లేదు. 20 లక్షల కార్డులు కావాలని హరిజన, గిరిజన, బలహీన, బడుగు వర్గాలకు చెందిన వారు అడుగుతున్నారు. తాము అర్హులైనందున, తమకు కార్డులు యివ్వవలసిందిగా వారు అడుగుతున్నారు. వాటి కోసం వారు జన్మభూమి సభలకు కూడా వస్తున్నప్పటికీ పట్టించుకోకపోవడం అన్యాయం . ఎపియల్ వారికి సంబంధించి రేషన్ కార్డులు శాంక్షన్ చేయవలసిందిగా జీవో యిచ్చినట్లుగా చెబుతున్నారు. అదే విధానం బిపియల్ వారికి ఎందుకు అవలంబించరు అని అడుగుతున్నాము. ఈ గవర్నమెంట్‌కు నిజంగా చిత్తశుద్ధి వుంటే, పేద వర్గాలపైన ప్రేమ వుంటే , కార్డులు కావాలని అడుగుతున్న అప్లికెంట్స్‌లో అర్హులకు తెల్ల కార్డులు యివ్వవలసిందిగా అడుగుతున్నాము. అనర్హులకు యివ్వండని చెప్పడం లేదు. ఇంకా ఆరు నెలలకు రిజిస్టర్స్ చెక్ చేస్తామని, మరొకటని చెప్పడం కాదు. అర్హులైన అప్లికెంట్స్ ఎందరు వున్నారు? ఇప్పటికైనా ఒక కాలపరిమితి విధించండి. రెండు, మూడు వారాల లోపల ఖచ్చితంగా అర్హులైన పేదవారికి తెల్ల రేషన్ కార్డులు యిస్తామని ఈ ప్రభుత్వం హౌస్‌కు వాగ్దానం చేయాలి.

ఉ. 11.10

డా.కోడెల శివప్రసాదరావు: అధ్యక్షా, గౌరవ రాజశేఖర్‌రెడ్డిగారు చెపుతున్నది అదే, నేను చెపుతున్నది అదే. ఏమిటంటే, అర్హులైన లబ్దిదారులకు వైట్ కార్డులు ఇస్తారా అని. 1983 నుండి 2001-02 వరకు చూసినట్లయితే, కార్డులు పెంచుకొంటూ వచ్చాం . అత్యధిక సంఖ్యలో కార్డులు ఇస్తున్నాం . 2001-02 సంవత్సరం వరకు చూసినట్లయితే, 1, 13,60,090 మందికి కార్డులివ్వడం జరిగింది. అనర్హులైన వారు ఎవరైనా ఉంటే బయటకు రండి, లేదా రెండు, మూడు కార్డులున్నవారు ఉన్నట్లయితే బయటకు రండి అని గ్రామసభల్లో మూడుసార్లు అవకాశం ఇవ్వడం జరిగింది. ఎందుకంటే నిజమైన లబ్దిదారులకు సహాయం చేయాలనే ఉద్దేశ్యంతోనే. ఆ విధంగా ఆరు లక్షల కార్డుల వరకు తగ్గించడమయింది. అంతేకాకుండా, సర్వే జూన్ నెలకల్లా పూర్తి అయిపోతుంది. సర్వే పూర్తి అయిన తరువాత పెండింగ్ లిస్ట్‌లో ఉన్న వాటికి తప్పకుండా కార్డులిచ్చే విషయం ప్రభుత్వం పరిశీలనలో ఉందని మనవి చేస్తున్నాను. ఇంతకంటె క్లారిఫికేషన్ ఏమి కావాలి అధ్యక్షా.

డా. వై. ఎస్.రాజశేఖర్‌రెడ్డి :- అధ్యక్షా, ప్రొటెస్ట్ . ఈ కాలింగ్ అటెన్షన్ మీద దాదాపు 45 నిమిషాల నుండి చర్చ జరుగుతున్నప్పటికీ, ప్రభుత్వం మటుకు ఉన్న వాళ్లకు కార్డులు తీసే కార్యక్రమం తప్ప, అర్హులైన వారికి ఇవ్వకపోగా, మరో నాలుగైదు నెలల్లో ఇచ్చే ఆలోచన చేస్తామని చెపుతున్నది. ప్రభుత్వం యొక్క యాటిట్యూడ్‌కి, ప్రభుత్వం యొక్క బాధ్యతారహితమైన ప్రకటనకు, చర్యలకు, కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ తరపున మేము ప్రొటెస్టు చేస్తున్నాం .

డా.కోడెల శివప్రసాదరావు :- అధ్యక్షా, ఒక మనవి . ఇంతకు ముందే చెప్పాను. 1996-99 సంవత్సరాలు కనుక చేస్తే జన్మభూమి కార్యక్రమం క్రింద ప్రజలు ముందుకు వచ్చి దరఖాస్తు చేసుకోగా, 2 లక్షల 49 వేల 870 మందికి కొత్తగా వైట్ కార్డులివ్వడం జరిగింది ఇన్‌ఎలిజిబుల్ క్రింద పెండింగ్‌లో పెట్టిన దరఖాస్తులను కూడ సర్వే పూర్తయిన తరువాత పరిశీలిస్తామని చెపుతున్నాను. అంతేకాకుండా, భారత ప్రభుత్వం ద్వారా అన్నపూర్ణ వంటి వివిధ పథకాల క్రింద వచ్చే బియ్యాన్ని కూడ పేద వాళ్లకు ఇవ్వడం జరుగుతుంది.

డా. వై. ఎస్.రాజశేఖర్‌రెడ్డి :- అధ్యక్షా, ఇదేమి పద్ధతి ? ప్రొటెస్టు చేసిన తరువాత మంత్రిగారి రిప్లయ్ ఏమిటి?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- మంత్రిగారు ఇవ్వవచ్చు.

డా.వై. ఎస్. రాజశేఖర్‌రెడ్డి :- అధ్యక్షా, పార్లమెంటరీ ప్రాక్టీస్‌లో ఎక్కడా లేని విధంగా ఈ హౌజ్ నడుస్తున్నది. ప్రొటెస్టు చెప్పిన తరువాత జవాబు చెప్పించడం మీకు న్యాయమా? ఏ మాత్రం కాదు. దయచేసి మీరు రికార్డులను చూడండి. అంతకు ముందు చెప్పిన జవాబునే చెప్పారు. అంతకు ముందు చెప్పిన జవాబులో కంటె ఏ ఒక్క మాట కూడ ఎక్కువ మాట్లాడలేదు. మా సభ్యులు అడిగిన దానికి ఈ ప్రభుత్వం స్పందించడం లేదు. ఈ ప్రభుత్వ చర్యకు నిరశనగా మేము ప్రొటెస్టు తెలుపుతున్నామని చెప్పాను. అయినా, దాని తరువాత కూడ మీరు జవాబు చెప్పించడం పార్లమెంటరీ ప్రాక్టీస్‌లో ఎక్కడా లేదు. దయచేసి చూడండి.

## 2. విజయనగరం జిల్లా సహకార బ్యాంకులో వ్యవసాయ రంగం విషయంలో పరపతికి సంబంధించి

శ్రీ చిక్కాల రామచంద్రరావు :- బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టంలోని 11వ విభాగాన్ని అమలుపరచినందున ఆర్థిక పరిస్థితి బాగా దెబ్బతిన్న ఫలితంగా జిల్లా సహకారం కేంద్ర బ్యాంకు ఇబ్బందులకు గురి అయింది. ఫలితంగా విజయనగరంలోని జిల్లా సహకారం కేంద్ర బ్యాంకు నుండి లభించే పరపతి బాగా తగ్గింది. దీని మూలంగా నాబార్డు నుండి రీ-ఫైనాన్స్ అందడం లేదు. జిల్లా సహకారం కేంద్ర బ్యాంకుకు పరపతి సహాయాన్ని అందచేయడానికి ఆప్కాబ్ తమ స్వంత నిధుల నుండి ఈ క్రింది విధంగా పరపతి పరిమితిని మంజూరు చేస్తుంది.

2000-2001 లో ఆప్కాబ్ మంజూరు చేసిన పరపతి :- స్వల్ప కాలిక -- రూ 3605 లక్షల రూ.లు, 2001-02 లో 3637.33 లక్షల రూ.లు, దీర్ఘకాలిక క్రింద 2000-01 లో 117 లక్షల రూ.లు 2001-02లో 150 లక్షల రూ.లు మంజూరు చేయడమయింది.

అంతేకాకుండా, స్వయం కృషి పథకం క్రింద ఒక ప్రత్యేక పరపతి పరిమితిగా విజయనగరం జిల్లా సహకార కేంద్ర బ్యాంకుకు రూ. 300 లక్షలను సమకూర్చడమయింది.

ఋణాలను సక్రమంగా వసూలు చేయకపోవడం, సిబ్బందిపై అధిక వ్యయం వల్ల జిల్లా సహకార కేంద్ర బ్యాంకుకు నష్టాలు వస్తున్నాయి.

బ్యాంకు తన పనితీరును, ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచుకోవడానికి కార్యాచరణ ప్రణాళికను రూపొందించింది. దీనిని నిశితంగా పర్యవేక్షించడం జరుగుతున్నది.

శ్రీ ఆర్.పి. భాంజ్‌దేవ్(సాలూరు):-అధ్యక్షా, నూటికి 70 శాతం పై చిలుకు వర్షపాతంపై ఆధారపడి వ్యవసాయం చేసుకుంటున్న సన్నకారు, చిన్నకారు రైతులు విజయనగరం జిల్లాలో గత మూడు సంవత్సరాలుగా వర్షాలు లేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఋణాలిచ్చి ఆదుకొంటామని విజయనగరం డిసిసిబి గత కొన్నేళ్లు నుండి అప్పులు ఇస్తున్న మాట వాస్తవమేనా? అయినచో, ఎంత మందికి ఇచ్చారు? నష్టాల ర్యాంకులో ఈ బ్యాంకు ఏ స్థాయిలో ఉంది? సన్నకారు, చిన్నకారు రైతులను ఆదుకొనేందుకు గాను ఈ బ్యాంకుకు నాబార్డు నుండి కాని, ఆప్కాబ్ నుండి కాని ఏదైన రీ-ఫైనాన్స్ సౌకర్యం కల్పించి,

ఈ రైతుల్ని ఆదుకోవడానికి ఏమైన ఆలోచన ప్రభుత్వానికి ఉందా? వీటిపైన తగు సమాధానం చెప్పవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ చిక్కాల రామచంద్రరావు :- అధ్యక్షా, విజయనగరం డిసిసిబి 34 కోట్ల 48 లక్షల రూ.ల నష్టాల్లో ఉంది. ఇది రాష్ట్రంలో నాలుగవ స్థానంలో ఉంది వసూలు శాతం వచ్చి 16.72 రికవరీ బాగా లేనందు వల్ల గత 15 సంవత్సరాల నుండి బాగా నష్టాలు వస్తున్నాయి. లోన్ అవుట్‌స్టాడింగ్ వచ్చి 94 కోట్ల రూ.లు ఉంటే, అందులో ఓవర్ డ్యూస్ వచ్చి 50 కోట్ల 34 లక్షల రూ.లు . మ్యాగ్జిమమ్ 50 పర్సెంట్ దాటిపోయింది. డిపాజిట్లు కూడ చాల తక్కువుగా ఉన్నాయి. ఈ బ్యాంకు డిపాజిట్లు కేవలం 50 కోట్ల రూ.లు మాత్రమే. అంతేకాకుండా సిబ్బందికి ఇచ్చే జీతభత్యాలు ఎక్కువ అవడం, 'ప్యాక్స్ ' స్థాయిలో ఇంబ్యాలన్స్ 13 కోట్ల రూ.లు 18 లక్షలు. ఎన్‌పిఏ బాగా పెరిగింది. 40 శాతం వరకు ఉంది. అయితే ఈ బ్యాంక్ సెక్షన్ 11 క్రిందకు రావడం వల్ల నాబార్డు, నుండి రీ-ఫైనాన్స్ రావడం లేదు. అందుకోసమని, ఆప్కాబ్ నుండి షార్ట్‌టర్మ్ లోన్ క్రింద ఈ బ్యాంక్‌కు 36 కోట్ల రూ.లు ఇవ్వడం జరిగింది. అగ్రికల్చరల్ లోన్స్ క్రింద 150 లక్షల రూ.లు ఇవ్వడం జరిగింది. నాబార్డు నుండి రీ-ఫైనాన్స్ రాకపోయినా ఈ బ్యాంక్‌ను ఆదుకొంటాం . దాని కొరకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలనుకొంటున్నాం . వసూలు శాతం పెంచాలని, లీగల్ యాక్షన్ క్రింద ఉన్న వాటిని ఏ విధంగా పరిష్కరించాలి, ఎస్టాబ్లిష్‌మెంట్ ఛార్జీలను ఏ విధంగా తగ్గించాలని ఆలోచించి, అందుకు తగిన చర్యలు తీసుకోబోతున్నాం . వడ్డీ శాతాన్ని తగ్గించడానికి కూడ చర్యలు తీసుకున్నాం . లేటెస్ట్ అమెండ్‌మెంట్ ప్రకారం, వర్కింగ్ క్యాపిటల్ లో రెండు శాతం లేదా, లాభాల్లో 30 శాతం , ఏది తక్కువ ఉంటే, దానిని తీసుకోవాలని, దానికి లోబడే సిబ్బంది జీతభత్యాల క్రింద ఖర్చు పెట్టాలని ఆదేశించడం జరిగింది. రికవరీ శాతాన్ని పెంచి, నష్టాలు లేకుండా చూడటానికి అన్ని చర్యలు తీసుకుంటున్నాం .

## 304వ నిబంధన క్రింద ప్రస్థావించబడిన అంశములు

## 1. రాష్ట్రంలోని దేవాలయాలను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దడం గురించి

శ్రీ కాగితం వెంకట్రావ్ (మల్లేశ్వరం):- మన సాంప్రదాయం ప్రకారం కానివ్వండి, క్రైస్తవుల, ముస్లింల సాంప్రదాయం ప్రకారం కానివ్వండి చాల మంది చాలా చాల ప్రాంతాల్లో వారి వారి దేవాలయాల్లో పూజలు చేసుకోవడం గాని, ప్రార్థనలు చేసుకోవడం కాని జరుగుతుంది. అటువంటి ప్రాంతాలు మన రాష్ట్రంలో చాల ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.
ఉ. 11.20

టూరిజం శాఖ కొన్ని దేవాలయాలను మాత్రమే ఐడెంటిఫై చేసి టూరిజం కింద డెవలప్ చేయడానికి ఒక నోట్‌లో తెలియజేయడం జరిగింది. నేను టూరిజం మంత్రి శ్రీనివాస్ యాదవ్ గారిని కోరేది, ఈనాడు ప్రధానమైన దేవాలయం కలియుగ దైవం వెంకటేశ్వరస్వామి వారికి తిరుపతిలో ఉంది. వారి భక్తుడు, వాగ్గేయకారుడు తాళ్లపాక అన్నమాచార్యులు. చాలా పురాతనమైన ఈ తాళ్లపాక అన్నమాచార్యులు ప్రాజెక్టును ఏర్పాటు చేసినప్పటికీ దానిని ఇంకా డెవలప్ చేయాల్సిన పరిస్థితి ఉంది. ఆ ప్రాంతాన్ని టూరిజం స్పాట్‌గా గుర్తించాలి. వెంకటేశ్వరస్వామిని కీర్తిస్తూ 32 వేల కీర్తనలు రాసి, ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి గాంచి, చరిత్ర సృష్టించిన మహానుభావుడు అన్నమయ్య. వారి ప్రాంతాన్ని టూరిజం స్పాట్‌గా గుర్తించాలని మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

అదే విధంగా కృష్ణా జిల్లాలో తాళ్లపాలెం, మంగెనపూడి బీచ్ ప్రాంతంలో ఉత్సవాలు జరిపారు. కనకదుర్గమ్మ సమక్షంలో చేశారు. అవనిగడ్డలో చేశారు. ఇంకా మచిలీపట్నం, చిలకలపూడి పాండురంగ స్వామి దేవాలయం ఎంతో పురాతనమైనది. అక్కడ మొన్న జరిగిన కార్యక్రమాల వల్ల ఆ టెంపుల్‌ని కూడా ఇన్‌క్లూడ్ చేసి డెవలప్ చేయడానికి అవకాశం ఉంది. పండరీపురం

తర్వాత పాండురంగస్వామి ఇక్కడే ఉన్నారు. దీనిని కూడా టూరిజం స్పాట్‌గా డెవలప్ చేయాలి. మంగినపూడి తాళ్లపాలెంలో భక్తులకు కావలసిన ఇమీడియెట్ ఫెసిలిటీస్ కల్పించాలని కోరుతున్నాను.

అలాగే గుంటూరు జిల్లాలో కోటప్ప స్వామికి పూజా కార్యక్రమాలు నిర్వహించడానికి వేలాది భక్తులు వస్తారు. దానిని కూడా టూరిజం స్పాట్‌గా చేపడితే బాగుంటుందని మంత్రి గారిని కోరుతున్నాను.

పాలకుర్తి సోమేశ్వరస్వామి దేవాలయానికి చాలామంది భక్తులు వస్తూ వుంటారు. మనం లక్షలాది రూపాయలు వెచ్చించి టూరిజాన్ని డెవలప్ చేస్తున్నాం. అక్కడకు వెళ్లే భక్తులు ఏ ప్రాంతం వారైనా కుల మతాలకు అతీతంగా ఆదర్శవంతంగా వెడుతూ వుంటారు కనుక దానిని కూడా టూరిజం స్పాట్‌గా తీర్చిదిద్ది వారికి అన్ని సదుపాయాలు కల్పించాలని మంత్రి గారిని, ప్రభుత్వాన్ని కోరుతున్నాను. తప్పనిసరిగా ఇంకా ఏమేమి దేవాలయాలు, ప్రాంతాలు ఉన్నాయోఐడెంటిఫై చేసి, కుల మతాలకు అతీతంగా భక్తులందరికీ సౌకర్యాలు కల్పించి, ఆ ప్రాజెక్టులను చేపట్టాలని, టూరిజం డెవలప్ చేసే దాతలకు ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ :- అధ్యక్షా, ఈ టూరిజంను టెంపుల్స్‌ను లింకప్ చేస్తే మనం రాష్ట్రాభివృద్ధిని సాధించడానికి చాలా అవకాశాలున్నాయి. మన తిరుమల తిరుపతి దేవస్థానాన్ని చూస్తే అక్కడకు సుమారు కోటీ యాభై లక్షల మంది యాత్రీకులు వస్తున్నారు. దీని వల్ల ఒక పక్క ఆధ్యాత్మికత, ఆనందం తో బాటు మరోపక్క ఎంప్లాయిమెంటు ఆపర్ట్యూనిటీస్ కూడా డెవలప్ అవుతున్నాయి. ఈ టూరిజంను, టెంపుల్సును లింకప్ చేయడం వల్ల మల్టీ ఫేరియస్ ఎఫెక్టుతో అభివృద్ధికి అవకాశం ఉంటుంది. ఒకసారి చిత్తూరు జిల్లా ఎకానమీని చూస్తే మనకనిపిస్తుంది, చిత్తూరు జిల్లా ఈ నాడు బాగాఅభివృద్ధి చెందింది. దీనికి తిరుమల తిరుపతి దేవాలయాన్ని ఒక ముఖ్యమైన అంశంగా పరిగణించాలి. అలాగే కాణిపాకం దేవాలయాన్ని కూడా ఐడెంటిఫై చేయాలి. అక్కడకు కూడా విపరీతంగా జనాలు వెడుతున్నారు. తిరుపతి వెళ్లిన వారు చాలా మంది ఇక్కడకు వెడుతూవుంటారు. ఈ దేవాలయాన్ని అభివృద్ధి చేయడం ద్వారా మానవాళికి ఆధ్యాత్మికతతో బాటు, సనాతన ధర్మాన్ని కూడా అందించే అవకాశం ఉంటుంది. టూరిజంతో లింకప్ చేయడం వల్ల కల్చర్‌కు ప్రాధాన్యత వస్తుంది. ప్రతివారూ ఆధ్యాత్మికతతో బాటు ఆనందం కావాలని కోరుకుంటారు. రాష్ట్రంలో ప్రతి దేవాలయానికి భక్తులు విపరీతంగా వస్తున్నారు. ఆధ్యాత్మికత బాగా ప్రచారం పొందుతోంది. ఈ ఆధ్యాత్మికత అలవడితే ఎవరూ తప్పు చేయలేరు. సెల్ఫ్ డిసిప్లిన్ వస్తుంది. దాని వల్ల శాంతి భద్రతలు కంట్రోల్ చేయవచ్చుననే అభిప్రాయం ఉంది. మా ప్రాంతంలో రామాయణం, మహా భారతం వంటి గ్రంథాల వల్ల జనాలకు ఆధ్యాత్మికత అలవడి, శాంతిభద్రతలు చేకూరతాయని మంచి నమ్మకం. సెల్ఫ్ డిసిప్లిన్ వస్తుంది.

మన ఎకానమీ గురించి చెప్పాలంటే అగ్రికల్చర్ ఇన్‌కం మొదట వస్తుంది. అదే సందర్భంలో ఇండస్ట్రియల్ ఇన్‌కం. తర్వాత సర్వీసెస్. అదే విధంగా ఎంప్లాయిమెంటు ఆపర్ట్యూనిటీస్ కలిగించేలా టూరిజంను అభివృద్ధి చేసుకోవాలి. తిరుపతిలో ఆ విధంగా వేలాది మందికి ఉద్యోగాలు లభిస్తున్నాయి. అన్‌ఎంప్లాయిమెంటు పోవడంతో బాటు సోషల్ ఛేంజ్ వస్తుంది. ఎకానమీ బాగుపడుతుంది. కాబట్టి ఇటువంటి పరిస్థితులలో టూరిజంను బాగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు మొదటి నుంచీ చెబుతున్నారు. టెంపుల్సును అభివృద్ధి చేసుకుంటే టూరిజం వల్ల విపరీతమైన ఇన్‌కం వస్తుంది. దానికి ఎంత డబ్బు ఖర్చు అయినా ఇన్‌ఫ్రాస్ట్రక్చరు కల్పిస్తామని, ప్రభుత్వ విధానం కూడా అదే నని మనకు తెలుసు.

నేను ఒకటే కోరుతున్నాను. టూరిజం డిపార్టుమెంటు వారు ఒక యాక్షను ప్లాను తయారు చేసుకోవాలి. దాని ద్వారా అభివృద్ధికి కృషి చేయాలి. ఎండోమెంటు డిపార్టుమెంటు ద్వారా లభిస్తున్న అనేక రకాల ఇన్‌ఫ్రాస్ట్రక్చరును వినియోగించుకోవాలి. అలాగే ట్రావెలింగ్ కూడా సుఖంగా ఉండాలి. ఆ రకంగా ట్రాన్స్‌పోర్టు వారితో డిస్కస్ చేసుకోవాలి. టూరిస్టులకు రాకపోకలకు సదుపాయాలుండాలి.

రెండవది, ఇన్‌ఫ్రాస్ట్రక్చరు చక్కగా ఉండాలి. మూడవది, ప్రశాంతమైన ఎట్మాస్ఫియర్ కల్పించాలి. అన్ని డిపార్టుమెంట్సుతో యాక్షను ప్లాను తయారుచేసుకుని టూరిజం డిపార్టుమెంటు ముందుకు వెడితే, అభివృద్ధితో బాటు యూత్‌లో ఉండే అన్‌ఎంప్లాయిమెంటును నిర్మూలించవచ్చు. ఎస్‌టిడి బూత్సు, హోటల్ బిజినెస్ వంటి అనేక ఎంప్లాయిమెంటు ఆపర్చ్యూనిటీస్ కల్పించడానికి అవకాశం ఉంటుంది.

ఉ. 11 . 30

మన రాష్ట్రంలో ఎంప్లాయిమెంట్ చాలా ముఖ్యం కాబట్టి ఎంప్లాయిమెంట్ జనరేషన్ విషయంలో పనిచేయాలని ఈ సందర్భంగా మనవి చేస్తూ, ప్యాకేజెస్ అని చేస్తున్నారు . శ్రీశైలం వెళ్లేప్పుడు ఒక రిజర్వాయరు ఉంది . అందువలన ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌తో టై-అప్ అయితే చక్కని ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేయడానికి అవకాశం ఉంది . అరసవెల్లి టెంపుల్ విశాఖపట్టణానికి దగ్గరగా ఉంది కాబట్టి ఇండస్ట్రియల్‌గా అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంది . విశాఖపట్టణం, అరసవెల్లి కాక సాలిహుండం కూడా విపరీతమైన ప్రచారంలో ఉంది . కళింగపట్నం సీషోర్ ఉన్నందున దానికి ఒక ప్యాకేజి పెడితే విపరీతమైన ఆదాయం రావడానికి అవకాశం ఉంది . ప్రజల ఆదాయం పెరుగుతున్నది . వారు దానిని ఎంజాయ్ చేయాలని అనుకుంటున్నారు . అదే పరిస్థితిలో ప్రశాంతమైన ఆధ్యాత్మికత కావాలని కోరుకుంటున్నారు . అందువలన టూరిజం విపరీతంగా పెరగడానికి అవకాశం ఉన్న ఈ పరిస్థితిలో కష్టపడి పనిచేస్తే చక్కటి పేరు తెచ్చుకుంటారు . ముఖ్యమంత్రిగారి ఆశయాలు ముందుకు తీసుకుని వెళ్లేవిధంగా, యువతకు ఉపాధి అవకాశాలు కూడా మెండుగా లభించడానికి అవకాశం ఉంటుందని మనవిచేస్తూ, నాకు చక్కని అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ ఎం ధర్మారావు (హన్మకొండ)ః అధ్యక్షా, ఈనాడు పర్యాటక రంగం ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకున్న సందర్భంలో భారతప్రభుత్వం మొట్టమొదటిసారిగా టూరిజంను ఒక ఇండస్ట్రీగా ట్రీట్ చేస్తున్న ఈ సమయంలో రాష్ట్రప్రభుత్వం కూడా దీనికి సముచితమయిన స్థానం కల్పించాలి . రాష్ట్రంలో పర్యాటక రంగం ద్వారా ఆర్థికపరమైన అభివృద్ధి సాధించడానికి వీలుంటుందనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు తీసుకొంటున్నది . దురదృష్టం కొద్దీ ఆంధ్రరాష్ట్రంలో విశాఖపట్టణం, విజయవాడ, తిరుపతి, హైదరాబాదు, నాగార్జునసాగర్ వంటి అనేక జిల్లాల్లో వున్న సెంటర్లను ప్రస్తావించారు . వరంగల్ ఈ మధ్యకాలంలో శాసనసభ కమిటీలో ప్రస్తావించినప్పటికీ ఇప్పుడు ప్రభుత్వం ప్రకటించినదాంట్లో వరంగల్ పేరులేకపోవడం చాలా దురదృష్టకరం . వాస్తవానికి ఆనాటి కాకతీయ కాలం నుండి ఈనాటి వరకు కళలకు నిలయం అయిన కాకతీయులు కట్టిన కట్టడాలు పరిరక్షించుకునే పరిస్థితి లేదు . పర్యాటక సంస్థగా వరంగల్‌ను ప్రభుత్వం గుర్తించిన దాఖలాలు లేవు . ముఖ్యంగా వరంగల్ జిల్లాలో ఉన్న అనేక పర్యాటక కేంద్రాలు వరంగల్ ఫోర్ట్, వేయిస్థంభాల గుడి, భద్రకాళి టెంపుల్, పాకాల, రామప్ప తటాకాలు ఇందులో చోటు చేసుకుంటాయని ఆశించాము . గతంలో మంత్రిగా వున్న పెద్దిరెడ్డిగారు రు 50 లక్షలతో వేయ స్థంభాల గుడి దగ్గర లైట్ అండ్ మ్యూజిక్ ప్రోగ్రాం ఏర్పాటుచేస్తామని చెప్పి వాగ్దానం చేశారు . ఈరోజు వరకు దిక్కు మొక్కు లేదు . వరంగల్ జిల్లాను పర్యాటక రంగంలో చేర్చకుండా, దానికి సముచితమైన స్థానం ఇవ్వనందుకు ప్రభుత్వాన్ని తప్పు పడుతున్నాను . దురదృష్టం ఏమిటంటే కాకతీయులు కట్టిన కట్టడాలు పరిరక్షించుకోలేని పరిస్థితి ఉంది . ప్రభుత్వ పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తామని పెద్ద తటాకాలు, లక్నవరం, రామప్ప వంటి కేంద్రాలను చేర్చకపోవడం చాలా బాధాకరం అని తెలియజేస్తున్నాను . వరంగల్‌లోని కాకతీయ చరిత్రను గుర్తుచేసే విధంగా రాష్ట్రప్రభుత్వం గుర్తించని దానికి నిరసన తెలియజేస్తున్నాను . తక్షణమే వరంగల్ జిల్లాలోని వేయిస్థంభాల గుడికి రు 50 లక్షల యాక్షన్‌ప్లాన్‌తో లైట్ అండ్ మ్యూజిక్ ఏర్పాటుచేయడంపై ప్రకటన చేయాలనీ, రాష్ట్రప్రభుత్వం తక్షణమే దీనిపై చర్యలు చేపట్టాలని నేను ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను .

డా ఎం తిప్పేస్వామి(పలమనేరు) ః  అధ్యక్షా, అనంతపూర్ జిల్లా అమరాపురం వద్ద ఉన్న ప్రయమావతి గ్రామంలో ప్రపంచంలోనే ఎక్కడా లేనివిధంగా సిద్ధేశ్వరస్వామి పేరుతో విగ్రహరూపంగా ఉండే ప్రసిద్ధ శివాలయం ఉంది . ఇది గిన్నిస్ బుక్‌లో కూడా రికార్డ్ అయింది . చాలా కాలంగా ఈ దేవాలయం అభివృద్ధికి నోచుకోలేదు . 1994 లో సెంట్రల్ టూరిజం వారు దీనికొరకు రు 20 లక్షలు మంజూరు చేశారు కానీ ఇంతవరకు డెవలప్‌మెంట్ జరగలేదు . ఆ ప్రాంతంలో ఏ గుంత త్రవ్వినా, పొలంలో త్రవ్వినా లింగాలు బయటపడుతూ ఉంటాయి. అందువలన తప్పకుండా ప్రభుత్వం వెంటనే రు 20 లక్షలు మంజూరుచేసి దీని అభివృద్ధికి గెస్ట్‌హౌస్‌లు, ఇతర సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నాను . పలమనేరులో బృహదీశ్వరాలయం కూడా చాలా పురాతనమైనది . దీనిని కూడా అభివృద్ధి పరచాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను . థ్యాంక్యూ .

శ్రీ ఎం బుద్ధప్రసాద్ ః   అధ్యక్షా, మన రాష్ట్రంలో టెంపుల్ టూరిజం డెవలప్ చేయడానికి చాలా అవకాశం ఉంది . దీనిమీద మన పొరుగు రాష్ట్రమయిన తమిళనాడు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుంటున్నారు . అదేవిధమైన శ్రద్ధ మన రాష్ట్రప్రభుత్వం కూడా తీసుకుంటే యాత్రికులకు కనువిందుచేసే అపూర్వమైన శిల్పసంపదతో కూడిన దేవాలయాలు మన రాష్ట్రంలో అనేకం ఉన్నాయి . ప్రత్యేకించి కృష్ణాజిల్లా దివి ప్రాంతం ఆనాటి శాతవాహనుల తొలి రాజధాని శ్రీకాకుళంలో ఆంధ్ర మహా విష్ణు దేవాలయం ఉంది . కృష్ణానది మహారాష్ట్రలోని మహాబలేశ్వరం వద్ద పుట్టి దివిసీమలోని హంసలదీవి వద్ద సాగరసంగమం అవుతుంది . అక్కడ వేణుగోపాలస్వామి ఆలయం చాలా చారిత్రక ప్రసిద్ధి కల దేవాలయం . ఈరోజు పిల్లల పాఠ్యపుస్తకాలలో చదువుకుంటారు, హంసలదీవి వద్ద సాగరసంగమం అవుతుందని, అక్కడకు వెళ్లాలంటే రహదారి సౌకర్యం లేదు . అందువలన కనీసం కారు వెళ్లగలిగే రహదారి ఏర్పాటుచేస్తే ఒక వైపు సముద్రం, రెండవ వైపు కృష్ణానది సాగరసంగమం అవుతున్న ప్రదేశం చూడవచ్చు . దీనివలన టూరిజం బాగా డెవలప్ కావడానికి అవకాశం ఉంటుందని గౌరవ మంత్రిగారికి మనవిచేస్తున్నాను . విశాఖపట్టణం, మంగినపూడిల వద్ద బీచ్‌లు మాత్రమే చూస్తారు . హంసలదీవి వద్ద రెండూ చూడడానికి అవకాశం ఉంది . అందుకని ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుని దీనిని టూరిస్ట్‌స్పాట్‌గా డెవలప్ చేయాలని కోరుతున్నాను . దేవాదాయ శాఖ, టూరిజం, ఆర్కియాలజీ డిపార్ట్‌మెంట్ ఈ మూడింటి మధ్య సమన్వయంతో ఈ కార్యక్రమం తీసుకుంటే టెంపుల్ టూరిజం ప్రోత్సహించడానికి అవకాశం ఉంది కాబట్టి మూడింటిని ఒకే గొడుగు క్రిందకు తెచ్చి వీటి సమన్వయంతో ఈ కార్యక్రమం తీసుకోవాలి . కృష్ణాజిల్లలో అనేక దేవాలయాలు ఉన్నాయి, కనకదుర్గ విజయవాడలో చాలా ప్రసిద్ధి చెందిన క్షేత్రం . విజయవాడ పరిసర ప్రాంతాలు చూడడానికి కొన్నివేల మంది యాత్రికులు వస్తున్నారు . వారికి కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించాలి . ఘంటసాల బౌద్ధక్షేత్రం . సింగరాయపాలెం లో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం, కూచిపూడి నాట్యకళకు ప్రసిద్ధిచెందింది . మోపిదేవి, పెదకళ్లేపల్లి దేవాలయాలు కృష్ణాజిల్లాలో ఉన్నాయి . ప్రత్యేకించి టూరిజం డిపార్ట్‌మెంట్ వసతిగృహాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. దూరప్రాంతాల నుండి వచ్చేవారు బసచేయడానికి వసతి లేనందున ఆ ప్రాంతాలలో గెస్ట్‌హౌస్‌లు, రెస్ట్‌హౌస్‌లు నెలకొల్పడానికి ప్రయత్నం చేయాలి . అన్నింటికీ రహదారి సౌకర్యాలు, మౌలిక సదుపాయాలు కల్పించి టూరిజం ద్వారా ముందుకు తీసుకుని వెళ్లడానికి అవకాశం ఉన్నందున ఈ అంశాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను .
ఉ.11.40

శ్రీ జి.గడ్డెన్న (ముథోల్)ః అధ్యక్షా, టూరిజమ్ గురించి మాట్లాడేందుకు నాకు అవకాశం ఇచ్చినందుకు మీకు చాలా థాంక్స్. బాసరలో ఉన్న సరస్వతీ దేవి విద్యాదేవి, బుద్ధి దేవి. మీకు విద్య, బుద్ధి అధికంగా వున్నందుకే నాకు మాట్లాడేందుకు టైమ్ ఇచ్చారు, అందుకు నా థాంక్స్.

బాసరలోని అమ్మవారి దయవల్ల నేను ఎప్పుడూ ఉన్నది ఉన్నట్లుగానే మాట్లాడుతాను. గౌరవ ముఖ్యమంత్రిగారు ఎప్పుడైనా తప్పు పని చేస్తే, మీరు తప్పు చేసారని ఆయనకే చెబుతాను. మనం అట్లా చెప్పకనే ఇట్లా బాధలు పడుతున్నాము. ఇప్పుడు ముఖ్యమంత్రిగారికి నేను బాసర గురించి థాంక్స్ చెబుతున్నాను. ఎందుకంటే 2 సంవత్సరాల నుంచి బాసరను చాలా డెవలప్ చేయాలని కొన్ని కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నారు. ప్రజలకు, యాత్రికులకు అన్ని విధాలా సౌకర్యాలు కల్పించడానికి ఒక పథకం తయారు చేసి, నన్ను కూడ అందులో ఇన్‌క్లూడ్ చేసి ప్రపోజల్స్ ఇవ్వమని చెప్పారు. నేను కాంగ్రెస్ ఎం.ఎల్.ఎ.ని, ఆయన తెలుగుదేశం ముఖ్యమంత్రి. అయినా బాసర నా నియోజక వర్గంలో వుంది కాబట్టి నాకు ప్రాముఖ్యతనిచ్చి నా నుంచి కూడా ప్రపోజల్స్ తీసుకుంటున్నారు.

కొన్ని కోట్ల రూపాయల పనులు అక్కడ జరుగుతున్నాయి. ఇంకా కొన్ని పనులు చేసేవి వున్నాయి. అందుకు కూడా ఆయన ఒప్పుకున్నారు. ఇంకొక శుభవార్త ఏమిటంటే, రహదార్ల విషయమై తుమ్మల నాగేశ్వర రావు గారితో మొన్న మాట్లాడినపుడు రు.2.80 కోట్ల మేరకు ఒక రోడ్డును పెద్ద బ్రిడ్జి నుంచి గోదావరి వరకు వయా టెంపుల్ మంజూరు చేస్తానని ఆయన వాగ్దానం చేసారు. బాసరకు ప్రాముఖ్యతనిచ్చి ఈ విధంగా చేస్తున్నందుకు వారికి కూడా నేను చాలా చాలా థాంక్స్ చెబుతున్నాను. ఇంకా చాలా పనులు చేసేటటువంటివి వున్నాయి. నాకు వారిపై విశ్వాసం వుంది. గౌరవ ముఖ్యమంత్రిగారు మా బాధలు పట్టించుకున్నారు కాబట్టి వారికి థాంక్స్ చెబుతున్నాను. కొన్ని పనులలో వారు వెనుకబడినట్లయితే, ముఖ్యమంత్రిగారు పట్టించుకోవడం లేదని చెబుతాను.

ఇప్పుడు మాత్రం ఆయన పట్టించుకుంటుండగా నేను పార్టీని దృష్టిలో పెట్టుకుని మాట్లాడడం భావ్యం కాదు. అదీ కూడా న్యాయం, ధర్మం గురించి మాట్లాడుతున్నాను కాబట్టి వున్నది వున్నట్లుగా మాట్లాడాలి. అందుకని మీ ద్వారా వారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. రెవిన్యూ మంత్రి రాజుగారు కూడా వచ్చారు. అలాగే అప్పుడు వున్న కమీషనర్ గారు, ఇప్పుడు వున్న కమీషనర్‌గారు కూడా మా సమస్యలను చాలా మంచిగా పట్టించుకుంటున్నారు. రాంబాబు గారు, చీఫ్ సెక్రటరీగారు కూడా అన్నీ పట్టించుకుని చాలా బాగా చేస్తున్నారు.

నేను ఇచ్చిన ప్రపోజల్స్‌ను పరిగణనలోకి తీసుకుని బాగా చేస్తున్నారు. ఇంకా ఎంతైనా చేసేది వుంది. ఇప్పుడు ఎక్కువ చెప్పే అవసరం లేదు. గోదావరి ఒడ్డున తపస్సు చేసుకునేందుకు చాలా మంది వస్తున్నారు. అక్కడ ఒక ధ్యానశాల కట్టిస్తే బాగుంటుంది. అది కూడా ఒప్పుకుని చేస్తారని, గౌరవ ముఖ్యమంత్రిగారిని, గౌరవ రెవిన్యూ మంత్రిగారిని కోరుతున్నాను. అలాగే స్నానాలు చేసి, బట్టలు మార్చుకునేందుకు గాను మహిళలకు ప్రత్యేకంగా గదులను ఏర్పాటు చేయమని కూడా కోరుతున్నాను.

MS. DELLA GODFREY (Naminated): Thank you Sir for giving me this opportunity to speak.

Since the discussion is on the promotion of temples, I would like to add here that churches also could be considered as area of places for tourism. Sir, we in the State of Andhra Pradesh are fortunate to be blessed with so many old churches which are more than 100 or 150 years old. Many of them are in Hyderabad and also in other parts of the State. To name a few in the City, we have the old St. Joseph Cathedral, Hyderabad which is more than 125 years old, St. George's Church, Hyderabad which is also more than 125 years old. Then we have the Trinity Church, Bolarum which was visited by the Queen Elizebeth-I of England when she came to Hyderabad. A service was performed in that church. It has got a very old structure. Many of these churches have been constructed more than 150 years ago. They have very valuable reason for promoting tourism. We have also the church of Medak which is more than 130 years or 150 years old. These areas can be developed and made places of tourism as tourism is promoted in other parts of India. For example in Goa there are famous churches which are built by the old Portugese people who were settlers of Goa. Likewise churches were also

promoted as tourism places in other parts of the world. As you all know, churches are promoted in Italy, Spain and Holland and I am sure that they can be developed in the State of Andhra Pradesh also.

Sir, donations were given by the missionaries for the churches hundreds of years ago and also by the erstwhile King of Nizam. That itself is something very special to visit them. As a matter of fact, our people would be very happy to develop churches for the visitors and encourage tourism. I am sure this will be a very good suggestion. But we can talk to the people concerned for the promotion of churches as places of tourism. There are many churches in Hyderabad which can be identified. This will generate income to the churches themselves because many of them are declared as heritage buildings. It is very difficult for them to maintain the churches. We are finding it difficult to keep the churches in good looking. We are finding it a problem to maintain them as even their roofs are leaking.

Sir, a book was also brought out on the churches declared as heritage buildings. I think we can review it to see how many of these churches could be picked up for tourism. It will generate income not only to the churches but also to the State. We would like the churches to be declared as one special place. Many of the foreign visitors would visit Andhra Pradesh. I think this is a very good proposition that we should look into the possibility of promoting the churches also as places of tourism.

I once again thank you very much for giving me this opportunity, Sir.

ఉ.11.50

శ్రీ టి. శ్రీనివాసయాదవ్: ఇంతవరకూ మాట్లాడిన సభ్యులు చాలా విషయాలు చెప్పారు. ఈనాడు ప్రభుత్వం ప్రయాణీకులుకానీ, భక్తులుకానీ వచ్చే దేవాలయాలు, చర్చీలు, మసీదులు ఉన్న ప్రాంతాలను పర్యాటక శాఖ అన్ని విధాలుగా ముందుకు తీసుకువెళ్లాలనే ఉద్ధేశ్యంతొ ఆ ప్రాంతాన్ని, సదరు పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అక్కడ కొన్ని సదుపాయలను కల్పించాలనే ఉద్ధేశ్యంతో కొన్ని ప్రాంతాలలో యాత్రినివాస్‌లను ఏర్పాటు చేయడం, ట్రాన్స్‌పోర్టేషన్ విషయానికివస్తే వారికి సరయిన ట్రాన్స్‌పోర్టేషన్ కల్పించాలనే ఉద్ధేశ్యంతో ఈనాడు బస్సులను అడిషన్‌గా తీసుకువెళ్లడం జరుగుతోందని ఈ సంధర్భంగా తెలియచేస్తున్నాను. ఈనాడు ప్రత్యేకించి మన రాష్ట్రంలో దేశీయ పర్యాటకులకు ఒక మత పరమయిన పర్యాటనకు పేరు తెచ్చే విధంగా తిరుపతి దేవస్థానంను గుర్తించడం కాకుండా, సుమారు 1,50,000 మంది సంవత్సరానికి వచ్చి దర్శించుకునే పరిస్థితి ఈనాడు తిరుమల తిరుపతి దేవస్థానానికి ఉందని గుర్తు చేస్తున్నాను. అక్కడ ప్రాపర్‌గా మా డిపార్ట్‌మెంట్ ద్వారా సరయిన సదుపాయాలు కల్పించాలనే ఉద్ధేశ్యంతో ప్రభుత్వం కొంత మంది ప్రైవేట్ ఇన్వెస్టర్స్‌ని ఐడెంటిఫై చేసి మినిమం ఎమినిటిస్ కల్పించాలనే ఉద్ధేశ్యంతో కొన్ని సదుపాయాలను కల్పించడం జరిగింది.

ఈనాడు రాష్టంలో అనేకమయిన దేవాలయ ప్రాంతాలలో మా డిపార్ట్‌మెంట్, కార్పొరేషన్ ద్వారా కొన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. కర్నూలు, కడప, శ్రీకాకుళం, తూర్పుగోదావరి, గుంటూరు, కరీంనగర్, ఖమ్మం, ఆదిలాబాద్, మెదక్, విజయనగరం, పశ్చిమ గోదావరి, వరంగల్ ప్రాంతాలలో కొన్ని వివరాలు సభకు ఇవ్వదలచాను. కొన్ని మెన్షన్ కాకుండా ఉంటే అందరి సూచనల ద్వారా తప్పకుండా వాటిని ఐడెంటిఫై చేసి భవిష్యత్తులో ఆ ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి మేము కృషి చేయడం జరుగుతుంది. ఈనాడు ఎండోమెంట్స్ డిపార్ట్‌మెంట్‌తో మేము కోఆర్డినేట్‌అయి ముందుకు వెళ్లడానికి మా ప్రయత్నాలు మేము చేస్తున్నాము. ఈనాడు శ్రీశైలం, మహానంది, అహోబిలం, మంత్రాలయం, కందిమల్లాయపల్లి, ఒంటిమిట్ట, శ్రీముఖలింగం, అరసవెల్లి, అన్నవరం, ద్రాక్షారామం, అంతర్వేది, మందపల్లి, ర్యాలి, మంగళగిరి, వేములవాడ, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలం, బాసర, నాచారం జలసంఘం, శృంగవరపుకోట, ద్వారకాతిరుమల, హనుమకొండ ఈ విధంగా ఆ ప్రాంతాలలో ఉన్న దేవాలయాలను శాంతియుత వాతావరణంలో ఒక ఆధ్యాత్మిక చింత ఉండే ఉద్ధేశ్యంతోఒక ప్రశాంతతతో అక్కడ ముందుకు వెళ్లాలనే ఉద్ధేశ్యంతో కొన్ని కొన్ని ప్రాంతాలలో ఈ కార్యక్రమాలను చేపట్టడం జరిగింది.

చిత్తూరు జిల్లాలోని తిరుపతిలో ప్రత్యేకించి సెంట్రల్ రిజర్వేషన్ కమ్ ఇన్ఫర్మేషన్ సెంటర్‌అని 50 సీట్లుగల పున్నమి రెస్టారెంట్‌ను, సిటీసైట్ సీయింగ్‌లో 10 హైటెక్ కోచ్‌లను కొన్ని కొన్ని ప్రాంతాలలో తిరుపతి విజిట్ జోన్ క్రింద, తిరుపతి, తిరుమల మధ్యలో ఒక ఏరియల్ రోప్‌వేని ప్లాన్ చేయాలనే ఆలోచన చేస్తున్నాము. అక్కడున్న వన్‌స్టార్ హోటల్‌ను త్రీస్టార్‌గా తీర్చిదిద్దే ప్రయత్నం జరుగుతోంది. కర్నూలు జిల్లాలో ఆయా ప్రాంతాల్లో కొన్ని యాత్రినివాస్‌లను ఏర్పాటు చేయడం జరుగుతోంది. చెబుతూ ఉంటే చాలా ఉన్నాయి. గత మూడు, నాలుగు సంవత్సరాల నుండి చూసినట్లయితే ప్రతీ జిల్లాలో మేజర్‌గా కాన్‌సంట్రేట్ చేసి ప్రత్యేకమయిన శ్రద్ధ ముఖ్యమంత్రిగారు చూపిస్తున్న విషయాన్ని సభ దృష్టికి తీసుకువస్తున్నాను.
చర్చ్‌లను కూడా తప్పకుండా పరిగణనలోకి తీసుకోవడమే కాకుండా, మెదక్ చర్చ్ విషయానికివస్తే, టూరిజం టెంపుల్ సర్క్యూట్‌లో చేర్చడం జరిగింది.

మిత్రులు ధర్మారావుగారు చెప్పిన విధంగా, వరంగల్ జిల్లాలో కాకతీయ 1000 స్తంభాల గుడి గురించి చెప్పారు. ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి రు.150 లక్షలతో ఒక యాక్షన్ ప్లాన్‌ని తయారుచేసిపంపడం జరిగింది. తప్పకుండా ఆ ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి మా ప్రయత్నం చేయడం జరుగుతుంది. ఇప్పటికే 21 దేవాలయాలను వరంగల్ జిల్లాలో గుర్తించడం జరిగింది. అనంతపురం, కృష్ణా జిల్లాల గురించి బుద్ధ ప్రసాద్, అప్పల సూర్యనారాయణ, గడ్డనగార్లు చెప్పారు. గడ్డెన్నగారికి సభ ద్వారా నేను మనఃస్ఫూర్తిగా అభినందనలు తెలుపుతున్నాను. ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి వారు కూడా కోఆపరేట్ చేస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. ప్రతి జిల్లాలో, తమ తమ నియోజకవర్గాల్లో ఏమయినా దేవాలయాలు ఉంటే అవి వెనకబడి ఉన్నట్లయితే దానికి కావలసిన సదుపాయాల గురించి తమ దృష్టికి తీసుకురావలసిందిగా కోరుతున్నాను. ఈనాడు టూరిజం కార్పొరేషన్, ఆర్కియాలజి డిపార్ట్‌మెంట్, ఎండోమెంట్స్ డిపార్ట్‌మెంట్‌తో కోఆర్డినేట్ చేసుకుని ముందుకు వెళ్లడానికి ప్రయత్నం చేస్తోంది. అందరు సభ్యులు ఇచ్చిన సూచనలను వ్రాసుకోవడం జరిగింది. భవిష్యత్తులో ఈ ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి మా ప్రయత్నం చేస్తాము.

## 2. రాష్ట్రంలో షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగలు, మహిళలు, అల్ప సంఖ్యాక వర్గాలు, ఇతర బలహీన వర్గాలపై పోలీసులు దురుసుగా ప్రవర్తించడం గురించి

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ః అధ్యక్షా నాకు ఒక అనుమానం వస్తుంది. ఈ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఉన్నదా లేక పోలీసు రాజ్యం ఉన్నదాఅనే అనుమానం వస్తుంది. ఈ రాష్ట్రంలో ప్రత్యేకంగా పోలీసు రాజ్యమే ఉందన్నది నా అనుమానం. ఇక్కడ ప్రజా ప్రభుత్వం లేదు. గత సోమవారం ఫిబ్రవరి 11వ తేదీన మహబుబ్‌నగర్ జిల్లా అమన్‌గల్ మండలం పోలీస్ స్టేషన్ పరిధిలో మైసిగండి దేవాలయ ప్రాంగణంలో ఒక గిరిజన వ్యక్తి రామావత్ భీమానాయక్‌ను పోలీసులు అక్కడ విందు కోసం వెళ్లి వారు తీసుకున్న సరుకులకు డబ్బు అడిగితే అతి కిరాతకంగా చంపిన విషయం ఇది. ఈ విషయం గురించి ఆలోచించినట్లయితే, మనందరం ఈ సభ్యసమాజం సిగ్గుతో తలవంచుకోవలసిన విషయం. ఈ రాష్ట్రంలో ఉన్న పోలీసు యంత్రాంగం ఈ ప్రభుత్వ అదుపాజ్ఞలో ఉందా, ప్రభుత్వ ఆదేశాలను ఖాతరు చేస్తుందాఅని చెప్పే ప్రగాఢ అనుమానం నాకుంది. ఈనాడు రక్షక భటులే, భక్షక భటులుగా తయారయినారు. ఈ సంఘటనను ఒక పైశాచిక, ఆటవిక, అమానుశ, అరాచక సంఘటనగా గుర్తించవలసిన ఆవశ్యకత ఎంతయినా ఉంది. పోలీసులు పైశాచికంగా, అధికార దాహంతో మమ్ములను డబ్బు అడుగుతారా అని భీమానాయక్‌ను చంపారు. చాలా దారుణమయిన విషయం.

ఈ రాష్ట్రంలో ఉన్న రెండు కోట్ల దళితులను, గిరిజనులను అవమానపరచే సంఘటన. ఈ సంఘటన జరిగిన వారం రోజుల ముందు మహబూబ్‌నగర్‌జిల్లాలోని షాద్‌నగర్‌లో కొత్తూరు పారిశ్రామిక వాడలో తిరుపతిఉద్యోగ్ లిమిటెడ్ సంస్థ యొక్క

సిఇఓ పవన్‌గర్గ్‌ని, అశోక్ గోయల్‌దగ్గరకు అక్కడి పోలీసులు వెళ్లి మా పోలీస్ స్టేషన్ నిర్మాణం కోసం స్టీలు, సిమెంటు ఇవ్వండని అడిగితే మా దగ్గర ఉత్పత్తి ఇంకా ప్రారంభించలేదుఅని అంటే, వారు తిరగబడినట్లుగా చిత్రీకరించి పోలీస్ స్టేషన్‌కు వచ్చి 10 మంది పోలీసులతో షాద్‌నగర్ ఎస్ఐకూడా మొత్తం ఐదుగురిని అతి దారుణంగా బట్టలు ఊడదీసి కట్ డ్రాయర్స్ మీద వీధి గుండా వారిని ఈడ్చుకువస్తూ చిత్రహింసలు పెట్టారు. అంతేగాక వారి మీద సెక్షన్ 307 హత్యా ప్రయత్నం కేసుకూడా పెట్టడం జరిగింది.

మ.12.00

ఆ సంఘటన మీకు తెలుసు. అక్కడ ఉన్న ఎస్.పి. గారు, ఎంతో ఉత్సాహముతో పోలీసు స్టేషన్‌కి వెళ్లి, అక్కడి పోలీసులతో 'సెబాష్ , మంచిపని చేశారు, వారిని కొట్టడం కాదు, అవసరమైతే చంపాల్సి ఉండేదని' వారి వీపు చరిచి, వారికి అవార్డులను ఇవ్వడం జరిగింది. ఆ తరువాత జరిగిన సంఘటనలు మీకు తెలుసు. ప్రభుత్వం ఆ సంఘటనపై విచారణ జరిపింది. ఎస్.ఐ. లను సస్పెండ్ చేశారు. వారు పొరపాటు చేసినట్లుగా చెప్పారు. ఈ సంఘటన ప్రజల మనస్సు నుండి చెరిగిపోక ముందే , అదే మహబూబ్‌నగర్ జిల్లాలో అమాయకుడైన గిరిజన యువకుణ్ణి దారుణంగా చంపడం జరిగింది.ఈ రాష్ట్రములో పోలీసు రాజ్యం ఉందా ? లేకపోతే ప్రజా ప్రభుత్వం ఉందా అని అడుగుతున్నాను. రామావత్ భీమ్ నాయక్ సామాన్య కుటుంబీకుడు. మైసిగండి దేవాలయానికి గురు, ఆది వారాల్లో వేలాది మంది భక్తులు వస్తుంటారు. అక్కడ ఆయన అప్పు తెచ్చుకొని ఒక చిన్న షాపు పెట్టుకొని బ్రతుకుతున్నాడు. 11వ తేదీ సోమవారము నాడు , ఆమనగల్లు పోలీసు స్టేషన్‌కి చెందిని శాంతయ్యగౌడ్, ఎ.పి.ఎస్.పి. హెడ్ కానిస్టేబుల్ , వారి స్నేహితులు 20 మంది మోటారు సైకిళ్లపై మైసిగండి దేవాలయంకి వచ్చి, అక్కడున్న భీమానాయక్ కొట్టుకి వెళ్లి కిరాణా సామాను తీసుకొని, సాయంత్రం వరకు మద్యం సేవించి విందు చేసుకోవడం జరిగింది. సాయంత్రం భీమ్‌నాయక్ కిరాణా సామాన్లకు సంబంధించిన డబ్బు ఇవ్వమని వారిని అడగ్గా, మమ్మల్నే డబ్బు అడుగుతావురా అని వారు చెట్టుకి అదిమి పట్టి, అక్కడ ఉన్న పొయ్యి రాళ్లతో వారిష్టము వచ్చినట్లు కొడుతుంటే, భీమ్‌నాయక్ భార్య కొట్టవద్దని కాళ్లా వేళ్లా పడి ప్రాధేయపడినా, యాక్టింగ్ చేస్తున్నావా అని అతని మీద దూకి, రాళ్లతో కొట్టి చంపడమన్నది ఎంత దారుణమో ఆలోచించాలని కోరుతున్నాను. గత రెండు నెలల కాలంలో రాష్ట్రములో దళితులపైన 60 సంఘటనలు జరిగాయి. అందులో 7 హత్యలు జరిగాయి. మూడు ఆత్మ హత్యలు జరిగాయి. దళిత హరిజన, గిరిజన మహిళలపై అత్యాచారాలు జరిగాయి. 24 దాడులు జరిగాయి. హరిజన గిరిజనులపై కోకొల్లలుగా దాడులు జరుగుతున్నాయి. పోలీసులు చేస్తున్న అకృత్యాల గురించి మీకరందరకు తెలుసు. ఖమ్మం జిల్లాలో గత సంవత్సరం తులసీదాస్ అనే వ్యాపారిని సి.ఐ. అతి దారుణంగా కాల్చి చంపాడు. ఈ వ్యాపారి పోలీసులకు, వ్యాపారస్థులకు మధ్యవర్తిగా ఉండి పోలీసులకు ముడుపులు ఇప్పించేవాడు. పోలీసులకు అతనితో తేడా వచ్చింది. దానితో ఆ వ్యాపారిని సి.ఐ. కాల్చి చంపాడు. అక్కడ ప్రజలందరూ తిరగబడితే కానీ ఆ సి.ఐ.పై చర్యతీసుకోలేదు. ఈ సంఘటన వివరాలు మీకందరకూ కూడా తెలిసినవే అని చెపుతున్నాను. నెల్లూరు జిల్లాలోని వెంకటగిరి పోలీసు స్టేషన్‌లో, ఈ మధ్య మూడు రోజుల క్రితం దళిత యువకుణ్ణి నిర్బంధించి ఆ యువకుడి తొడలో గుండు సూదులు గుచ్చి నానా చిత్ర హింసలకు గురి చేశారు. అయినప్పటికి, ప్రభుత్వానికి చీమ కుట్టినట్లయినా లేదు. ఖమ్మం జిల్లా టేకుల పల్లి మండలంలోని, బోడుపల్లిలో ఒక మూగ గిరిజన యువతికి నక్సలైట్లతో సంబంధాలున్నాయని, పోలీసు స్టేషన్‌కి తీసుకువెళ్లి అత్యాచారం చేయడం జరిగింది. నానా చిత్రహింసలు పెట్టారు. ఇది చాలా సిగ్గుచేటైన విషయమని తెలియజేస్తున్నాను. చౌటుప్పల్ మండలంలోని సంస్థ నారాయణ పూర్ గ్రామంలోని ఒక లంబాడి యువతిని ఆరుగురు సి.ఆర్.పి.ఎఫ్. జవాన్లు ఒకరి తరువాత ఒకరు మాన భంగం చేశారు. ఈ విషయమై ఇదే శాసనసభలో చర్చ జరిగింది. ఆ యువతికి ఎక్స్‌గ్రేషియా, ఇల్లు, ఉద్యోగం ఇస్తామని మాయ మాటలు చెప్పి తరువాత ఇవ్వకుండా ఈ ప్రభుత్వం తప్పించుకొంది. ఆమెకు ఇల్లు, ఎక్స్‌గ్రేషియా ఇవ్వకుండా అసలు పోలీసులు మానభంగం చేయలేదని చిత్రీకరించడాన్ని చూస్తే, ఈ విధంగా చేయమని పోలీసులను ప్రోత్సహిస్తున్నదా అన్న అనుమానం కల్గుతోంది. పోలీసులను కాపాడడానికి ప్రయత్నం చేస్తున్నదా ? అని అడుగుతున్నాను. ఈ రాష్ట్రానికే తలమానికమైన ఈ సభలో హామీని ఇచ్చి నిలుపుకోలేకపోతే ఎట్లా ? ఈ విధంగా ప్రభుత్వం ప్రవర్తిస్తుంటే, పోలీసులు తమ ఇష్టారాజ్యంగా

ప్రశ్నించకుండా ఇంకేమి చేస్తారని అడుగుతున్నాను. రాష్ట్రంలో దళితులపై, ఎస్.సి. ఎస్.టి.లపై దోపిడీలు జరుగుతుంటే ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని అడుగుతున్నాను. ఈ ప్రభుత్వం దళిత గిరిజన, వ్యతిరేకా? వారిపైన దాడులు చేయమని ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదా? ప్రభుత్వ ఉద్దేశ్యం ఏమిటి ? వర్గద్వేషమా అని అడుగుతున్నాను. రాష్ట్రములో పోలీసు అవినీతిని చూడండి. ఖమ్మం జిల్లాలో జరిగిన వ్యాపారి కేసు, కొత్తూరులో జరిగిన పవన్ గార్గ్, అశోక్ గోయల్ కేసు, ఆమనగల్లులో భీమ్‌నాయక్ ని చంపిన విషయాలను పరిశీలిస్తే పోలీసుల మామూళ్లే కారణమని తెలుస్తోంది. ఈ విధంగా అవినీతి ప్రబలుతోందని తెలియజేస్తున్నాను. ఎంత అవినీతి ప్రభుత్వం నడుస్తోందో ఒకసారి ఆలోచించాలని ప్రజల్ని కోరుతున్నాను. ఎస్.సి. ఎస్.టి. దళితులపైన జరిగిన అత్యాచారాలు, వివిధ సంఘటనలకు సంబంధించిన సమాచారం నా దగ్గర ఉంది. మీకు పంపిస్తాను. దాన్ని పరిశీలించండి. ఇటువంటి సంఘటనలు జరుగుతుంటే ప్రభుత్వానికి పోలీసులపై అజమాయిషీ లేదు. ప్రభుత్వం చెప్పే మాటలు వారు వినే పరిస్థితుల్లో లేరు. కారణమేమంటే, వారి పార్టీ కార్యకర్తలు, ఇతర పార్టీ కార్యకర్తలపై దౌర్జన్యాలు చేసినప్పుడు, పోలీసులపై వత్తిడి తెచ్చి కేసులు లేకుండా చేసుకొంటున్నారు. వారితో కొన్ని పనులు చేయించుకొంటున్నారు. కాబట్టే, వారికి (పోలీసులకు) అంత ధైర్యం ఉందని తెలియజేస్తున్నాను. ఎన్నికల సమయంలో ప్రభుత్వం వారు చేసే రిగ్గింగ్,అక్రమాలకు వారు వత్తాసు పలుకుతూ, మీరు ఆయా పనులు చేయండి అని వారిపై వత్తిడి చేస్తున్నారు కాబట్టే పోలీసులు వీరి ( ప్రభుత్వం) మాటలను లెఖ్ఖ చేయకుండా, ఖాతరు చేయకుండా, వారి ఇష్టానుసారంగా నడుస్తున్నారని ప్రజానీకానికి తెలియజేస్తున్నాను. నిన్న, మొన్న జరిగిన మునిసిపల్ కార్పోరేషన్ ఎన్నికలు, హైదరాబాద్‌లో జరిగిన ఎన్నికలు చూస్తే, మైనారిటీలను ఓట్లు వేయనీయకుండా ఇక్కడి పోలీసు యంత్రాంగం ఎంత దారుణంగా సహకరించిందో ఒకసారి ఆలోచిస్తే తెలుస్తుంది. పోలీసులు ఇటువంటి కార్యక్రమాలు చేయపోతే మరి ఎటువంటి కార్యక్రమాలు చేస్తారో ఒకసారి ఆలోచించాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. పోలీసులు ప్రజలకు రక్షణ కల్పించి, చట్ట వ్యతిరేకులను శిక్షించాలి. కాని వారు ఆ పనులు చేయడం లేదు. ఎవరైనా వారికి వ్యతిరేకముగా మాట్లాడితే, వారు చేసే పనులను ప్రశ్నిస్తే వారు అక్రమంగా, అన్యాయంముగా కేసులు పెడుతూ నానా భీభత్సం చేస్తున్నారు. ఇటువంటి సంఘటనలే మీ దృష్టికి తీసుకువచ్చాను. ఈ విధంగా రాష్ట్రంలో పోలీసులదే రాజ్యం అయిపోయింది.

మ.12.10

బీహారులో బెల్చిలో దళితుల మీద అరాచకాలు, ఊచకోత వంటివి జరిగితే అక్కడ రహదారి సరిగా లేకపోయినప్పటికీ ఆనాడు శ్రీమతి ఇందిరా గాంధి గారు ఏనుగు మీద ఎక్కి అక్కడికి వెళ్ళి , అరాచకానికి , ఊచకోతకు గురైన దళితులను పరామర్శించిన సంఘటనను తమకు గుర్తు చేస్తున్నాను. పదిరికుప్పంలో హరిజనుల ఇళ్లను కాల్చితే , వారి పై అరాచకాలు చేస్తే ఆనాడు రాజీవ్ గాంధీ గారు వచ్చి వారిని చూసి వారికి ధైర్యం చెప్పారన్న విషయాన్ని నేను గుర్తు చేస్తున్నాను.

కానీ ఈ ప్రభుత్వం, యిక్కడ ఉన్న ముఖ్యమంత్రి గారుదళితుల హత్య జరిగినా ఒక్కసారయినా, హతులైన దళితుల కుటుంబాల వద్దకు , దళితుల వద్దకు వెళ్లలేదు. వెళ్ళి, వారికి నేనున్నానని ధైర్యం చెప్పాలనే ఆలోచన వారికి లేదు. ఒక రూపాయి కూడా ఖర్చు కాని క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమానికి వెళ్లారంటే, దానిని గూర్చి ఒక సారి ఆలోచించినట్లయితే ప్రభుత్వానికి దళితులపై ఏపాటి ప్రేమ ఉందో దాని వల్ల తెలుస్తుంది. దానిని మనం ఒకసారి ఆలోచించాలి . కనీసం ఈ ప్రభుత్వానికి నైతిక బాధ్యత వుందా? హోం మంత్రి గారు నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయవలసివుందని నేను భావిస్తున్నాను. ఎందుకంటే గతంలో లాల్‌బహదూర్ శాస్త్రి గారు రైల్వే మంత్రిగా వున్నపుడు, ఎక్కడో ఒక సంఘటన జరిగితే దానికి తాను నైతిక బాధ్యత వహించి వెంటనే వారు రాజీనామా చేసిన సంఘటనను తమ దృష్టికి తెస్తున్నాను.

ఈ రాష్ట్రంలో గతంలో సుప్రీం కోర్ట్ కాలేజీలు ఇవ్వడం రూల్సుకు విరుద్ధమని ఒక మాట అంటే ఇక్కడ వున్న కాంగ్రెసు ముఖ్య మంత్రి గారు జనార్దన రెడ్డి గారు రాజీనామా చేసి నైతిక విలువలను కాపాడారని గుర్తు చేస్తున్నాను. కానీ ఈ

ప్రభుత్వానికి స్వయానా పోలీసులు దళితుడు సరుకులు యిచ్చినందుకుగాను డబ్బు అడిగితే అతనిని హత్య చేసినందుకు కనీస నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలి. ఆ విధంగా చేసి ప్రజలకు నైతిక స్థైర్యాన్ని కల్పించాల్సి వుంది . కానీ హోమ్ మంత్రి గారు దానికి ఏమీ స్పందించకుండా, నిమ్మకు నీరెత్తినట్లుగా ఉన్నారు. ఏదో అక్కడ వున్న ఒక కానిస్టేబుల్ ఎపిఎస్‌పి హెడ్ కానిస్టేబుల్ ఏదో చేశారని తప్పించుకునే మార్గంగా వుంది. మరి కూర్చుని మంత్రి గారు నవ్వుతున్నారు.

ఈ రాష్ట్రంలో ఉన్న దళితులకు, గిరిజనులకు న్యాయం చేస్తారా? ఆ ఆలోచన వారికి వుందా? దళితుల యొక్క మాన, ధన, ప్రాణాలకు రక్షణ యిచ్చే ఆలోచన వారికి వుందా? కనీసం ఆ ఆలోచన అయినా వుందా అని మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

అందువల్ల ఇప్పటికైనా సరే మన హోం మంత్రి గారు వెంటనే నైతిక బాధ్యత వహించి రాజీనామా చేసి, దళితులకు ధైర్యం కలిగించాలని, ఆ విధంగా ఒక కొత్త ఒరవడి కల్పించాలని తమ ద్వారా రాష్టంలోని రెండు కోట్ల మంది దళితులకు మేము ఉన్నామని చెప్పే విధంగా ఈ కార్యక్రమం తీసుకోవాలని కోరుతున్నాను. ఈ ప్రభుత్వానికి ఈ విషయమ్మై చీమ కుట్టినట్లయినా లేదు. దళితుల మీద దాడులు జరగడాన్ని ప్రోత్సహిస్తున్నారా? మానభంగాలు, అత్యాచారాలు చూసినట్లయితే పోలీసులను ప్రోత్సహిస్తున్నట్లుగా వుంది.

అధ్యక్షా, నేను ఒక విషయం మనవి చేస్తాను. మహబూబ్‌నగర్ లో ఈ విధమైన సంఘటనలు తరచుగా జరుగుతున్నా కూడా అలా చేసిన వారిని ప్రభుత్వం వెనుకవేసుకు వస్తున్నది. కనుక వెంటనే ఈ ప్రభుత్వం, హోం మంత్రి గారు తాము నైతిక బాధ్యత వహించి రాజీనామా చేసి గిరిజనులకు స్థైర్యం కల్పించవలసిందిగా , ఆ బాధ్యత వారికి వుందని మీ ద్వారా ప్రభుత్వాన్ని డిమాండు చేస్తున్నాను. ఈ విధంగా ఎన్నో సంఘటనలు ఈ రాష్ట్రంలో జరుగుతున్నాయని మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తెస్తున్నాను.

ఈ రోజు మహబూబ్ నగర్ జిల్లాలో అక్కడ వున్న జిల్లా మంత్రి గారు మొత్తం పోలీసులను తన చేతులలో పెట్టుకుని కాంగ్రెసు కార్యకర్తల, గిరిజనుల మీద, దళితుల మీద ఎన్నో అత్యాచారాలు చేయించడానికి పూనుకొనే కార్యక్రమాలను చేపడుతున్నారు. వెంటనే ఈ హోం మంత్రిగారు ఈ రాష్ట్రంలో జరిగిన ఈ విధమయిన సంఘటనలకు నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని మనవి చేస్తున్నాను.

మన ముఖ్య మంత్రి గారు ఎప్పుడూ మాటలు చెపుతూనే వుంటారు. ఆయన మాటలు చెపుతారు తప్ప చేతలలో ఒక్క కార్యక్రమమూ చేయరు. జస్టిస్ పున్నయ్య గారి కమిషన్ యిచ్చిన సూచనలను తు.చ తప్పకుండా పాటిస్తామని అన్నారు. కానీ ఇక్కడ ఒక్క సూచనను కూడా పాటించిన సంఘటన లేదు. కనీసం సభలో కూడా చర్చించలేదు. ఎస్.సి, ఎస్.టి కమిషనును ఏర్పాటు చేస్తామన్నారు. కానీ ఇంతవరకూ దాని గురించి మాట్లాడిన సందర్భాలు లేవు. ఈ ప్రభుత్వం దళిత వ్యతిరేక కార్యక్రమాలను , దళితులపై జరిగే అరాచకాల మీద ఎటువంటి కార్యక్రమం తీసుకోవడం లేదు. ఎటువంటి శ్రద్ధా తీసుకోకుండా, అది తన పబ్బం గడుపుకుంటూ వుంది. వెంటనే హోం మంత్రి గారు నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ జి.జయపాల్ యాదవ్ :- అధ్యక్షా, బడుగు, బలహీన వర్గాలకు ముఖ్యంగా ఎస్‌సి, ఎస్‌టి, వుమెన్ మైనారిటీస్‌కు నిజమైన స్వాతంత్ర్యం వచ్చింది తెలుగు దేశం ప్రభుత్వం హయాములోనే. 1994 సంవత్సరం తరువాత పరిస్థితిని, అంతకు

ముందున్న దానితో పోలిస్తే ఈ లాంటి సంఘటనలు చాలా అరుదుగా వున్నాయి. సంఘటనలు జరిగినపుడు ప్రభుత్వం స్పందించిన తీరు అనూహ్యంగా వుందని గౌరవ సభ్యులు గమనించాలని మీ ద్వారా చెబుతున్నాను.

ముఖ్యంగా ఇటీవల మహబూబ్ నగర్ జిల్లాలో జరిగిన సంఘటనలు చాలా దురదృష్టకరమయినవి. ఈ నెల 1 వ తేదీన కొత్తూరు పారిశ్రామిక వాడలో 'తిరుపతి ఉద్యోగి లిమిటెడ్ ' కు సంబంధించినటువంటి సి.ఇ.ఒ , పవన్ గారి పైన , మిగతా నలుగురైదుగురి పైనా చేసిన దౌర్జన్యాన్ని అందరం ఖండించడం జరిగింది. అదే విధంగా మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన కల్వకుర్తి నియోజక వర్గం, నా సొంత నియోజక వర్గం . దానికి నేను శాసన సభ్యునిగా ప్రాతినిధ్యం వహిస్తున్నాను.

పూర్వపు ఆమన్‌గల్ పంచాయతీ సమితి, ప్రస్తుత ఆమనగల్ మండలంలో ఉన్న మైసి గండి గ్రామం ఎంతో ప్రాధాన్యం సంతరించుకున్నది. అక్కడ మైసమ్మ అనే దేవత వుంది. వేలాది మంది భక్తులు ప్రతి రోజూ ఆ దేవతను సందర్శిస్తారు. ఆదివారం నాడు సుమారు 20 వేల మంది భక్తులు వివిధ ప్రాంతాల నుంచి వివిధ జిల్లాల నుంచి రాష్ట్ర వ్యాప్తంగానే కాకుండా, ఇతర రాష్ట్రాల నుంచి కూడా వచ్చి సందర్శిస్తారు. అదేవిధంగా గురువారం నాడు కూడా చాలా మంది భక్తులు వస్తారు. అక్కడ భక్తులకు అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఇంత పెద్ద ఎత్తున భక్తులు వస్తున్నారని చాలా ప్రాశస్త్యం కలిగిన ప్రాంతమని గౌరవ ముఖ్య మంత్రి గారు మేము కోరిన వెంటనే ఫుడ్ ఫర్ వర్క్ క్రింద కోనేరు నిర్మాణానికి, దేవాలయ నిర్మాణానికి, సిమెంట్ రోడ్ కొరకు ఒక కోటి రూపాయలను శాంక్షన్ చేశారు.

అలాగే సిజిఎఫ్ నుండి ముఖ్య మంత్రి గారు వెంటనే రూ.20 లక్షలను మంజూరు చేశారు. అది చాలా పవిత్రమైన దేవాలయం . ఇంత మంది భక్తులు వస్తూ వుంటే ఎంతో శ్రద్ధ తీసుకుని అక్కడి దేవాలయ కమిటీ వారు భక్తుల సౌకర్యార్థం ప్రయత్నాలు చేస్తున్నారు.

మొన్న 11 వ తేదీన జరిగిన సంఘటనను మానవతా వాదులందరూ ఖండించారు. ప్రతి పౌరుడూ కూడా ముక్తకంఠంతో ఖండించాడు. ఎవరూ వారిని క్షమించవలసిన అవసరంలేదు. 11 వ తేదీన మా మహబూబ్ నగర్ డిఆర్‌డిఏ గవర్నింగ్ బాడీ సమావేశంలో వున్న మాకు రాత్రి 9 గంటలకు సమాచారం అందింది. మేము వెంటనే అక్కడ వున్న కలెక్టరుతో మాట్లాడటం జరిగింది. వెంటనే ఎస్‌పితో మాట్లాడితే వెంటనే ఆయన సంఘటనా స్థలానికి ఆమనగల్ చేరుకున్నారు. డిఎస్‌పి గారు కూడా అక్కడికి చేరుకున్నారు. మరి ఆ రాత్రి అక్కడ బీమా నాయక్‌ను పోలీసు కానిస్టేబుల్స్, వారి మిత్రులు కొందరు కలసి కొట్టినందువల్ల వారు చనిపోయారు. వారు రాస్తా రోకో కూడా చేశారు. అయితే ఆమనగల్‌కు సంబంధించిన శ్రీనివాస్ అనే అబ్బాయి బజారు కంట్రాక్ట్ తీసుకోవడం జరిగింది. ఆయనకు స్నేహితులు అయిన శాంతయ్య గౌడ్, శ్రీనివాస్ ఇద్దరు కానిస్టేబుల్స్‌తోబాటు యింకా కొందరు ఆమనగల్ ప్రాంతానికి సంబంధించిన వారు ఆ ప్రాంతానికి, అక్కడ విందు కొరకు దేవాలయం వద్దకు పిలిచారు. వారు భీమా నాయక్ వున్న కిరాణా షాపులో సామానులు తీసుకుని వారు భోజనం, విందు చేసుకొన్నారు. వారు విందు చేసుకుని వెళ్లబోయే ముందు ఆ సామానుకు సంబంధించిన డబ్బులు యివ్వమని అడిగితే , మేము పోలీసు కానిస్టేబుల్స్‌మి అనే ఉద్దేశ్యంతో కొంత గర్వంతొ బీమా నాయక్‌ను వారు కొట్టడం జరిగింది. వెళ్లి వారిని విడిపించడానికి కొంతమంది లంబాడీ మిగతా యువకులు మధ్యలో వెళితే వారికి కూడా అంటే అలా వెళ్లిన అయిదు మందికి వాళ్లు కొట్టడం మూలంగా దెబ్బలు తగిలాయి. ఆయన భార్య కూడా అడ్డం వెళితే ఆమెను కూడా కొట్టడం దురదృష్టకరం . అతనిని ఇటుక పెళ్లతో గుద్దితే అతను అక్కడికక్కడే స్పృహ తప్పి పడిపోయాడు.

మ. 12.20

అతన్నీ వెంటనే, ముగ్గురు మిత్రులు ఒక జీపులో కడ్తాల్ హాస్పటల్‌కు తీసుకొనిపోయే సమయంలో మార్గ మధ్యంలో భీమానాయక్ చనిపోయాడు. వెంటనే అతని శవాన్ని తీసుకొని వచ్చి శ్రీశైలం రోడ్డులో పడుకోబెట్టి కోపోద్రిక్తులైన గిరిజనులు అ మార్గంలో వచ్చే మొత్తం వాహనాలను నిలిపివేసి రాస్తారోకో చేయడం జరిగింది. మేము ఎస్.పి. గారిని మైసిగండి పోయి అక్కడ ఫౌండర్ ట్రస్టీ పంచానాయక్ ఉన్నారు వారిని కలవండి అని చెబితే వారు పోయి ప్రజలను శాంతింపచేసి తప్పకుండా దోషులపైన శిక్ష ఉంటుంది, చర్యలు తీసుకుంటాము అని ఒప్పించి రాస్తారోకోను విరమింప చేయడం జరిగింది. 12వ తేదీనాడు కల్వకుర్తి హాస్పటలకు భీమానాయక్ డెడ్ బాడీని తీసుకొనివచ్చి పోస్టు మార్టమ్ చేయించి, మైసిగండికి నేను మా ఎం పి గారు డా.జగనాధమ్‌గారు, జిల్లాకలెక్టరుగారు వెంటనే బయలుదేరి భీమానాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించాము. భీమానాయక్ భార్యకు ప్రభుత్వ పరంగా లక్షా 50 వేల రూపాయల ఎక్స్‌గ్రేషియా చెక్‌ను కూడా అక్కడే అందచేయడం జరి గింది. దానితోబా టు ఆమన్‌గల్ ఎంఆర్ఓకు చెప్పి నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్ క్రింద ఇచ్చే 10 వేల రూపాయలును వారి తల్లిదండ్రులకు అందివ్వడం జరిగింది. అక్కడ నుంచి శవాన్ని మైసిగండి తీసుకొని వచ్చి దహన క్రియలు చేశారు. 11వ తేదీ రాత్రి మా జిల్లా మంత్రివర్యులు జనార్దనరెడ్డిగారికి, చంద్రశేఖరుగారికి, రాములుగారికి సమాచారం తెలియచేశాము . హోం మంత్రిగారికి, ముఖ్యమంత్రిగారికి సమాచారం అందచేశాము. వారు వెంటనే స్పందించి చెప్పడంతోటే మేము అక్కడకుపోయి వారి కార్యక్రమంలో పాల్గొని దహన సంస్కారాలు చేయడానికి అన్నీ విధాల ప్రయత్నం చేయడం జరిగింది. 12 వ తేదీనాడు నక్సలైట్ల సమస్య మీద అఖిలపక్ష సమావేశం ఉండడం వలన ముఖ్యమంత్రిగారు, హోం మంత్రిగారు రాలేని సందర్భం . హోం మంత్రిగారు ఇబ్రహీం పట్నం నియోజకవర్గంలోని తుక్కుగుడ వాస్తవ్యులు, కర్తాలకు అతి సమీపంలో ఉన్నారు. వారు ఆ ప్రాంతానికి చిరపరిచయస్తులు వారికి అన్నీ విషయాలు తెలుసు. వారు 13వ తేదీనాడు మాతోటు మైసిగండి గ్రామాన్ని సందర్శించారు. చనిపోయినటువంటి భీమానాయక్ కుటుంబాన్ని పరామర్శించి వారికి ఉన్నటువంటి ఇద్దరు చిన్న పిల్లలకు చెరొక లక్ష రూపాయల చొప్పున బ్యాంక్‌లో డిపాజిట్ చేయడానికి ప్రభుత్వ పరంగా వారు ఇవ్వడం జరిగింది .వారికి భూమిలేదు జీవనోపాధి లేదు కాబట్టి ప్రభుత్వం పరంగా5 ఎకరాలు భూమిని ఇవ్వడానికి ప్రభుత్వం అంగీకరించింది. వారికి ఇల్లు లేదు కాబట్టి వారికి నలుగురు అన్నదమ్ములు, తల్లిదండ్రులు ఉన్నారు కాబట్టి ఐవైై క్రింద ఐదు ఇళ్లు కూడా వెంటనే ప్రకటించడం జరిగింది. చచ్చిపోయిన వ్యక్తిని తేలేము కనుక మానవతా దృక్పదంతో ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రకటించడం జరిగింది. భీమానాయక్ భార్య పేరు మంగమ్మకు, ప్రభుత్వ పరంగా ఒక ఉద్యోగం ఇవ్వడానికి ప్రభుత్వం అంగీకరించింది. ఇద్దరు పోలీసు కానిస్టేబుల్సును ఆర్టికల్ 311 క్రింద వారిని వెంటనే సర్వీస్ నుంచి డిస్‌మిస్ చేసి జుడిషియల్ రిమాండ్‌కు పంపించడం జరిగింది. ఇంకా వారి స్నేహితులు 5గురిని అరెస్టు చేసి పోలీస్ రిమాండ్‌కు పంపించడం జరిగింది. ఈ విధంగా వారి కుటుంబాన్ని ఆదుకోడానికి ప్రభుత్వం ఉదారంగా ముందుకు వచ్చి సహాయం అందించడం జరిగింది. కొత్తూరు పారిశ్రామిక వాడలో జరిగినటువంటి సంఘటనలో ప్రభుత్వం ఎక్కడ కూడా ఉపేక్ష చేయలేదు, నిర్లక్ష్యం చేయలేదు. పారిశ్రామిక వేత్తలు బట్టలు ఊడతీసి నడిరోడ్డు మీద కొట్టిన ఎస్.ఐ.లు జావీద్, ముత్తయ్యలను ప్రభుత్వం వెంటనే సస్పెండు చేయడం జరిగింది. కొత్తూరు సంఘటనలు కాని, మైసిగండి సంఘటనలు కాని సిబిసిఐడి విచారణ కొరకు ఆదేశించి , దానికి సంబందించి రిపోర్టును డిజిపి ప్రభుత్వానికి అందచేయడం జరిగింది. రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రజలందరిని ఆదుకోడానికి ప్రభుత్వ పరంగా అన్నీ చర్యలు చేపట్టడం జరుగుతోంది. రెడ్యానాయక్‌గారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వమా, పోలీసుల రాజ్యమా అని చెప్పడం జరిగింది. ఇది ప్రజాప్రభుత్వమే, ఈ ప్రభుత్వం అందరి ప్రాణాలకు రక్షణ కల్పిస్తుంది , శాంతిభద్రతలు కల్పిస్తుంది, ఆ దిశలోపయనిస్తుంది చెప్పి రెడ్యానాయక్‌గారికి తెలియచేస్తున్నాను. అదే విధంగా తెలుగుదేశం పార్టీకి పోలీసులు ఒత్తాసులు పలుకుతున్నారు,పోలీసు సపోర్టుతో ఎన్నికల్లో గెలుస్తున్నారని చెప్పడం జరగుతుంది. పోలీసు సపోర్టు కాదు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలవల్ల అన్నీ వర్గాలకు, మతాలకు, కులాలకు అన్నీ కార్యక్రమాలు అందించడంవల్ల ప్రజలందరూ ఆమోదించడం జరుగుతోంది. ఈ ప్రభుత్వాన్ని ఎన్నుకోడానికి పార్టీ ద్వారా నిలబెట్టిన అభ్యర్థులను ప్రజలు ఓట్లు వేసి గెలిపిస్తున్నారు. బలవంతంగా కాని, పోలీసుల సహకారంతో కాని గెలవడం లేదని మీ ద్వారా తెలియచేస్తున్నాను.

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ఇది ఎక్కడ సాంప్రదాయం అండీ, ఇది సాంప్రదాయమా? అధ్యక్షా, 304 క్రింద నోటీసు ఇచ్చింది మేము. అతను సిగ్నిటరీ కూడా కాదు. ఈ హౌస్‌ను కండక్టు చేసే పద్ధతి ఏమిటి? మేము ఇచ్చిన నోటీసుకు ఆయన గంటల కొద్దీ మంత్రి సమాధానం చెప్పినట్టు చెబుతావుంటే మీరు చూస్తూ ఎలా చేస్తావుంటే, ఇది పద్ధతా అండీ?

మిష్టర్ డెప్యూటీ స్పీకర్: వాళ్ల నియోజక వర్గం కనుక పార్టీ పరంగా వారికి ఇవ్వడం జరిగింది.

డా. వై. ఎస్ .రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, మేము క్లారిఫికేషన్ అడిగితే కనీసం మావైపు తిరిగి జవాబు చెప్పేదన్నా నేర్చుకోండి , మరీ అన్యాయంగా వుంది . గడిచిన 10,15 నిముషాల నుంచి వారు మాట్లాడుతున్నారు. 304 మాది, సిగ్నటరీ కూడా కాదు. మీరు ఎలా చేస్తూనే పోతున్నారు. నా డిస్‌క్రిషన్ అంటారు. ఇది పద్ధతి కాదు.

డా. ఆర్. రవీంద్రనాద్‌రెడ్డి(అలంపూర్): అధ్యక్షా, దళిత, గిరిజన, బడుగుబలహీన వర్గాల మీద దాడులు జరుగుతునే ఉన్నాయి. ప్రతిసారి అసెంబ్లీ సెషన్‌లో ఏదో ఒక ఇన్సిడెంటు జరగడం మనం ఇక్కడ చర్చిండం జరుగుతోంది. చర్చించిన ప్రతిసారి హోం మంత్రిగారిని రాజినామా కోరడం జరుగుతోనే వున్నది.
మ.12.30

కాని ఎక్కడా కూడా మార్పు రావటంలేదు. కనీసం హోంమంత్రిగారి సైకాలజీలోగాని, పోలీస్ డిపార్ట్‌మెంట్ సైకాలజీలోగాని ఎటువంటి మార్పు కనబడటంలేదు. ప్రతిసారీ హోంమంత్రిగారిని డిమాండ్ చేయటం, హోంమంత్రిగారిని రాజీనామా చేయమని కోరటం, వారేమో పరిస్థితి చక్కబరుస్తామని, సిస్టమ్‌ను స్ట్రీమ్‌లైన్ చేస్తామని, మార్పు తీసుకువస్తామని, పోలీసులను స్నేహితులుగా మారుస్తామని చెప్పటం జరుగుతోంది. వారు ఎన్ని రకాలుగా చెబుతున్నప్పటికీ నిరాటంకంగా అట్రాసిటీస్ జరుగుతూనే ఉన్నాయిగాని తగ్గలేదు. ఇంతకుముందు మాట్లాడిన సభ్యులు చెప్పారు. నేను వివరాలలోకి వెళ్లకుండా కొత్తూరు ఇన్సిడెంట్ కొంత చెప్పదలచాను. ఒక పారిశ్రామికవేత్త యు.పి.నుండి కొత్తూరు రావటం జరిగింది. మన ప్రాంతాన్ని పారిశ్రామికం గా అభివృద్ధిచేయటానికి గాని, కొంత స్వార్థంతోగాని వారు ఇక్కడకు రావటం జరిగింది. అభివృద్ధి చేయాలనే తలంపుతో వచ్చిన వారిపైన దాడులు జరిగాయి. పారిశ్రామికవేత్తను నగ్నంగా ఊరేగింపు చేశారు. అతని మీద దౌర్జన్యం చేసిన పోలీస్ ఆఫీసర్‌కు బహుమతి ఇస్తున్నారు. అతని వైపునుండి ఎటువంటి స్పందన లేకపోతే, యు.పి.నుండి మంత్రులు అతని గురించి ఆరా తీయకపోతే ఏమి జరిగి ఉండేదో ఒక్కసారి ఊహించాలి. మైసగండి విషయం కూలంకషంగా చెప్పారు. నలుగురు అమాయకులను రెం డు నెలలపాటు జైళ్లలో ఇంటరాగేషన్ పేరుతో ఉంచి నానా చిత్రహింసలకు గురిచేశారు. చనిపోయారనుకున్నవారు బ్రతికిరావటం జరిగింది. ఈ విషయంలో కోర్టు suo-motu గా డైరెక్షన్ పాస్ చేయటం జరిగింది. కర్నూలు జిల్లాలో సోమయాజులుపల్లిలో జరిగింది. ఇంటరాగేషన్, ఎంక్వయిరీలు చరిత్రలోని మధ్యయుగ కాలాన్ని తలపిస్తున్నాయిగాని ఎక్కడా కూడా సైన్స్ అండ్ టెక్నాలజీ ఉపయోగం కన్పించటంలేదు. ఇటువంటి పరిస్థితులు ఇంకా కొనసాగుతున్నాయంటే మనం సిగ్గుతో తలవంచుకోవాలి. మనం హైటెక్ ఉపయోగిస్తున్నాము, ఫింగర్ ప్రింట్స్ ఉపయోగిస్తున్నాము, ఫోరెన్సిక్ ల్యాబ్స్ ఉపయోగిస్తున్నాము. కాని చివరకు ఏమవుతుంది?

సైకాలజీ ప్రకారం పోలీసుల మనస్తత్వాన్ని విశ్లేషిస్తే రెండు రకాల పోలీసులు మనకు కనపడతారు. ఎస్.పి. వంటి ఉన్నతస్థాయి అధికారులు ఇచ్చిన ఇన్ఫర్మేషన్‌ను వాస్తవంగా నమ్మి చర్యలు తీసుకుంటారు. రెండవ రకం పోలీసులు ఎటువంటి ఇన్ఫర్మేషన్‌ను నమ్మకుండా స్వయంగా వారు విచారణలో కనుగొన్న ఇన్ఫర్మేషన్ పైననే ఆధారపడినవారు. ఈవిధంగా రెండు రకాల పోలీసు అధికారులు ఉన్నారు. వీరిరువురూ ప్రమాదకరమే. అయితే కొంతవరకు స్వయంగా పరిశీలించి, స్వయంగా ఎంక్వయిరీచేసి కనుగొనినచో ఇటువంటి ఆపదలు, ప్రమాదాలు రావు. ఈనాడు పోలీసు డ్రెస్ వేసుకుంటే, పోలీసుగా భర్తీకాగానే

తామున్నింటిలో సుపీరియర్స్ అని, తమ డ్రెస్ చట్టమని, తామెవ్వరికీ భయపడవలసిన అవసరం లేదనే విధంగా వ్యవహరిస్తారు. దళితుల మీద, గిరిజనుల మీద, వీకర్ సెక్షన్స్ మీద ఎటాక్స్ జరుగుతున్నాయి. వీటిని ఖండించాలి. అంతేకాదు, ప్రధానంగా పోలీసు వ్యవస్థను సమూలంగా ప్రక్షాళనచేయాలి. మనం పోలీసులను భర్తీచేసేప్పుడు ఫిజికల్ టెస్ట్స్, రిటెన్ టెస్ట్స్, తరువాత ఓరల్ టెస్ట్స్ పెడుతున్నాము. కాని విదేశాలలో ఫిజికల్ టెస్ట్ చేసిన తరువాత సైకాలజీ టెస్ట్ ఉంటుంది. అభ్యర్థి శాడిస్టిక్‌గా, క్రిమినల్‌గా ఆలోచిస్తున్నాడా అనేది కూడా చూస్తారు. ఈ విషయం తెలుసుకునేందుకై వారికి సైకాలజీ టెస్ట్ నిర్వహిస్తారు. అందులో పాస్ అయితేనే భర్తీచేస్తారు. కాని ఇక్కడ మాత్రం పోలీసు రిపోర్ట్ మాత్రమే అడుగుతున్నారు. పోలీస్ రిపోర్ట్‌లను ఏవిధంగా మేనేజ్ చేస్తున్నారో మనందరకూ తెలుసు. ఎంక్వయిరీకి వచ్చినప్పుడు లంచం ఇస్తారు. పోలీస్ రిపోర్ట్‌ను సజావుగా కాకుండా అనుకూలంగా మార్చుకునే పరిస్థితి ఈనాడు ఉన్నది. ఫిజికల్ టెస్ట్, రిటన్ టెస్ట్‌ల మాదిరిగా సైకాలజీ టెస్ట్‌ను కూడా ఏర్పాటుచేయాలి. Odd behaviour, sadistic mentality ఉన్నవారిని దూరంగా ఉంచవలసిన అవసరం ఉన్నది.

పోలీసులకు రెగ్యులర్ ట్రైనింగ్ ఇప్పించవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని గతంలో చెప్పాను. ఈమధ్యన డ్రిల్ చేయటం కొంతవరకు కన్పిస్తుంది. ఇంకా వారి కడుపులు తగ్గవలసిన అవసరం ఉన్నది. 10 అడుగుల దూరం పరిగెత్తలేరు. దొంగలు దొరకటంలేదు. ఇటువంటి పరిస్థితులు పోలీసు వ్యవస్థలో కన్పిస్తున్నాయి. ఈ వ్యవస్థను మార్చాలి, సెలక్షన్‌లో మార్పు రావాలి. ఒక హరిజనుడుగాని, గిరిజనుడుగాని చనిపోతే ఎమ్.ఆర్.ఓ. చెక్ తీసుకుని రెడీగా ఉంటాడు. వారికేదో సహాయం చేస్తున్నామని వీరు భావిస్తారు. నజరానా ఇస్తున్నామనే పద్ధతిలో కాకుండా చనిపోయారనే బాధతో చూడాలి. ఈమధ్యన చనిపోయిన భీములు అనే వ్యక్తి భార్య రమ ఒక స్టేట్‌మెంట్ ఇచ్చింది. చనిపోయిన తన భర్త ప్రాణం ఇవ్వమని కోరింది. ఆమె స్టేట్‌మెంట్ మనందరికీ కనువిప్పు కావాలి. మనందరం ఆలోచన చేయవలసిన స్టేట్‌మెంట్ అది. ప్రాణం కోట్ల రూపాయలకంటే ఎక్కువ విలువైనది. పోలీసులు మైత్రీ సంఘాలు ఏర్పాటుచేశారు. అయితే అందులో వారి మెంబర్స్ మాత్రమే ఉంటున్నారు. వీరి హిస్టరీ షేర్‌చేసుకునేవారు, వీరి బంధువులు మాత్రమే మైత్రీ సంఘాల్లో సభ్యులుగా ఉంటున్నారు. వారి సొంత మెంబర్స్‌కొరకు ఈ ఏర్పాట్లు చేసుకున్నారు. పోలీసు వ్యవస్థను కూలంకషంగా ఓవర్‌ఆల్ చేయాలి. హోంమినిస్టర్‌గారు ప్రతిసారీ సస్పెండ్ చేస్తామని అంటున్నారు. మీకు బుద్ధిలేదని మమ్మల్ని అనేకంటే వ్యవస్థను ఏవిధంగా ప్రక్షాళన చేస్తారో చేయండి. పోలీసు వ్యవస్థను ప్రక్షాళన చేసి బీదవర్గాలవారిని కాపాడండి. పోలీసులనుండి వారికి రక్షణ కల్పించండి. పోలీసు భక్షణనుండి మమ్మల్ని కాపాడండని వారు ముక్తకంఠంతో కోరుతున్నారు. వారిని కాపాడటానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారో చెప్పాలని హోంమంత్రిగారిని కోరుతున్నాను.

SRI ASADUDDIN OWAISI: Mr.Deputy Speaker Sir, I thank you for giving me this opportunity. After going through the reply given by the Hon'ble Home Minister, I find that he is very shy to admit that police excesses have been committed on SCs, STs, Women and minorities. Not even a single incident was mentioned here. He has given a clean chit once again to his Government and his Department. So many instances were reported in the newspapers recently. The Hon'ble Minister for Home has gone to a particular district and taken some action over there. That could have been mentioned here. But unfortunately, the Home Minister is not answering as a Home Minister, but answering as a spokesperson of the Police Department.

Sir, I would like to bring one incident to the notice of the Hon'ble Minister for Home that on 12th February, 2002 one incident took place in your own Ranga Reddy district, wherein at Kulakacherla in Pargi Assembly Constituency on the morning of 9th under the leadership of one Prahlada Rao, Sarpanch, one Satyanarayana Reddy and one Narayana, MPTCs some people wrote some slogans on majority community houses that Babri Mosque should be built and you must choose Babri Mazjid or Ram and if you do not build Babri Mosque you must leave India. One Police Constable by name Parandhamulu took one Muslim by name Saheb Hussain and asked him to white-wash the walls after the incident took place. Immediately on 10th morning walls were white-washed and slogans were covered. Narayana, Parhlada Rao and Satyanarayana Reddy along with 30 to 40 people gathered at Kulakacherla cross-roads. There were about 10 to 15 muslim shops . Immediately they started ransacking the shops and muslims were beaten black and blue. One person who came to attend a

marriage there got severe thrashing by the mob. He went and hid himself under a lorry. He was taken out from there and beaten up. An elderly person was also beaten up. He is still in the hospital. All the muslim shops were ransacked. The mob threatened to send the people outside the country and raised slogans to build Ram Mandir. Despite this the police people were just standing over there. My demand is that why they have not arrested the miscreants, whether any cases were booked and if so under what sections. There are Sections 307, 147 and 148 of IPC. Unless and until you take stringent action against the unsocial elements you cannot do justice. What sort of message are you sending by this?

Sir, moreover, the minorities of Andhra Pradesh including muslims feel insecure for the reason that Telugu Desam has the unholy alliance with BJP. That feeling is there. When these incidents happen day in and day out what is the security to the muslims here? You say that the Government invoked Art. 311(2) of the Constitution of India whenever necessary. Do you have a mechanism to control such incidents? What is that mechanism? I totally condemn the incident happened in Kothur. The police have no right to beat the persons. They have to follow the Supreme Court guidelines for this. Recently the Supreme Court gave certain guidelines as to what sort of action should be taken. Nobody can beat the other person. I would like to know from the Home Minister as to what sort of justice he is rendering. In the Kothur incident one Javed, S.I. was suspended. The guilty should be punished. There are no two things about it. But I would like to know from the Home Minister as to what justice he is practising. I was attacked as an MLA by police people in the past. I gave a complaint against them. FIR was filed against one Damodaram and Srinivas as Accused 1 and 2. Why did you not take action against them? Why did you not suspend them? A muslim SI is immediately suspended. You issued orders for his suspension. Is there one rule for muslims and another rule for majority community? This is what your Government is practising. You answer this. What is the message sent by this? In Kothur incident the Home Minister said that immediately he would suspend the police official. O.K., no problem. That is your prerogative. But immediately you have to enquire who are the real culprits. Impulsively you have taken a decision.

Sir, the Police Commissioner went to a particular place where certain properties were encroached. Immediately the Police Commissioner has taken the powers of Wakf Board and said that he would regularise them and they have to pay Rs.100/- or Rs.200/-. Who has given powers to him? Is it Indian Penal Code? Is it Constitution of India? What is the Wakf Board doing when the Commissioner said that he would regularise them? He has no power to say that he will demolish it. Under what rule your depatment is working? Sir, that is why I very strongly say with full responsibility that the police department has hijacked the political system. Sir, who are the Mythri Committee members? Why don't you close the rowdy sheeters of Hyderabad and Secunderabad? Please look into all these things. You cannot control your own department. There are many incidents where the Home Minister privately admitted that it cannot be controlled. Please say it openly. Why in private conversation? You can go on record that these people cannot be controlled and your own people cannot be controlled. Sir, the feeling of insecurity is there among muslims since you have alliance with BJP. I would like to say that Viswa Hindu Paishad is taking people of Andhra Pradesh to Ayodhya. They are openly coming. Recently Sri Bokadia came three days back and issued a statement inciting the communal hatred. What action have you taken against him? They are openly telling that on 23rd they are going to perform Poornahuthi. What is your police department and intelligence department doing? They are eating tax-payer's money. About 50 to 60 people are going to Ayodhya everyday from Secunderabad railway station and Nampally railway station. What are you doing to stop them? I would like to inform the Home Minister that more than the physical attacks it is the psychological attack which is more important. People should live peacefully. Mentally also that fear should not be there. Please ensure that the things which I mentioned are taken care of. In Pargi incident you immediately take action. But on the other hand there are so many such incidents where you do not want to take action. Recently one Haneef was killed in encounter. You say he belongs to Bombay mafia. His right hand is polio-affected. His left hand also is affected. How can a person affected by polio, who cannot move his right hand properly take part in such incidents? No doubt he comes from Mumbai. I know that. But how can you go on killing people? Where is the end to all this violence? The Home Minister should understand this. There should be an end to all this. I request him to please respond to all these points

as a Home Minister of the State but not as a Telugu Desam member. You have to know that you are heading the Department. But we expect lot of things from you. I request the Home Minister please to respond to all these points which I mentioned. Thank you, Sir.

మ.12.40

శ్రీ నోముల నరసింహయ్య: అధ్యక్షా, గౌ. హోమ్ మంత్రి గారు ఈరోజు 304కు సమాధానంగా ఇచ్చిన స్టేట్మెంట్ఒకసారి చూసినట్లయితే చాలా ఆందోళనకరంగాను, బాధాకరంగాను ఉంది. ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల అట్టి సంఘటనలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయన్నారు. నేనుఆ విషయాల గురించి చాలా దూరం కూడా పోవడం లేదు. కాని గత రెండు నెలలలో జరిగిన సంఘటనలు ఒకసారి గమనిస్తే 17 జిల్లాలలో 57 సంఘటనలు జరిగాయి. ఎస్సెషలీ దళితులు ఏడుగురు హత్య చేయబడ్డారు. ఇద్దరు ఆత్మహత్యకు గురికాబడ్డారు. మరో ఇద్దరు జన్మభూమి సాక్షిగా ఆత్మహత్యా ప్రయత్నం చేశారు. ఎందుకంటే వారికి అవమానం జరిగింది దానికి మన పోలీసులు ప్రాపర్గా రెస్పాండ్ కాలేదని ఆత్మహత్యా ప్రయత్నం చేశారు. ఈ స్టేట్మెంట్ మేము రిటన్గా ఇచ్చాము. అది పేపర్లలో కూడా వచ్చింది. కాని ఆ విధంగా పేపర్లలో వచ్చిన విషయాలు కాని ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులు కాని ప్రభుత్వం సరిగా ఫాలో కావడం లేదని ఈ స్టేట్మెంటును బట్టి చూస్తే తెలుస్తుంది. ఎందుకంటే జస్టిస్ పున్నయ్య కమీషన్ రిపోర్టు వచ్చిన తరువాత దళితులను ఉద్దరిస్తాం, అంటరానితనాన్ని నిర్మూలిస్తాం అని చెబుతున్నారు కాని..... దానిని ఆచరణలో చూపడం లేదు.

మ 12.50

ప్రభుత్వం వైపు నుంచి మీ స్కిన్ను మీరు కాపాడుకోవడం కోసం చేస్తున్న ఒక కుటిల ప్రయత్నం ఇది. ఎందుకంటే రిపోర్టు వచ్చిన తర్వాత, నిన్న గాక మొన్న జరిగిన దానిపై మీరు తీసుకున్న చర్యలు ఇవి. పెద్దలు చేస్తున్న వాటికి ఏమీ వుండదా? ఆరుట్ల గ్రామంలో, మీ డిఐజి కారు డ్రైవర్గా పని చేస్తున్న వ్యక్తి భార్యపై ప్రక్కింటి వాడు అత్యాచార ప్రయత్నం చేశాడు, ఇది జరిగింది ఎన్నడో కాదు, మొన్న హౌస్ అయిపోయిన తర్వాత జరిగింది. ఇవన్నీ రీసెంట్గా జరిగిన ఇన్సిడెంట్స్ . మైత్రీ సంఘాలు, ప్రజా దర్బారుల్లో జరుగుతున్న గొప్ప విశేషాలు ఇవి. అధ్యక్షా, మీద్వారా మంత్రిగారికి ఒక విషయం చెప్పదలుచుకున్నాను. అయ్యా, ఇది తమరి ఒకరి బాధ్యతనే కాదు, మీ ప్రభుత్వం యొక్క ఉమ్మడి బాధ్యత, ఆ ఉమ్మడి బాధ్యతలో మీ ప్రభుత్వం విఫలమయింది.

ఒంగోలు జిల్లాకు సంబంధించి కట్టుగాని పాలెం డివిజనులో ఒక దళిత యువతి కూలీకి పోయి వస్తుంటే, శ్రీనివాస్ అనే ఒక పెత్తందారీ యువకుడు అత్యాచార ప్రయత్నం చేస్తే, విషయం ఏమిటని ఆమె తల్లిదండ్రులు అడగడానికి వెళితే అక్కడ జరిగిన గొప్ప విశేషమేమంటే, వారిని అక్కడి నుంచి తరిమి కొట్టారు. గుంటూరు జిల్లాకు సంబంధించి మరొక సంఘటన జరిగింది. ఒక దాని వెంట మరొకటి ఈవిధంగా సిరీస్గా జరుగుతున్నాయి. చెరుకూరుపాడు గ్రామంలో ఒక దళిత బాలికను అగ్ర కులానికి చెందిన చలపతిరావు అనే వ్యక్తి అత్యాచారం చేస్తే, దాని గురించి అడిగిని వారిని వారం రోజులు నిర్బంధంలో పెట్టారు. అధ్యక్షా, ఇవన్నీ వెలుగులోకి వచ్చిన సత్యాలు . అయ్యా, ఈవిధంగా జరుగుతుంటే, మీరు ఏమీ చేయకుండా వున్నారా అంటే, లేరు. అందరికంటే ముందుగానే మీరు వెళ్లి అత్యాచారాలకు గురైన బాధితులను పరామర్శిస్తున్నారు. మొన్న హత్యకు గురైన దళిత వ్యాపారి కొడుకును ఎత్తుకుని, కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్నట్లుగా వచ్చిన ఫోటోలను నేను చూశాను. అందరి కంటే మీరే ముందుంటున్నారు, కాదనడం లేదు. అయితే మీరు తీసుకుంటున్న చర్యలు ఎటువైపు పోతున్నాయో చూడండి. మీ పయనం ఎటువైపు పోతుందో ఆలోచించమని కోరుతున్నాను. పత్రికలలో రోజూ జరుగుతున్న అనేక విషయాల గురించి చెబుతున్నారు. వీటికి సంబంధించి స్పెసిఫిక్గా కొన్ని విషయాలు మనవి చేస్తున్నాను. అయ్యా, తమరి పోలీసుల, పెద్దల దాడులు ప్లస్ తమరి పోలీసుల నిర్లక్ష్యం వల్ల అమాయక జనం, దళిత జనం నాశనం అవుతున్నారు, బాధలకు గురవుతున్నారు. దానికి

నిదర్శనం ఈరోజు పత్రికలలో వచ్చిన వార్త – ''ప్రాణం తీసిన అలసత్వం, పోలీసులు, డాక్టర్లే కారణం'' . దీని సారాంశం ఏమంటే, అతన్ని బాగా దెబ్బలు కొట్టారు, చచ్చిపోయిన పరిస్థితిలో వుంటే కట్టెతో అటు ఇటు జరుపుతాడు ఒక పోలీసు దొర వచ్చి. ఇంతటి దారుణమైన పరిస్థితులున్నాయి. పెద్దలు ఏదైనా చేస్తే ఎందుకు చర్యలు తీసుకోరు?

అధ్యక్షా, నిన్న గాక మొన్న నేను కోదాడలో పోలీసుల స్వైర విహారం చూశాను. ఇండియా సిమెంట్స్ కంపెనీ వారు అక్రమంగా ఎన్ఎస్పి కాలువను మూసేస్తే, ప్రతిపక్షం స్వపక్షం అనకుండా జగ్గయ్యపేట ఎంఎల్ఏ, కోదాడ ఎంఎల్ఏ ఇద్దరూ కూడా బాధితులను అక్కడికి తీసుకపోతే మూడు వందల మంది పోలీసులు అక్కడ వుండి వాళ్లను చితకబాదిన గొప్ప విశేషం అది. అక్కడేమో కావలి కుక్కలుగా వ్యవహరిస్తాం, ఇక్కడ మాత్రం చనిపోయే దాకా చూస్తాం . పెద్దలకు ఒక న్యాయం, పేదలకు ఒక న్యాయమా? నేనేదో ఉద్దేశ్యంతో చెప్పడం లేదు. దీన్ని రెక్టిఫై చేసుకోండి. ఇటువంటి వాటిని రెక్టిఫై చేసుకోవడానికి ఏనాడైనా ప్రయత్నం చేశారా? ఆ రకంగా చేసినట్లు కనిపించడం లేదు. ఎక్కడ చూసినా సరే, '' దండోరా కార్యకర్త హత్య, మహబూబ్ నగర్ జిల్లాలో దళితులపై దాడులు, తొమ్మిది మందికి గాయాలు'' అని వార్తలు వస్తున్నాయి.. ప్రతిరోజూ ఆలోచన చేస్తున్నామంటారు, ఎక్కడ చేస్తున్నారు? మీరు ఆలోచన చేస్తున్న దళితులు వేరు, చచ్చేది దళితులు, దెబ్బలు తినేవాళ్లు దళితులు – వీళ్లు వేరా? ఈ పత్రికలు మీ దగ్గరికి రావా? మేము ఇస్తున్న రెప్రజెంటేషన్స్‌ను పరిగణలోకి తీసుకోరా? పరిగణలోకి తీసుకున్నట్లయితే, వాటికి సంబంధించి స్ట్రింజెంట్ యాక్షన్ తీసుకుని వుంటే, గట్టి చర్యలు తీసుకుని వుంటే మళ్లీ ఇటువంటి సంఘటనలు చోటు చేసుకునేవా? దయచేసి మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

అయ్యా, మా ఆంబోతు తండా లక్ష్మి మాత్రం రేప్ చేయబడలేదు. మీ రిపోర్టుకు తప్పకుండా జోహార్లు అర్పిస్తున్నాను. వాస్తవంగా మూడు నెలల పాటు ఆసుపత్రిలో వున్నా ఆమె ఇంకా కోలుకోని పరిస్థితి వుంది. ఆరోజు ఒక పెద్ద మహాత్ముడు, పోలీసు ఇన్‌స్పెక్టర్ ఆమె బట్టలు మార్చేశాడు. ఆవిధంగా బట్టలు మార్చిన విషయంపై జుడీషియల్ ఎంక్వైరీ వేస్తామని ఇంతవరకూ వేయలేదు. దళితులకు, మహిళలకు జరిగిన అన్యాయాలపై జుడీషియల్ ఎంక్వైరీ వేసివున్నట్లయితే ఈ దొంగలందరూ పట్టుబడి వుండే వారు కదా. ఆ ఆరుగు జవాన్లకు రేప్ చేయమని మీరేమైనా చెప్పారా? లేదే. అందులో మీ తప్పేమి వుంది? మీరు ఏ రకమైన చర్యలు తీసుకోకపోవడం వల్ల వాళ్లు ఆ విధంగా పెచ్చరిల్లిపోతున్నారు.

పోలీసులు డీమోరలైజ్ అయిపోతున్నారని ప్రభుత్వానికి , మినిస్టర్‌గారికి బాధ వుంది. అసలు వారికి మోరల్స్ అనేవే లేకుండా పోతున్నాయి మీ సాచివేత వైఖరి వల్ల. ఆ సాచివేత వైఖరిని ఆపేయండి. లేకపోతే మీరే నష్టపోతారు. ఈమధ్య కాలంలో జరిగిన విషయాలను మనం గమనిస్తే, దళితుల సమస్యల నిర్మూలనే అసలు పరిష్కారం అని చెప్పి ''వార్త'' పత్రికలో ఒక ఆర్టికల్ వచ్చింది. జిల్లాల వారీగా మొత్తం 2329 ఘటనలు జరిగాయి. గుంటూరులో 283, కర్నూలులో 196 ఘటనలు, ఈరకంగా జరుగుతున్నాయి. పత్రికలలో వచ్చిన వార్తలను పరిశీలన చేసుకోరా? ఇది మీకు సంబంధం లేదా? మీరు ఏమైనా చేయండి, ఏవిధంగా చర్యలు తీసుకుంటారో చెప్పండి. మిగిలిన మిత్రులు కొన్ని విషయాలు చెప్పారు. హోంమినిస్టర్ బెండ్ అయిపోయాడన్నారు. ఒక్క హోం మినిస్టర్‌గారు బెండ్ కావడం కాదు, ప్రభుత్వాన్ని నడుపుతున్న పెద్దలు బెండ్ కావడం వల్లే ఈవిధంగా రాష్ట్రంలో జరుగుతున్నాయి. పోలీసులు చేస్తున్నటువంటి ఇమ్మోరల్ యాక్టివిటీస్‌ను ఒకసారి చూస్తే, అసలు రాజ్యాంగం విలవిలా ఏడుస్తున్న పరిస్థితి, గాంధీగారు ఎంత బాధ పడి వుండే వారో బ్రతికివుంటే. అయ్యా, మీరు చేస్తున్న చర్యల వల్ల ఒక్కటి కాదు, ఎక్కడ చూసినా సరే వారికి అనేక అధికారాలు ఇస్తున్నారు. మీకు కావాలనుకున్న చోటఆ అధికారాలను కర్బ్ చేస్తున్నారు, సప్రెస్ చేస్తున్నారు. మీ క్షణికమైన లాభం కోసం ఈవిధంగా చేస్తూ పోతే వ్యవస్థ కుళ్లి పోతుంది, దాన్ని ఆలోచించమని కోరుతున్నాను. సరే నా గొప్పతనం కోసం చెప్పడం లేదు గాని శాంతి భద్రతల విషయంలో బెంగాల్ ఫస్ట్ అని కేంద్ర మంత్రిత్వ శాఖ నివేదిక వుంది. దయచేసి మీరు ఏదైనా చేయండి, వేళ్లు ఊడబెరుకుతున్నామని చెబుతున్నారు, ఖబడ్దార్ అంటున్నారు, చట్టాన్ని సరిచేస్తామని చెబుతున్నారు. రోజుల వారీగా దళితుల మీద దాడులు చేసే వారిని, అటువంటి విషవృక్షాన్ని

నరుకుతున్నామంటున్నారు, కాని అది దినదిన ప్రవర్ధమానం పెరుగుతోంది. అది లా అండ్ ఆర్డర్ చర్యల్లో తీసుకున్న లోపమా? ఆ విష వృక్షం ఇగురు పెట్టకుండా ఏవిధమైన చర్యలు తీసుకోవాలో ఆలోచించండి. ఆదిశలో మీరు గట్టి చర్యలు తీసుకోకపోతే ఈ రాష్ట్రం మరో బీహార్‌లా కాబోతోంది. దళితులను రక్షించే పరిస్థితి లేదు. దళితులకు కనీస రక్షణ కల్పించడం లేదు. మీ పోలీసులు తగిన విధంగా వ్యవహరించడం లేదు. దళితులకు అన్యాయం చేస్తున్నారు, మీరు మాత్రం అన్ని విషయాలు గొప్పగా వుంటున్నాయని అంటున్నారు.

మహిళలకు, మైనారిటీలకు సంబంధించి ఎటువంటిరక్షణ లేదు. గత పక్షం రోజుల్లో మహిళలకు సంబంధించి ఎక్కడ చూసినా సరే అవమానాలు, అత్యాచారాలు జరిగినట్లు అనేక విషయాలు మన దృష్టికి వచ్చాయి. మొత్తం ప్రపంచంలో వున్న పేద మహిళల్లో 20 శాతం మంది మన దేశంలో వుంటే, అందులో 80శాతం మంది మహిళలు మనకున్నారు. ఇందులో ఎక్కువ మంది మహిళలు కుల పీడనకు, వర్గ దోపిడీలకు, లింగ వివక్షతకు గురవుతున్నారు. మైనారిటీ విషయంలో అయితే చెప్పడానికి వీలే లేదు. వాడికి భూమి లేదు. చిన్న పనులు చేసుకుని బ్రతికే వాడు, ప్రతి దానికి బలి చేస్తున్నారు. పరిస్థితులు ఈవిధంగా వుంటే విజన్-2020 కు వెళ్లే సరికి ఈరాష్ట్రం మరో బీహార్ అవుతుంది. కాబట్టి వున్న లోపాలను రెక్టిఫై చేసుకోండి. తగిన విధంగా చర్యలు తీసుకోండి, లేకపోతే అన్నింటికీ మీరే బాధ్యత వహిస్తారని మనవి చేస్తూ, నేను చెప్పిన స్పెసిఫిక్ విషయాలపై ఎటువంటి చర్యలు తీసుకుంటారో చెప్పవలసిందిగా మంత్రిగారిని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

మ.1.00

డా.పి.శంకర్ రావు(షాద్‌నగర్): అధ్యక్షా, అనుకోకుండా జరిగిన విచారకరమైన విషయం ఏమిటంటే, హరిజన గిరిజనుల పైన జరిగే అట్రాసిటీస్‌కు సంబంధించి, వారిపై జరిగే అత్యాచారాల విషయంలో పదహారవ జన్మభూమి పెట్టడం జరిగింది. అన్నిటి కంటే విచారకరమైనదేమంటే ఇది పెట్టిన తరువాత వారిపై అట్రాసిటీస్ చాలా పెరిగాయి. ముఖ్యంగా మహబూబ్‌నగర్ జిల్లాలో సుమారు 46కేసులు నమోదు అయ్యాయి. గత పదిహేను, ఇరవై రోజుల నుండి కొత్తూరులో జరిగిన సంఘటన, మైసిగండి సంఘ టన షాద్‌నగర్ డిఎస్‌పి అండర్‌లోకి వస్తాయి. అదేవిధంగా ఎన్నో కేసులు నమోదు అయ్యాయి. నా నియోజక వర్గంలో ఉరంపల్లి అనే గ్రామంలో జరిగిన సంఘటన గురించి మంత్రిగారి దృష్టికి, డిజిగారి దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ విషయం ముఖ్యమంత్రిగారి దృష్టికి కూడా వెళ్లింది. కృష్ణయ్య అనే దళిత సర్పంచ్ జన్మభూమి ప్రోగ్రామ్‌లో , ఫుడ్ ఫర్ వర్క్‌లో జరిగిన అవకతవకల గురించి క్వశ్చన్ చేశాడని, అతనిని చితకబాది, 307 కేసు బుక్ చేసి ముప్పై ఏడు రోజులు, తొమ్మిది మంది మహిళలతో సహా ఆరు నెలల కిడ్‌ను మొత్తం పద్దెనిమిది మంది దళితులను జైలులో పెట్టారు. పదహారవ జన్మభూమిలో దళితుల పైన జరుగుతున్న అట్రాసిటీస్ వీక్‌లో గిఫ్ట్ క్రింద జరిగిన సంఘటనలు. దీని విషయంలో ధరో ఎంక్వైరీ చేయించాలని మంత్రిగారి దృష్టికి తెచ్చాను. తంగేడుపల్లి అనే గ్రామం ఉంది. ఒక దళిత కుటుంబంలో నలుగురు చదువుకునేవారున్నారు. వారిలో ఒకతను బి.ఎ., రెండవ అతను గాంధీ మెడికల్ కాలేజిలో స్టూడెంట్, మూడవ అతను ఇంటర్మీడియట్, నాలుగవ అతను 8వ తరగతి చదువుతున్నారు. ఆ కుటుంబంలో కులం దగ్గర చిన్న తగాదా జరిగితే, ఫాల్స్ కేసులు పెట్టి ఆ కుటుంబంలో తండ్రిని, కొడుకుతో సహా అందరిని సుమారుగా నలభై రోజులు జైలులో ఉంచారు. అది కూడా మొన్న పదమూడవ తేదీన 307 కేసులో బుక్ చేయడం జరిగింది. అదే విధంగా కొత్తూరు సంఘటన, తిరుపతి స్టీల్ విషయంలో కూడా ఇండస్ట్రియలిస్టులు వేరే రాష్ట్రాలనుండి వచ్చి మన దగ్గర ఇండస్ట్రీస్ పెడుతున్నారు. మన ప్రభుత్వం వారికి అన్ని రకాల ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రొవైడ్ చేస్తామని ఆహ్వానిస్తున్నది. ముఖ్యమంత్రిగారు విదేశాలకు వెళ్లి కూడా ఆహ్వానిస్తున్నారు. ఇటువంటి పరిస్థితులలో మన ఎకానమి పెంచాలని, రాష్ట్ర ఖజానాకు రెవిన్యూ వచ్చేవిధంగా చేయాలని, అనెంప్లాయ్‌మెంట్‌ను సాల్వ్ చేయాలనే ఉద్దేశ్యంతో వేరే రాష్ట్రాల నుండి వచ్చి ఇండస్ట్రీస్ పెట్టుకునే పరిస్థితి వచ్చింది. ఇటువంటి పరిస్థితులలో జ్యూట్ కేసులు పెట్టడం ఎక్కడి సాంప్రదాయం? బట్టలు విప్పి కొట్టుకుంటూ పోయే సాంప్రదాయం పోలీసు వ్యవస్థలో చెడుగా పెరిగిపోతుంది. ఎక్కడ ఏ సంఘటన జరిగినా బట్టలు విప్పి ,

వీధుల వెంబడి కొట్టుకుంటూ పోవడం మామూలు అయిపోయింది. గతంలో రాజులు, మహారాజుల పీరియడ్‌లో విన్నాము. ఇది చాలా విచారకరమైనది.

కోసిగి జంగయ్య అనే అతను పోయిన సంవత్సరం గతంలో రు. 150 ల దొంగతనం చేశాడని కేసు బుక్ చేయకుండా, పదకొండు రోజులు ఇల్లీగల్‌గా పోలీస్ స్టేషన్‌లో ఉంచడం జరిగింది. అతను అక్కడి నుండి పారిపోయి విషం త్రాగి చనిపోయాడు. దీని గురించి మంత్రిగారి దృష్టికి తెచ్చాము. అతని పేరెంట్సు ముఖ్యమంత్రిగారికి రిప్రజెంటేషన్సు కూడా ఇచ్చారు. ఆ పిల్లవాని తండ్రిని, తమ్ముడిని బట్టలు విప్పి కొట్టుకుంటూ వెళ్లారు. ఆ సాంప్రదాయం ఎక్కువైంది. గత సంవత్సరం దీని గురించి పర్సనల్‌గా రిప్రజెంట్ చేశాను.

మా జిల్లాలో ఒక రెస్పెక్టబుల్ ఫ్యామిలీ అమర్‌నాథ్ రెడ్డి, ఎక్స్ సమితి ప్రెసిడెంట్ యొక్క కొడుకు లాయరు. ఒక ప్రయివేటు ట్రాన్స్‌పోర్టు సంస్థ నడుపుతున్నాడు. వారు డిఎస్‌పిగారికి సైడ్ ఇవ్వలేదని, ఇటీవల షాద్‌నగర్ చౌరస్తా నుండి కొట్టుకుంటూ తీసుకువెళ్లి, పోలీస్ స్టేషన్‌లో పెట్టి చిత్రహింసలు పెట్టిన సంఘటనలు జరిగాయి. ఈ విషయం డిజిపిగారి దృష్టికి కూడా తీసుకువెళ్లాను.

మైసిగండి విషయం గురించి చాలామంది చెప్పారు. ఈస్ట్‌గోదావరి జిల్లాలో ఫిబ్రవరి 2వ తేది కరప మండలంలో సిరిపురం గ్రామంలో , మంత్రి చిక్కాల రామ చంద్రరావుగారి స్వగ్రామంలో, గ్రామ సర్పంచ్ దళిత మహిళ ఆది లక్ష్మిని అగ్ర కులాల వారు ముగ్గురు దౌర్జన్యంగా బిహేవ్ చేసి, కులం పేరుతో దూషించిన సంఘటన గురించి పోలీసుల దృష్టికి తీసుకువెళితే ఏమి చర్య తీసుకోలేదు. ఇటువంటి సంఘటలు వందలు, వేలు ఉన్నాయి. అంతే కాకుండా బట్టలు విప్పి కొట్టే సాంప్రదాయం పోవాలని కోరుతున్నాను. ఈ ప్రవృత్తి బాగా పెరిగిపోతుంది. మీరు, మేము పేపర్‌లో కూడా చూస్తున్నాము. పోలీసులలో దైవభక్తి, దైవ భయం లేనంతవరకు సమాజంలో మార్పు రాదు. వారు పోలీస్ డ్రెస్ వేసుకోగానే వారి మతి పని చేస్తుందో లేదో తెలియదు. వారు ఏమి చేస్తున్నారో మరచిపోయి, అహంభావంతో బిహేవ్ చేసే పద్ధతి పోవాలి. ఐదు లేక పదిమంది ఇటువంటి పోలీసు యంత్రాంగంలో ఉండడం వల్ల ఏ ప్రభుత్వానికి అయినా చెడ్డ పేరు వస్తుంది. మొన్న జరిగిన మైసిగండి విషయంలో మంత్రిగారు తక్షణం సస్పెండ్ చేయడం జరిగింది. కొత్తూరు సంఘటనలో కూడా సస్పెండ్ చేయడం జరిగింది. ఈ విషయంలో ప్రత్యేకంగా చెప్పేది ఏమిటంటే, వారి మీద క్రిమినల్ కేసులుబుక్ చేయాలి. నిర్ధారణ అయిన వారిని తక్షణం సర్వీసు నుండి డిస్మిస్ చేసినప్పుడే ప్రభుత్వం మీద నమ్మకం పెరుగుతుంది. పోలీసులు చేసే బిహేవియర్ వల్ల ప్రజలకు అన్యాయం జరిగినా పోలీస్ స్టేషన్‌కు వెళ్లాలంటే భయ పడుతున్నారు. కంప్లైంటు ఇచ్చిన వాడు సంతోషంగా ఉంటాడు. తరువాత పోలీసులు పెట్టే రకరకాల బాధలతో కేసును విత్‌డ్రా చేసుకొని, అయ్యా మేము ఇంకొక సారి మేము పోలీస్ స్టేషన్‌కి రాము అనే విధంగా చేస్తున్నారు. వీటన్నింటిలో తక్షణం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియ చేస్తున్నాను.

శ్రీ టి.దేవేందర్ గౌడ్: అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు ఈ మధ్య కాలంలో చోటు చేసుకున్న సంఘటనలపై ఆందోళన వ్యక్తం చేస్తూ , కొంతమంది గౌరవ సభ్యులు కొన్ని సూచనలు చేశారు. సంఘటన జరిగిన వివరాలు వారి దగ్గర ఉన్నవి సమయానికి అనుగుణంగా ఇవ్వడం జరిగిందని తెలియచేస్తున్నాను. ఒకసారి సంఘటన జరిగిన దాని యొక్క తీరుతెన్నులు , అక్కడ ప్రభుత్వం తీసుకున్న చర్యలు, అదే విధంగా ఇలాంటి సంఘటనలు జరగకుండా ఏమి చేస్తే బాగుంటుందో వాటిపై తీసుకుంటున్న చర్యలు మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేయదలచుకున్నాను.

మ. 1.10

ఈ మధ్య కాలంలో ప్రధానంగా రెండు సంఘటనలు అందరి దృష్టినీ ఆకర్షించాయి. దురదృష్టకరమైన ఈ సంఘటనలో నేను కూడా చెప్పాను, ఈ వ్యవస్థకు చెడ్డ పేరు తెచ్చే విధంగా జరిగింది అని అనడం జరిగింది. మైసిగండిలో 11న జరిగిన సంఘటన విషయంలో ఆ రోజు ముందుగా బజారు శ్రీను అనే వ్యక్తి దేవాలయం వద్ద కొందరికి పార్టీ ఏర్పాటు చేస్తే ఇద్దరు కానిస్టేబుల్స్ –సత్తయ్య గౌడ్, పోలీస్ కానిస్టేబుల్, ఎ.పి.ఎస్.పి హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, బీచ్‌పల్లికి చెందిన రమణ, జగన్, అంజయ్య, రామకృష్ణయ్య వారంతా విందులో పాల్గొని మైకంలో ఉన్నారని చెప్పారు. రామావత్ భీమా షాప్‌లో కొంత సరుకు తీసుకున్నారు. వాటికి డబ్బు ఇవ్వమంటే, అతనిపై దాడి చేసి కొట్టి, చనిపోయే వరకూ కొడితే మరణించడం జరిగింది. 12న ఆ సంఘటన తెలియగానే గౌరవ సభ్యులు, పార్లమెంట్ సభ్యులు వెళ్లి అతని దహన సంస్కారాలలో పాల్గొన్నారు. నాకు ఇక్కడ ఆ రోజే నక్సలైట్స్ ఇష్యూలో ఆల్ పార్టీ మీటింగ్ ఉంది. క్యాబినెట్‌లో ఆ సమస్య చర్చించాల్సి ఉంది కనుక నేను వెంటనే అక్కడకు వెళ్లలేకపోయాను. ప్రధానమైన సమస్య రాష్ట్రంలో ఉంది కనుక దాని మీద డిస్కషన్ ఉంది కనక ఆగిపోయాను. తరువాతి రోజు 13న వెంటనే వెళ్లిపోయాను. అప్పటికే అధికారులు వారిద్దరినీ సస్పెండ్ చెయ్యాలని, కేసు బుక్ చెయ్యాలని నిర్ణయించారు. మా ఊరి ప్రక్కనే మైసిగండి. నేను వెళ్లగానే అక్కడి వారంతా గుర్తు పడతారు, అంతా తెలిసిన వారే. మా వైపుకు ఆ సోదరులు వ్యవసాయ కూలీలుగా వస్తారు. మాకు సంబంధాలు ఉన్నాయి. మొత్తం వివరాలు తెలుసుకున్నాను. అమాయకుడు. ఏ తప్పూ లేదు. సరుకు తీసుకున్నారు, డబ్బు ఇవ్వండి అన్నంత మాత్రాన ఈ విధంగా రెచ్చిపోయి, కొట్టి తాగిన మైకంలో చనిపోయే వరకూ కొట్టడం చాలా బాధాకరంగా ఉంది. డిస్‌మిస్ చెయ్యాలని అక్కడికక్కడే నిర్ణయం తీసుకున్నాను. సెక్షన్ 311 ప్రకారం కానిస్టేబుల్స్, హెడ్‌కానిస్టేబుల్‌ను డిస్‌మిస్ చేశాము. వారిపై క్రిమినల్ కేసు పెట్టి ప్రాసిక్యూషన్ మొదలు పెట్టమని చెప్పాము. సంబంధించిన వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపడం జరిగింది. కొత్తూరులో జరిగిన మరొక సంఘటన. అక్కడ ఎస్.ఐ ప్రక్కనే గల తిరుపతి ఉద్యోగ్ లిమిటెడ్‌కు వెళ్లి స్టీల్ కోసం అడిగారు. అక్కడ దౌర్జన్యం చేశాడని ప్రజలకు తెలిసి వెళ్లారు. పవన్ కుమార్ గార్గ్ కారులో పోతుంటే, మళ్లీ తీసుకుని వచ్చి, పోలీస్ స్టేషన్‌లో కొట్టడం జరిగింది. వెంటనే అధికారులు రిపోర్టు పంపారు. జరిగిన సంఘటన మీద విమర్శలు, స్థానికంగా చాలా స్టేట్‌మెంట్స్ వచ్చాయి. పోలీసుల తప్పు అన్నారు. కాదు ఆ వ్యక్తిదే తప్పని అన్నారు. శంకర రావుగారు కూడా స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఇండస్ట్రియలిస్ట్ పొరపాటు చేశాడని, దౌర్జన్యం చేశాడనే రకంగా స్టేట్‌మెంట్స్ రావడం వల్ల కొంత కన్‌ఫ్యూజన్ వచ్చింది. సీనియర్ ఆఫీసర్‌ను పంపి వెంటనే ...

( కాంగ్రెస్ పార్టీ నుండి అంతరాయం )

డా. పి. శంకర రావుః అది నా స్టేట్‌మెంట్ కాదు.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః నేను తప్పు పట్టడం లేదు. కొంత కన్‌ఫ్యూజన్ ఉంది. కావాలంటే చదివి వినిపిస్తాను. పోలీసు పొరపాటు లేదని ఉంది. ఇండస్ట్రియలిస్ట్ దౌర్జన్యం అని చెప్పారు.

( ఇంటరప్షన్స్)

డా. పి. శంకర రావుః నేను కాదని చెప్పిన తరువాత కూడా చదువుతున్నారు.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః If I am wrong, please correct my statement. I am having your statement with me. వారు ఇచ్చిన సమాచారాన్ని బట్టి చెబుతున్నాను. ఫస్ట్ హ్యాండ్ ఇన్ఫర్మేషన్ వస్తే ఎవరయినా, నేనయినా సరే అదే మాట్లాడతాను.

డా. పి. శంకర రావుః అది కూడా నేను అనలేదు.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః నేను తప్పు పట్టడం లేదు. వర్కర్స్ చెప్పి ఉంటారు. నేను తప్పు పట్టడం లేదు. డిఫరెంట్ వర్షన్స్ వచ్చాయి. డిలే ఎందుకయింది అంటే చెబుతున్నాను. ఒవైసీగారు అన్నారు. ముస్లిం ఎస్.ఐ కనుక వెంటనే యాక్షన్ తీసుకున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యుడే రెడ్యానాయక్‌గారు వ్యక్తుల మీద దౌర్జన్యం చేశారని అన్నారు. హౌస్‌లోనే కొంత కన్ఫ్యూజన్ ఉంది. దాని కోసం అడిషినల్ డి.జిని పంపి. .. ...

( కాంగ్రెస్ పార్టీ నుండి అంతరాయం)

రెడ్యానాయక్‌గారు చెప్పారు. ఒవైసీగారు చెప్పారు. కన్ఫ్యూజన్ ఉంది. Is it not a confusion about that incident?

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః మైక్ ఇవ్వండి అధ్యక్షా.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః నేను చెప్పిన తరువాత చెప్పమనండి.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః అధ్యక్షా, వారు ఏదంటే అది మాట్లాడతారు. శంకర రావు గారు ఆ స్టేట్‌మెంట్ తనది కాదు అన్నారు. అన్నా కూడా వారు ఇచ్చి ఉండవచ్చు అంటే ఎట్లా? రెడ్యానాయక్ గారు మాట్లాడేటప్పుడు నేను ఉన్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః శంకర రావుగారిని స్టేట్‌మెంట్ ఇవ్వలేదు అని చెప్పమనండి.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః రికార్డ్ చూడమనండి. మాకేం కన్ఫ్యూజన్ లేదు. వారే అనవసరంగా కన్ఫ్యూజ్ కారాదు. దేవేందర్ రెడ్డిగారు sweet talker, but it does not mean, ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం కాదు. అనని మాటలను దయచేసి అన్నట్లుగా పెట్టవద్దు.

( అధికార పక్షం నుండి అంతరాయం)

DR. P. SHANKAR RAO: It is wrongly reported.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః 3వ తేదీన ప్రెస్ కాన్ఫరెన్స్ వారు పెట్టారా, లేదా? దాని అంశాలేమిటో వారి లీడర్‌కు చెప్పమనండి. ఆ వివరాలకు పోను. అతను ఎం.ఎల్.ఎ. మేము కూడా ప్రజాప్రతినిధులము. We are not investigating officers. ఫస్ట హ్యాండ్ ఇన్ఫర్మేషన్ మీద పెట్టి ఉండవచ్చు. వారిని నేను తప్పు పట్టడం లేదు.

డా. పి. శంకర రావుః కాదు.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః కావాలంటే మేము ఇస్తాము. ఎవరు పెట్టారో తెలుస్తుంది. ఇనీషియల్‌గా కొంత కన్ఫ్యూజన్ ఉంది. రెడ్యానాయక్‌గారు చెప్పారు.

( కాంగ్రెస్ పార్టీ నుండి అంతరాయం)

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్: అధ్యక్షా,

శ్రీ టి. దేవేందర్ గౌడ్: కొత్తూరు గురించి మాట్లాడలేదా? పోలీసులది తప్పు అని అనలేదా? ఆయన కాదని స్టేట్‌మెంట్ ఇచ్చారని అన్నాను. ఒక కన్‌ఫ్యూజన్ వచ్చింది. రెండు, మూడు రోజులు ఎందుకు డిలే అయిందని చెప్పడానికి చెబుతున్నాను. శంకరరావుగారు పొరపాటు వ్యక్తిది అన్నారు. రెడ్యానాయక్ గారు పోలీసుల పొరపాటు అన్నారు. ఎందుకు డిలే జరిగిందనే దానికి చెబుతున్నాను. ఇన్సిడెంట్ జరిగింది. వారిని ఆ విధంగా కొట్టారు. ప్రెస్‌లో హెడ్‌లైన్స్‌లో వచ్చింది. నేను కూడా వెళ్లాలి అనుకున్నాను. దాని కంటే ముందు ఏం జరిగిందో తెలుసుకోవాలని అడిషినల్ డి.జి సీనియర్ ఆఫీసర్‌ను ఎంక్వయిరీకి పంపాము.
మ 1.20

సీనియర్ ఆఫీసర్ విచారణ చేశారు. టోటల్ అందరి స్టేట్‌మెంట్స్ రికార్డు చేసి రిపోర్టు ఇచ్చారు. దానిలో చాలా స్పష్టంగా మెన్షన్ చేశారు. పోలీసులు చాలా హై హ్యాండెడ్‌గా బిహేవ్ చేశారు, ఆవిధంగా చేసి వుండాల్సినది కాదు. వాళ్ల ఇద్దరిది పొరపాటు వున్నది కాబట్టి వాళ్ల మీద చర్య తీసుకోవాలని రిపోర్టు ఇచ్చిన తర్వాత ఇమ్మీడియేట్‌గా చర్యలు తీసుకున్నాం . హాస్పిటల్‌కు వెళ్లి వాళ్లను చూసి రాగానే, వెంటనే సంబంధిత వ్యక్తులను సస్పెండ్ చేస్తూ, కేసులను బుక్ చేసి చర్య తీసుకోవడం జరిగింది. ఆ సందర్భంలోనే నేను చెబుతున్నాను తప్పు వేరొకటి కాదు. ఆవిధంగా ఓవైసీ గారు అన్నట్లు ఇది ఏదో మైనారిటీస్‌కు, నాన్ మైనారిటీస్‌కు సంబంధించినది కాదు. వాళ్ల విషయంలో వేరు. ఇక్కడ జరిగిందేమంటే, ఒక దగ్గర తీసుకెళ్లి కేసు బుక్ చేశారు. ఆ తర్వాత మరొక చోట కొట్టారు. మళ్లీ పోలీసు స్టేటషన్‌కు తీసుకెళ్లి అక్కడ కొట్టారు. ఆవిధంగా డెలిబరేట్‌గా చేశారని రిపోర్టులో చెప్పారు కాబట్టి, దాన్ని బేస్ చేసుకుని వాళ్లను సస్పెండ్ చేసి చర్యలు తీసుకున్నామని తెలియజేసుకుంటున్నాను. గౌరవ సభ్యులు కొన్ని సంఘటనల గురించి మెన్షన్ చేశారు. వీరికందరికీ కూడా మొదటి నుంచీ చెబుతూనే వున్నాను. పబ్లిక్ ఫోరమ్స్‌లో కూడా చెప్పాను, ఇక్కడ కూడా చెబుతున్నాను. అదే విధంగా మా ఆఫీసర్స్ మీటింగులలో చెబుతున్నాను. మన వ్యవస్థలో చాలా మార్పులు తీసుకురావలసిన అవసరం వున్నది. నేను చాలా సందర్భాలలో ఈ విషయం చెప్పాను. పోలీసు వ్యవస్థ చరిత్రలోకి వెళితే స్వాతంత్ర్యానికి ముందు పోలీసు వ్యవస్థను బ్రిటిష్ పరిపాలకులు గాని, నిజాం పరిపాలనలోగాని ప్రజా ఉద్యమాలను అణచివేయడానికి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎవ్వరూ మాట్లాడకుండా ఒక విధమైన అణచివేతకు ఉపయోగపడే యంత్రాంగంగా ఆరోజు వాళ్లను వాడుకున్నారు. తర్వాత స్వాతంత్ర్యం వచ్చింది, మనమందరమూ ప్రజాస్వామ్య వ్యవస్థలోకి వచ్చాం . ఆ వ్యవస్థలో అనేక మార్పులు తీసుకరావలసిన అవసరం వున్నది. దాని కోసం ఈరోజు దేశమంతటా అనేకమైన రిపోర్టులు వస్తున్నాయి. అనేక రకమైన పోలీసు కమిషన్స్ వేశారు. పద్మనాభయ్య కమిటి రిపోర్టును కూడా నేను ఈ మధ్యకాలంలో చూశాను. అదేవిధంగా మన రాష్ట్రంలో కూడా కొన్ని రిపోర్టులు వచ్చాయి. ఈ వ్యవస్థలో ఏవిధంగా మార్పు తీసుకరావాలి, సమాజానికి అనుగుణంగా ఏవిధంగా వీరి ప్రవర్తనలోనే గాకుండా, పద్ధతుల్లో , మనకున్న చట్టాలలో ఏవిధమైన మార్పులు తీసుకరావాలనే విషయంలో అనేక రికమెండేషన్స్ మనం చూస్తున్నాం . ఆ దిశలోనే కొంత ముందుకు తీసుకపోవడానికి నేను ప్రయత్నం చేస్తున్నాను. ఈరోజు పోలీసు యంత్రాంగంలో చూసినట్లయితే డ్యూటీ టైమింగ్స్ అనేది వుండదు. 24 గంటలలో ఏ సమయంలోనైనా వారిని మనం పిలుస్తూ వుంటాం . ఒక డ్యూటీ అంటూ లేదు, ఈ టైములో రావాలి, ఈ టైములో పోవాలి అనేది వుండదు. ఒక్కొక్కసారి ఇంచుమించు 12 గంటలు వారు పని చేస్తున్నారు. అదేవిధంగా వారికి సరైన వసతులుండవు. పోలీసు స్టేషన్స్ సరిగా వుండవు. వారు పని చేసే వాతావరణం సరిగా వుండదు. సమాజంలో ఎప్పటికప్పుడు అనేక మార్పులు వస్తున్నాయి. ప్రతి సమస్య కూడా పోలీసుల ద్వారా పరిష్కారం కావాలనే ధోరణి ఇటు ప్రజానీకంలో పెరగడంతో , టు మచ్ డిపెండెన్స్ ఆన్ ది ఆర్గనైజేషన్ తో కూడా ఈ ప్రెజర్ బిల్డప్ అయిపోతూ వున్నది. దీనిని అర్థం చేసుకుని మార్పులు తీసుకరావాలనే ఉద్దేశ్యంతో ట్రెయినింగ్ సదుపాయాలు పెంచడం జరుగుతున్నది. ఈనాడు మనం ఒకసారి సర్వీసులో ఎంటర్ అయిన తర్వాత జూనియర్ స్థాయిలో శిక్షణకు పోవడానికి అవకాశమే లేదు. 20, 30 సంవత్సరాలైనా ఇన్‌సర్వీసులో ట్రెయినింగ్‌క వెళ్లడానికి అవకాశాలు లేవు. ఒక వైపు మనం సమాజంలో చాలా మార్పులు వస్తున్న విషయాన్ని మనం గమనించాలి . ఈనాడు ఎలక్ట్రానిక్ మీడియా, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీల మూలంగా

అనేక సంఘటనల విషయాలు ఎప్పటికపుడు నిముషాల మీద తెలుసుకోవడానికి అవకాశం ఏర్పడుతోంది. అదేవిధంగా ప్రపంచ పరిణామాలు కూడా తెలుసుకోవడానికి అవకాశాలు ఏర్పడుతున్నాయి. సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఆర్గనైజేషన్స్‌లో, ప్రభుత్వ డిపార్టుమెంట్లలో కూడా అదే స్పీడుతో మార్పులు రాకపోతే వ్యత్యాసాలు వస్తాయి. పాత పద్ధతుల్లో వెళ్లినట్లయితే ఈ క్రైసిస్ వస్తుంది. దానికి తగ్గట్టుగా మార్పులు తీసుకరావడానికి మేము ప్రయత్నాలు మొదలుపెట్టాం . అందుకే పోలీస్ మాన్యువల్‌లో మార్పులు తీసుకురావడం, ట్రెయినింగ్ ఏర్పాట్లు, మైత్రీ సంఘాల ఏర్పాటు, ప్రజలతో సన్నిహితంగా మెలగడానికి చేస్తున్న ప్రయత్నాలు గాని ఇవన్నీ ఈ యొక్క మార్పుల్లో అంతర్భాగమని తెలియజేస్తున్నాను. ఇన్ని సంవత్సరాలుగా వస్తున్న వ్యవస్థలో 24 గంటలలో మార్పులు తేవడ మన్నది మనకు సాధ్యం కాదు, కొంత టైము పడుతుంది. ఆవిధమైన ప్రయత్నాలు మేము చేస్తున్నాం . పోలీసు వ్యవస్థలో ఇన్‌డిసిప్లిన్ టోలరేట్ చేయడం లేదని మనవి చేస్తున్నాను. అందుకే ఈవిషయంలో నిర్ణయం తీసుకోవడానికి ఎప్పుడు సంకోచించ లేదు. ఎవరైనా పొరపాటు చేస్తే, ఖచ్చితంగా వారి మీద చర్య తీసుకోవడానికి ఏనాడూ మేము వెనక్కు పోలేదని తెలియజేస్తున్నాను. అదేవిధంగా పోలీసు వాళ్లు డ్యూటీ మైండెడ్‌గా, వారికి అప్పజెప్పిన న్యాయబద్ధమైన పనులు చేయడంలో పొరపాట్లు వచ్చినా, ఆ పొరపాట్లు సరిదిద్దుకోవడానికి ప్రయత్నం చేయాలని తెలియజేస్తున్నాను. ఆవిధంగా ఎవరైనా న్యాయబద్ధంగా వున్న దగ్గర కచ్చితంగా ప్రొటెక్ట్ చేసున్నాం తప్ప పొరపాట్లు చేసిన దగ్గర ఎవ్వరినీ వదలిపెట్టడం లేదు. We are not going to tolerate any indiscipline in the police organization.

సమాజంలో ఈనాడు జాయింట్ ఫ్యామిలీ వ్యవస్థ పోయింది. గ్రామాలలో వున్న చిన్నచిన్న తగాదాలుంటే అక్కడే పరిష్కారం అయ్యేవి గతంలో. కాని ఈనాడు ఆ పరిస్థితి లేదు. మామూలుగా భార్యాభర్తల మధ్య వస్తున్న చిన్నచిన్న తగాదాలకు సంబంధించి కూడా పోలీసు స్టేషన్స్‌కు పరిగెడుతున్నారు. ఈనాడు పట్టణాలలో చిన్నచిన్న ఆస్తి తగాదాలు గాని ఇంకా ఏ తగాదాలు వచ్చినా పోలీసు స్టేషన్‌కు పరిగెడుతున్నారు. న్యాయ వ్యవస్థలో మనం మార్పులు తీసుకరావలసిన అవసరం వుంది. ప్రభుత్వ శాఖల విషయంలో కూడా చాలా మార్పులు తీసుకరావాలి. డిపార్టుమెంట్లలో ఏ సిస్టం ఫెయిల్ అయినా ఆ భారం ఆటోమేటిక్‌గా పోలీసుల పైన పడుతోంది. ఈమధ్య కాలంలో నేను ఒక ఆఫీసర్‌ను చూశాను. చాలా మంచి ఆఫీసర్. ఆయన రిటైర్ అయ్యే ముందు నాకు వచ్చి చెప్పారు, అయ్యా, ఈ హోం డిపార్టుమెంటు చాలా కాంప్లికేటెడ్ డిపార్టుమెంటు, ఎందుకు తీసుకున్నారన్నారు. ఆవిధంగా అన్న మనిషి ఇటీవల ఆయన ఇంటిలో దొంగతనం జరిగితే నా దగ్గరకు వచ్చి కష్టపడి సంపాదించిన డబ్బు అంతా పోయింది, మీరేదైనా చేసి తిరిగి ఇప్పించండని అన్నారు. కేసు బుక్ చేశారా అంటే చేశామన్నారు. పోలీసు వాళ్లకు ఒక `పద్ధతి వుంటుంది. వాళ్ల పద్ధతిలో ఏదైనా చస్తే తప్ప వాళ్లు ఇవ్వరు. వీళ్లు ఏదో బుక్ చేస్తే సరిపోదు అనే అభిప్రాయం వ్యక్తం చేశారు. మన దగ్గరకు వచ్చేసరికి మాత్రం అన్ని బ్రహ్మాండంగా మీరు ఏదైనా చేయండి. ఏ రూలు ప్రకారం అయినా నాకు అనవసరం. నా పని మాత్రం చేసి పెట్టండి అనే సరికి వాళ్లు ఈ రూలు, ఆ రూలు అనకుండా కొంత మంది చెడ్డ పని చేయడంతో ఆర్గనైజేషన్‌కు ఈ విధంగా వస్తున్నది. సొసైటీ ఆల్‌సో ఎక్స్‌పెక్టింగ్ టు మచ్, మనం కూడా చాలా వరకు డిపెండ్ అవుతున్నామో ఆ విధంగా అనేక రూల్స్, రెగ్యులేషన్స్ ప్రక్కకు `పెట్టి ఏదో రకంగా ఈ సమస్య పరిష్కారం చేస్తే చాలనే విధంగా ప్రయత్నం చేయడం మూలంగా ఈ విధమైన క్రైసెస్ వస్తున్నాయి. చాలా మార్పులు మనం తీసుకురావాలి. ఆ విధంగా మార్పులు తీసుకురావడనికి ప్రభుత్వంలో ప్రయత్నం చేస్తున్నాము. I can without hesitation quote the crime statstics published by the Bureau of Police Research Institute, New Delhi. దీనిలో కంప్లీట్‌గా అథెంటికేటెడ్‌గా ఆల్ ఇండియా లెవల్‌లో ఫిగర్స్ ఇస్తూ వంటారు. రనాడు మన రాష్ట్రం అన్ని రాష్ట్రాలలో కంపారిటీవ్‌గా క్రైమ్ రేటు చాలా వరకు తగ్గుతూ వున్నది. తగ్గింది. కావాలంటే నేను ఫిగర్స్ ఇస్తాను. కాకపోతే ఏడున్నర కోట్ల జనాభా వున్న ఈ రాష్ట్రంలో 90 వేల మంది పోలీసులు వున్న ఈ రాష్ట్రంలో ఇలాంటి ఒకటి, రెండు సంఘటనలు జరిగినంత మాత్రాన పూర్తి వ్యవస్థనే భ్రష్టు పట్టి పోయింది, వ్యవస్థనే పొరపాటు చేసిందని అనడం మంచి పద్ధతి కాదు. ఈ ప్రభుత్వం ముఖ్యంగా బలహీన వర్గాలపైన ఎక్కడ ఎటువంటి సంఘటనలు జరిగినా దానిపైన కఠినంగా చర్య తీసుకొంటున్నది. ఆ విధంగా ఎక్కడా కూడా ఏ పొరబాటు జరిగినా ఎవ్వరిని స్పేర్ చేయము. అందుకే ఈ మధ్య కాలంలో వారే చూశారు. పున్నయ్యగారి కమిటీ వేసి ఏ విధగా చేయాలి, ప్రివెంటివ్

మెథడ్స్ మనం ఏమి తీసుకోవాలి అనే విషయం ఆలోచిస్తున్నాము. ఎందుకంటే బికాజ్ సోషల్ ప్రాబ్లమ్స్ మన రాష్ట్రంలోపలు వున్నాయి. ఇప్పటికీ మనందరం తలవంచుకునే కుల వ్యవస్థ, అంటరానితనం ఈ రాష్ట్రంలో వున్నదనే సంగతి మనం మర్చిపోవద్దని తెలియజేస్తున్నాను. దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో ఈ పరిస్థితులు వున్నాయి. దీనికి ఎవరో ఒకరు, వారో, మేమో బాధ్యులం కాము. ఇవి తరతరాలుగా వస్తున్న సమస్యలు. ఈ సామాజిక సమస్యలు ఈ పోలీసుల తోటి కంట్రోలు చేయడమనేది గాకుండా మనం ఒక విధంగా ఈ సమాజాన్ని ప్రిపేర్ చేయాలనే ఉద్దేశ్యంతోటి పున్నయ్యగారి కమిటీ ఇచ్చిన రిపోర్ట్ అంతా కూడా ఇన్ టోటో యాక్సెప్ట్ చేసి పోలీసులకు సంబంధించిన రెకమెండేషన్స్ అన్నిటిపైన మేమే ఆర్డర్స్ ఇష్యూ చేసి దానిపైన చర్య కూడా మొదలు పెట్టామని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

మ.1.30

ఏవిధంగా మనం సరిచేసుకుంటూ పోవడానికి వీలవుతుందో , ఆవిధంగా ప్రయత్నం చేస్తున్నాము. రెడ్యానాయక్‌గారు మైసిగండి విషయం ప్రస్తావించారు. వారు మాట్లాడినప్పుడు , ఎందుకు నవ్వుతున్నారని నన్ను ప్రశ్నించారు. ఆయనపడే అవస్థ చూసి నవ్వేను. హోంమంత్రిగారు రిజైన్ చేయాలని, బలహీనవర్గాలకు సంబంధించిన వ్యక్తి, అనుభవం వున్న వ్యక్తి చేత అనిపిస్తూ వుంటే, అది చూసి బాధపడ్డాను. వారు పూర్తిగా చెప్పలేకపోతున్నారు. ఏదో ఒక రకంగా చెప్పవలసిందిగా వత్తిడిని ఎదుర్కొంటున్నారు. వారి అవస్థ చూసి నవ్వేను తప్ప మరొకటి కాదని తెలియజేస్తున్నాను. అదే విధంగా జనార్ధనరెడ్డిగారు రిజైన్ చేసినట్లుగా చెప్పారు. నేను సభలో లేని వ్యక్తిని గురించి మాట్లాడను. నేను ఎవరితోను కంపేర్ చేసుకోను. నేను నేనుగా వుంటాను తప్ప ఎవరితోను కంపేరిజన్ చేసుకోను. శాసనసభ్యులు జైపాల్ మాట్లాడుతూ జరిగిన సంఘటనలకు సంబంధించి, తీసుకున్న చర్యలకు సంబంధించి చెప్పారు. రవీంద్రనాథరెడ్డిగారు మాట్లాడుతూ కొత్తూరు, కర్నూల్ యిన్సిడెంట్స్ గురించి మెన్షన్ చేశారు. అదే విధంగా పోలీసుల ప్రవర్తన గురించి కొందరు మెన్షన్ చేశారు. ఇంతకుముందే చెప్పినట్లుగా ఆ ప్రయత్నంలోనే వున్నాము. ఆవిధంగా మంచి సూచనలు యిచ్చారు. తప్పకుండా కన్సిడర్ చేస్తామని మనవి చేస్తున్నాను. రిక్రూట్‌మెంట్‌కు సంబంధించి, ఎట్లా రిక్రూట్ చేయాలో, ఎగ్జామ్స్ ఎలా కండక్ట్ చేయాలో చెప్పారు. కొందరు మైత్రీ సంఘాలను గురించి చెప్పారు. కొంచెం శాంతంగా ప్రజల ముందు నిలబడి, ప్రజలు ఏమి అడుగుతున్నారో ఎప్పటికప్పుడు తెలుసుకుంటే, ప్రభుత్వాలు సిస్టం చేయనప్పుడు ప్రజలే కొంతవరకు కంట్రోల్ చేయడానికి వీలుంటుంది. ఆర్గనైజేషన్‌ను డెమోక్రాటిక్‌గా చేస్తే చెక్ వుంటుందనే వుద్దేశంతో మైత్రీసంఘాలను పెట్టాము. అందువల్ల కొంతవరకు మంచి ఫలితాలు వస్తున్నాయి. అక్కడ కూడా పొరబాట్లు జరగవచ్చు. ఎట్లా చేయాలో, ఏరకంగా సరిదిద్దాలో చెప్పాలే తప్ప ఈ సిస్టం సరిగా లేదనడం సరికాదు. ఈ సిస్టం బాగా నడుస్తోంది. మంచి రిపోర్ట్స్ వస్తున్నాయి. పొరబాట్లు జరుగుతే సరిదిద్దవలసిందే. ఓవైసి గారు కొన్ని అంశాలకు సంబంధించి ప్రస్తావించారు.విషయం ప్రస్తావించారు. వారు ప్రస్తావించిన కేసు అవుతున్నది. అదేవిధంగా కొత్తూరులో సంబంధిత అధికారిని వెంటనే సస్పెండ్ చేయాలని చెప్పారు. ఇంతకుముందు కూడా మూడు రోజులు వెయిట్ చేశాము. సీనియర్ ఆఫీసర్స్‌ను పంపించి ఎంక్వయిరీ చేయించి, రిపోర్టు వచ్చిన తరువాత after satisfying his report only we suspended both of them, అంతేతప్ప త్వరపడి యాక్షన్ తీసుకోలేదు. ఎలాంటి రిలీజియస్ కన్సిడరేషన్స్ లేవు. ఈ ప్రభుత్వంలో అలాంటివి వుండవు అని చాలా స్పష్టంగా చెప్పదలచుకున్నాను. రౌడీ షీటర్స్ గురించి కొందరు చెప్పారు. సంవత్సరానికి ఒకసారి అప్‌గ్రేడ్ చేస్తున్నాము. ఆరు నెలలకు ఒకసారి చేయండని చెబుతున్నాము. ఓల్డ్ ఏజ్ వారిని, కేసులు లేని వారిని తీసివేసి, మిగతా వారికి సంబంధించి అప్‌గ్రేడ్ చేయడం జరుగుతోంది. అది మేము వెరిఫై చేస్తాము. నర్సింహయ్య గారు మాట్లాడుతూ చాలా సూచనలు చేశారు. పి. బ్రహ్మయ్యగారు పెద్దలు, ఫ్రీక్వెంట్‌గా నన్ను కలుస్తూ వుంటారు. సంఘటనలను గురించి చెబుతూ వుంటారు. వారు చెప్పిన ప్రతి కేసు నేను రిఫర్ చేస్తున్నాను. ఎంక్వయిరీ చేయిస్తున్నాను. వారు చెప్పిన వాటిలో యివి కూడా వున్నాయి. వారు రిఫర్ చేసిన కేసులను గురించి పర్టిక్యులర్స్ యివ్వడానికి సిద్ధంగా వున్నాను. ఆ విధంగా సిబిసిఐడికి కూడా రిఫర్ చేశాము. అట్రాసిటీస్‌కు సంబంధించి స్పెషల్ ఆఫీసర్స్ మీద చర్య తీసుకోవడం జరుగుతుందని తమ ద్వారా తెలియజేస్తున్నాను. శంకరరావుగారు నాలుగైదు సంఘటనలను గురించి చెప్పారు. నా దృష్టికి తీసుకురాగా రిఫర్ చేయడం జరిగింది. అవి కేసులు నడుస్తున్నాయి.

ఈ ప్రభుత్వం ఎక్కడా ఎవరినీ స్పేర్ చేయడం జరగలేదు. ఈ వ్యవస్థలో కొన్ని మార్పులు తీసుకురావలసి వున్నది. కాలానుగుణంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా ఆర్గనైజేషన్‌ను బిల్డప్ చేయాలి. అందుకు చాలా రకాలుగా సజెషన్స్ చేశారు. ఆ ప్రపోజల్స్‌లో కొన్ని మా ముందు వున్నాయి. స్ట్రక్చర్‌ను రీఆర్గనైజ్ చేయాలని అనుకుంటున్నాము. ఆవిధంగా ఎవరు పొరబాటు చేసినా యిమీడియేట్‌గా వారిపైన చర్య తీసుకోవడం జరుగుతుంది. ఎంత పెద్దవారయినా సరే,చర్య తీసుకోవడం జరుగుతుందని మీ ద్వారా గౌరవ శాసనసభకు హామీ యిస్తున్నాను. మీ అందరికీ, ఎట్టి పరిస్థితులలోను, ఎలాంటి సంఘటన జరిగినా ఈ ప్రభుత్వం ఉపేక్షించదని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డా. జి. కుతూహలమ్మ: అధ్యక్షా, యస్‌సి, యస్‌టి, అల్పసంఖ్యాక వర్గాలు, బలహీనవర్గాలవారు, మహిళలకు సంబంధించి ఈ నాడు చర్చనీయాంశం తీసుకోవడం జరిగింది. ఇటువైపు రెండు వర్గాలు, అటు రెండు వర్గాలు పెట్టి మధ్యలో మహిళలను పెట్టారు. గౌరవమంత్రిగారు సుదీర్ఘమైన జవాబు యిచ్చారు. మహిళలపై జరిగే అత్యాచారాలకు సంబంధించి ఏవిధమైన గట్టి చర్యలు తీసుకున్నారు? జస్టిస్ పున్నయ్య కమిషన్ 17, 18 సూచనలు యిచ్చినట్లుగా చెప్పారు. వాటికి రియాక్ట్ అయినట్లుగా చెప్పారు. మహిళలపై జరిగిన అత్యాచారాలకు సంబంధించి ఎటువంటి సూచనలు యిచ్చారు? దానిపై రియాక్షన్ ఎలా వుంది? ఆ అంశానికి సంబంధించి చెప్పలేదు. నేటి చర్చకు సంబంధించి మహిళలను చివరకు చేర్చారు. యస్‌సి, యస్‌టి, బలహీనవర్గాలకు పెట్టినట్లుగా మహిళలకు కూడా ఒక పేరు పెట్టి ఒకవర్గంగా చేయాలి. స్త్రీలు అంటే, అందులో అన్ని వర్గాల స్త్రీలు వుంటారు. యస్‌సి, యస్‌టి, మైనారిటీస్ కాకుండా యితర స్త్రీలు కూడా వుంటారు. స్త్రీలు అన్నప్పుడు బలహీన వర్గాల, పేదవర్గాల స్త్రీలు అన్నట్లుగా నాకు అర్థం అయింది. ఈ పేద, బలహీన వర్గాల స్త్రీల పట్ల లింగ బేధం చూపించడం, అత్యాచారాలు జరపడం, వీటికి సంబంధించి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి? స్త్రీలు ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారు.

పోలీసుల శిక్షణా కార్యక్రమానికి సంబంధించి , బ్రిటిష్ కాలం నుండి వున్న మేన్యువల్ ప్రకారం శిక్షణ యిస్తున్నారు. ఈ శిక్షణ యిచ్చేప్పుడు ప్రజలను శిక్షించండి అని, అన్యాయానికి గురి అయి పోలీసు స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు యిచ్చిన వారిని థర్డ్ డిగ్రీ మెథడ్‌లో శిక్షించండి అని, నిరపరాధులను కూడా నిందితులుగా బలవంతంగా ఒప్పించండని ఎక్కడయినా వుందా? ఈ రకమైన సంఘటనలు వివిధ పోలీసు స్టేషన్స్‌లో చూస్తున్నాము. ఇది మేన్యువల్‌లో లేదు. దీనికి సంబంధించి మంత్రిగారు సరియగు సమాధానం చెప్పాలి. మేన్యువల్‌లోగాని, శిక్షణ బోధనలో గాని లేని పద్ధతులను అవలంబిస్తున్న పోలీసు అధికారుల ప్రవర్తనలో మార్పులు ఎలా తీసుకువస్తారు? అటువంటి వారిని కఠినంగా శిక్షించాలనేది చట్టంలో రూపొందించారా? పోలీసు శాఖవారు వారి నిర్వహణలో వున్న వ్యవస్థకు సంబంధించి కొన్ని విధానాలు ఏర్పరచుకొని, స్వంత నిర్ణయాలకు కట్టుబడి, వారి పరిధిలోని వ్యవస్థను మార్పు చేసుకొని నడుపుతున్నారు. ఒక అధికారి ఆ రకంగా స్వంత నిర్ణయం తీసుకొని అమలు చేస్తూ వుంటే, అదే డివిజన్‌కు మరొక పోలీసు అధికారి వచ్చినప్పుడు, ఆ వ్యవస్థను మార్పు చేసి , తనకు నచ్చిన విధంగా నడుపుతున్నందున కూడా కొన్ని అవకతవకలు జరుగుతున్నాయి.

మ.1.40

ఈ విధంగా ప్రజలకు ఎన్ని అన్యాయాలు జరిగినా, అరాచకాలు జరిగినా , అత్యాచారాలు జరిగినా, ఎందుకులే పోలీసు స్టేషన్‌కు పోవడం అనుకొని ఫిర్యాదు చేయడం లేదు. ఈ విధంగా చెప్పుకుంటూ పోతే కోకొల్లలు ఉన్నాయి. జస్టిస్ పున్నయ్యగారు తమ రిపోర్టులో కొన్ని సూచనలు చేయడం జరిగిందన్నారు. వాటి మీద సరైన స్పందన ప్రభుత్వం నుండి లేదు. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా, గౌరవ హోమ్‌మంత్రిగారు తమ పదవికి రాజీనామా చేసి, ఈసారి అయినా ఒక దళిత మహిళను హోంమినిస్టర్‌గా చేయాలని కోరుతున్నాను. ఎందుకంటే మన ముఖ్యమంత్రిగారు వినూత్నమైన పద్దతుల్లో సంస్కరణలను తీసుకొని వస్తూ, ఒక దళిత మహిళను స్పీకర్‌గా నియమించారు. అదే విధంగా ఒక దళిత శాసనసభ్యురాలిని హోమ్ మినిస్టర్‌గా నియమించాలని

కోరుతున్నాను. ఆ విధంగా చేసి, మహిళలకు ఈ రాష్ట్రంలో సాంఘిక భద్రత ఉందనే నమ్మకం కల్గించాలని మీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి సూచిస్తున్నాను.

శ్రీ జి. జయపాల్ యాదవ్ :- అధ్యక్షా, మైసిగండి, కొత్తూరు , కర్నూలు, వెస్ట్ గోదావరి జిల్లాలో జరిగిన సంఘటనల్ని ఎవరూ సమర్థించడం లేదు. ప్రభుత్వ పరంగా విచారణ జరిపి, దోషుల పైన చర్యలు తీసుకొని, శిక్షించవలసిందేనని ప్రభుత్వానికి తెలియచేస్తున్నాను.

ఈ నెల 13వ తేదీన మైసిగండి సంఘటన జరిగిన తరువాత నుండి బాధితులను పరామర్శించే నెపంతో ప్రతి ఒక్కరు అక్కడకు వస్తున్నారు. అయితే వారికి సహాయం చేయవలసింది పోయి, హోమ్ మినిస్టర్‌గారిని , ముఖ్యమంత్రిగారిని రాజీనామ చేయాలని డిమాండ్ చేయడం ఎంతవరకు సమంజసం? ఈ సంఘటనపై ప్రభుత్వం వెంటనే స్పందించి , ఆ బాధితులను ఆదుకోవడానికి చర్యలు తీసుకోవడమే కాకుండా, దోషులపై చట్టపరమైన చర్యలు కూడ తీసుకుని, సస్పెండ్ చేయడం జరిగింది.........

(కాంగ్రెస్ పార్టీ గౌ.సభ్యుల నుండి అంతరాయం )

అధ్యక్షా, వారు చేసిన ఆరోపణల్లో నిజం లేదు. వారు చేసే ఆరోపణలు అసత్యం .

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : క్లారిఫికేషన్స్ అడగండి.

శ్రీ జి. జయపాల్‌యాదవ్ :- కాబట్టి ఎవరయితే తప్పు చేశారో, వారిని శిక్షించవలసిందిగా కోరుతున్నాను. హోమ్ మినిస్టర్‌గారు ఇప్పటికే అక్కడి కానిస్టేబుల్స్‌ను సస్పెండ్ చేయడం జరిగింది.

శ్రీ డి. శ్రీనివాస్ (నిజామాబాద్):- అధ్యక్షా, నేను కేవలం రెండే రెండు క్లారిఫికేషన్స్ అడుగుతాను. గత సంవత్సరం ఏప్రిల్ మాసంలో నల్గొండ జిల్లాలో లక్ష్మీ అనే గిరిజన మహిళపై జరిగిన అత్యాచారానికి సంబంధించిన విషయమై చర్చించడానికి ఆల్ పార్టీస్ మీటింగ్ పెట్టి మమ్మల్ని పిలవడం జరిగింది. అక్కడ డిస్కస్ చేసిన తరువాత , పోలీసు ఎంక్వయిరీ రిపోర్టు మాకు అందలేదు, తెలియలేదు. ఇట్ వాజ్ కన్‌సెన్సెన్స్ ఇన్ ది మీటింగ్ వేర్ ది హోమ్ మినిస్టర్ హాడ్ ఆల్‌సోఅగ్రీడ్. ఆ అమ్మాయికి చెందిన బట్టల్ని ఎగ్జామినేషన్‌కు పంపిస్తే, అసలు అత్యాచారమే జరగలేదని రిపోర్టు ఇచ్చినట్లుగా తెలిసింది. జ్యూడీషియల్ కమిటీని వేస్తామని చెప్పారు. సుమారు 10 మాసాలు కావస్తున్నది. ఇంతవరకు కమిటీని వేయలేదు. బహుశా దానిని వేసి, ఆనాటి దోషులను శిక్షించి ఉన్నట్లయితే, ఇప్పుడు ఇటువంటి అట్రాసిటీస్ జరగకపోయి ఉండేవేమో. రెండవది, ఓవైసీగారు ఒక అంశం లేవనెత్తారు. ఒక శాసనసభ్యుడై ఉండి, అతని మీద పోలీసులు లాఠీ ఛార్జ్ చేస్తే, వారిపైన ఎందుకు చర్య తీసుకోలేదు? దాని గురించి మన హోమ్ మినిస్టర్‌గారు ఏమి చెప్పలేదు.

డా.ఎం. వి. మైసూరారెడ్డి :- అధ్యక్షా, గౌరవ సభ్యులు పోలీసుల ఎక్సెసెస్ గురించి మీ దృష్టికి తీసుకొని వచ్చారు. మంత్రిగారు సమాధానం చెపుతూ 78 కేసులు రికార్డు అయ్యాయని చెప్పారు. రికార్డు కానివి ఎన్నో ఇంక చెప్పనవసరం లేదు. మైసిగండి విషయంలో సంఘటనకు బాధ్యులై న వారిని అరెస్టు చేసి, కేసు నమోదు చేసి, జ్యుడీషియల్ కస్టడీకి పంపించామన్నారు. మామూలుగా ఎవరైన ఒక మనిషిని చంపితే, నాకు తెలిసి, సెక్షన్ 302 క్రింద కేసు నమోదు చేస్తారు. ఆ సెక్షన్ క్రింద కేసు నమోదు చేశారా?

రెండవది, కొత్తూరు పోలీసు స్టేషన్ నిర్మాణానికి సంబంధించి కడ్డీలు అడిగితే ఇవ్వకపోవడం వల్ల పోలీసులు తిరుపతి ఇండస్ట్రీ యజమానులను పోలీసు స్టేషన్‌కు తీసుకొని వెళ్లి కొట్టడం జరిగింది. అసలు మన రాష్ట్రంలో ప్రభుత్వం అనుమతించిన దాని కంటె ఎక్కువ ఖర్చు పెట్టి ఎన్ని పోలీసు స్టేషన్ల నిర్మాణాలను పూర్తి చేశారు? పోలీసు స్టేషన్‌ల్లో మ్యాట్‌లు వేశారని, టి.వి.లు పెట్టారని, కాంపౌండ్ వాల్స్ కట్టారని తెలుస్తున్నది. ఏయే పోలీసు స్టేషన్ భవన నిర్మాణానికి ఎంతెంత బడ్జెట్ కేటాయించారు, ఎంత డబ్బు మంజూరు చేశారు? వీటి నిర్మాణానికి ఏమైన డొనేషన్లు తీసుకొన్నారా? తీసుకొంటే, ఆ విధంగా డొనేషన్లు వసూలు చేసిన ఆఫీసర్ల మీద చర్య తీసుకొంటారా? ఎందుకంటే, కొత్తూరులో జరిగింది ఒకటే కాదు. అది ఒక్కటే మీ దృష్టికి వచ్చింది. అటువంటివి రాష్ట్ర మొత్తం మీద జరుగుతున్నాయి. పోలీసులు విచ్చలవిడిగా చందాలు వసూలు చేస్తున్నట్లుగా పత్రికల్లో కూడ వచ్చింది. అదే విధంగా గెస్ట్ హౌజ్‌ల నిర్మాణానికి కూడ వసూలు చేస్తున్నట్లుగా తెలిసింది. కాబట్టి ప్రభుత్వం అనుమతించిన దాని కంటె అదనపు సౌకర్యాలతో ఎక్కడెక్కడ పోలీసు స్టేషన్ భవనాలను నిర్మించారు? ఎందుకంటే ఇవన్నీ రికార్డుల్లో ఉంటాయి. కాబట్టి ఎక్కడెక్కడ పోలీసు ఆఫీసర్లు డొనేషన్లు కలెక్టు చేశారో వారి మీద చర్య తీసుకొంటారా?

మూడవది, మంత్రిగారే చెప్పారు. కొంత మంది పోలీసులు ఆస్థి తగాదాలు వంటి సివిల్ వ్యాజ్యాల్లో జోక్యం చేసుకుంటూ, డబ్బులు తీసుకొని పంచాయితీలు నిర్వహిస్తున్నారని . సివిల్ వ్యాజ్యాల్ని కోర్టులు పరిష్కరిస్తాయి. పోలీసులు చేయవలసిన అవసరం లేదు. పోలీసుల పంచాయితీ అంటే ఏ విధంగా ఉంటుందో మంత్రిగారికి కూడ తెలుసు. కాబట్టి పోలీసులు పంచాయితీలు నిర్వహించకుండా పోలీసు అధికారులకు సరైన గైడ్‌లైన్స్ ఇస్తారా?

శ్రీ గద్దె బాబూరావు :- అధ్యక్షా, మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. 1989 నుండి 1994 వరకు ఎన్ని రకాల కేసులు నమోదు అయ్యాయి, అదే విధంగా 1994 నుండి 2002 సం. లో ఇప్పటి వరకు ఎన్ని కేసులు నమోదు అయ్యాయో తెలుపవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా పోలీసు డిపార్టుమెంట్‌లో కానిస్టేబుల్ స్థాయి నుండి పై అధికారుల వరకు రోజుకు ఎన్ని గంటలు పని చేస్తున్నారు? వారు ఇతర ప్రభుత్వోద్యోగులు మాదిరిగానే రోజుకు 8 గంటలు పనిచేస్తున్నారా, లేదా? ఎక్కువ పని గంటలు చేస్తున్నట్లయితే, వారికి ఓవర్ టైమ్ చెల్లిస్తున్నారా? ......

(కాంగ్రెస్ పార్టీ గౌ.సభ్యుల నుండి అభ్యంతరం )

ఏమిటి ఇది? నన్ను మాట్లాడనీయండి. మీరు మాట్లాడుతున్నంత సేపు మేము ఓపికగా విన్నాం . సార్, ఓ.టి ఏమైన ఇస్తున్నారా? ఇందాక నాయక్‌గారు మాట్లాడుతూ, హోమ్ మినిస్టర్‌గారు రాజీనామా చేయాలని కోరారు. నేను మీ ద్వారా ఒక క్లారిఫికేషన్ అడుగుతున్నాను. నా నియోజకవర్గంలోని గరుగుబిల్లిలో 1990లో ముగ్గురు ఎస్.టి.లను , నల్గురు ఎస్.సి.లను కాల్చి చంపితే ఏ ఒక్కరు కూడ ఆనాడు అక్కడకు వచ్చి చూసి వెళ్లలేదు. అప్పుడు తెలుగుదేశం పార్టీ సెక్రటరీగా ఉన్న చంద్రబాబునాయుడుగారు మొట్టమొదటగా వచ్చి పరామర్శించి వెళ్లారు. ఆనాటి హోమ్ మినిస్టర్ ఎందుకు రిజైన్ చేయలేదు అని అడుగుతున్నాను.

మ.1.50

ధర్మారావు గారి స్వంత ఊరు చుండూరు. ఆయనప్పుడు హోం మినిస్టరుగా ఉన్నారు. ఆనాడు 12 మందిని నరికి కాలవలో పడేశారు. మరి దాని మీద ఆయన ఏం చర్య తీసుకున్నారు?

అధ్యక్షా, నేను ఒకటే క్లారిఫికేషను అడుగుతున్నాను. ఈ ప్రభుత్వం వచ్చాక ప్రజలు మత ఘర్షణలు లేకుండా, శాంతిగా, సుఖంగా జీవనం గడుపుతున్నారు. దానికి పోలీసులు అభినందనీయులా? ప్రభుత్వం వారు అభినందనీయులా? మొన్న జరిగి

పంచాయతీ ఎన్నికలలో ఒక్క అవాంఛనీయ సంఘటన కూడా జరగలేదంటే దానికి ఎవరు కారణం? ఏ డిపార్టుమెంటు? అది కూడా క్లారిఫికేషను అడుగుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, మంత్రి గారు ఎట్రాసిటీస్‌కు సంబంధించి, స్పష్టంగా రెండు విషయాలు చెప్పాలని కోరుతున్నాను. 9 మంది డిఎస్‌పి లతో ముఖ్యమంత్రి గారి అధ్యక్షతన ఒక కమిటీ వేశారా? వేస్తే ఎంత కాలమైంది? ఎన్ని కేసులకు సంబంధించి పరిశీలన జరిగింది? ఎన్ని సిటింగ్సు వేశారు?

బడుగు బలహీన వర్గాల మీద దాడులు జరిగితే మంత్రి గారు అందరికంటే ఫెరోషియస్‌గా ముందుంటారు. విచారిస్తున్నాం అన్నారు. మంచిదే. నేను సూటిగా ఒకటి అడుగుతున్నాను, ఆంబోతు లక్ష్మి విషయంలో బట్టలు మార్చినట్లు స్థానికులు అనేకమంది చెబుతున్నారు. ఒక గిరిజన మహిళ బట్టలు మార్చడం వల్ల రేప్ జరగలేదని రిపోర్టు వచ్చింది. రిపోర్టు తప్పు లేదు. తప్పంతా బట్టలు మార్చడంలోనే ఉంది. ఆమె హాస్పిటల్లో ఉన్న మాట నిజం. ఈ విషయంలో న్యాయ విచారణ కు ఆదేశిస్తారా?

మూడవది, హోం మినిస్టరు గారు సీరియస్‌గా వినాలని కోరుతున్నాను. వారిని కోరేది ఒకటే. మేము వ్యక్తిగతంగా హోం మినిస్టరు గారని గాని, దేవేందర్‌గౌడ్ గారని గాని శంకించడం లేదు. పౌరహక్కుల నాయకులను చంపేసినపుడు గాని, బెల్లి లలితను ముక్కలుగా చేసినపుడు గాని, ఈ మధ్య ఆమె అనుచరులను కీళ్లు విరిచి, ముక్కలు చేసి బస్తాలో వేసినపుడు గాని, సమ్మయ్య బయటి దేశంలో చనిపోయినపుడు గాని పోలీసుల సహాయంతో, గూండాయిజం ఫైర్ చేయబడినట్లు మీకు అగుపించిందా? ఆ విధంగా ఫీలవుతున్నారా?

ఇంకొకటి, నా పక్కనే కూర్చున్న సోదరుడు ఒవైసీ కొట్టిన విషయంలో స్పెసిఫిక్‌గా పోలీసులు ఫలానా ఫలనా అన్నపుడు లిటిల్‌బిట్ యాక్షను తీసుకున్నారా? ఈరోజు అధికారంలో ఉన్నవారు రేపు ప్రతిపక్షంలో ఉండవచ్చు. ఇదిగో మా మిత్రులు చెబుతున్నారు, అలా దెబ్బలు కొట్టిన ఆయనకు 'భేష్' అని ఐపిఎస్ కన్‌ఫర్ చేశారట.

నేననేది, మీ సిస్టం కుళ్లిపోయింది. నేనన్నదానిలో తప్పు ఉంటే నేను రెక్టిఫై చేసుకుంటాను. దయచేసి స్పెసిఫిక్‌గా ఆన్సర్ ఇవ్వండి.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి : - అధ్యక్షా, మంత్రి గారు చాలాసేపు మాట్లాడేరు. సమాజం పూర్తిగా కుళ్లిపోతోంది, అదే విధంగా పోలీసు వ్యవస్థ కూడా కుళ్లిపోతోంది, నేను నిస్సహాయుడను, చేతకాకుండా అయిపోయింది పరిస్థితి అన్నారు. ఏదైనా తప్పులు జరిగితే ప్రజల వల్ల గాని, డిపార్టుమెంటు వల్ల గాని అయితే చేయగలిగింది ఏమీ లేదని, అసలు ప్రజలే సివిల్ పంచాయతీలు చేయమని పోలీసుల వద్దకు పోతున్నారని, కాబట్టి ఏం చేస్తారని అంటున్నారు.

అధ్యక్షా, దయచేసి నేను మంత్రి గారిని అడుగుతున్నాను, ప్రతి విషయంలోనూ ఎక్కడా తేడా లేకుండా, ఎక్కడ పడితే అక్కడ పోలీసులు ఎన్ని రకాలుగా సామాన్య ప్రజలను హింసిస్తున్నారంటే, అది అంతులేకుండా పోయింది. ఈ మధ్యకాలంలో నిజామాబాదు ఓఎస్‌డి సంజయ్ జైన్ గారట, ఆయనకు ఒక డైరీ దొరికిందట. ఐలయ్య అనే ఆయన డైరీ. దానిలో ఫలానా వారి పేర్లున్నాయన్నారు. ఇంతకుముందు ఎక్కడైనా తీవ్రవాదులకు సంబంధించి వాళ్లను అబెట్టర్సు చేసిన పరిస్థితి గమనించాము గాని, ఒక ఎక్స్‌ట్రీమిస్టుకు సంబంధించిన డైరీలో ఒక జర్నలిస్టు పేరు ఉందని, జర్నలిస్టులను కూడా వదలడం లేదు. మెదక్ జిల్లాలో 'వార్త' కు సంబంధించిన స్టాఫ్ కరస్పాండెంట్ కె.బాలేశ్వరరావును తీసుకుపోవడానికి నిజామాబాదు పోలీసులు అర్ధరాత్రి 2

గంటలకు వచ్చారు. వాళ్లు వచ్చింది కనీసం మెదక్ జిల్లా పోలీసులకు కూడా తెలియదు. నిజామాబాదు పోలీసులు తీసుకుపోయారని చాలా కష్టపడి 48 గంటల తర్వాత తెలుసుకున్నారు. అక్కడ విపరీతమైన హెరాస్‌మెంటు. థర్డ్ డిగ్రీ మెథడ్స్.

వి.వి. కొండల్రావు అనే ఆయన టైమ్స్ ఆఫ్ ఇండియా వరంగల్ కరస్పాండెంట్, డిస్ట్రిక్ట్ జర్నలిస్టుల అసోసియేషను ప్రెసిడెంట్. ఇంతకు ముందు సాధారణ వ్యక్తులనే కొట్టేవారు. కనీసం వార్తాపత్రికలకు సంబంధించిన సీనియర్ కరస్పాండెంట్ అంటే కొంచెం జాగ్రత్త వహిస్తారనుకునేవాళ్లం. అటువంటిది ఏ కొంచెమూ లేదు. పోలీసులు ఎంతకు బరితెగించారంటే, ఆ ఓఎస్‌డి జైన్ గారు అంటారూ, ఆధారాలుంటే మినిస్టర్లనైనా అరెస్టు చేస్తామని. మంచిది. మంత్రులుగా ఉన్నపుడు అరెస్టు చేస్తారా లేక రాజీనామా చేశాక అరెస్టు చేస్తారా? మంత్రులు బోనెక్కే పరిస్థితి ఉందా ఈ రాష్ట్రంలో? మంత్రులు బోనుల్లో దోషులుగా నిలబడే అవసరం వుందా? ఇవన్నీ మనకు తర్వాత చర్చించే సమయం ఉంది.

అధ్యక్షా, నేనడిగేది, ప్రతి విషయంలోనూ అన్యాయాలు జరిగాయి. జర్నలిస్టులు ఏ ఒక్కరూ మినహాయింపబడటం లేదు. కర్నూలు జిల్లాలో ఒకరి శవాన్ని తప్పుగా గుర్తించి, నలుగురు దళితులపై అన్యాయంగా థర్డ్ డిగ్రీ మెథడ్స్ ఉపయోగించారు. ఫ్యాక్షన్సు తగ్గిస్తామన్నారు. అన్ని రకాలుగా ఈ ప్రభుత్వం పుణ్యమా అని ఫ్యాక్షన్సు పెరిగిపోతున్నాయి. కర్నూలు జిల్లాలో వెంకటప్పయ్య గారిని, ఈ రాష్ట్ర ప్రభుత్వ సాక్షిగా జడ్‌పిటిసి సభ్యునిగా చేశారు, అధ్యక్షునిగా మరి ఎందుకు చేయలేదో! నిజంగా పోలీసులు చేసిన అన్యాయాలకు, గడచిన ఐదారు సంవత్సరాలుగా చేస్తున్న అత్యాచారాలకు, రిటైర్డ్ ప్రిన్సిపల్ సెక్రటరీ నాయర్ గారి ఇంటర్వ్యూ కంటే మరొక తార్కాణం లేదు. ఆయన ప్రత్యేకంగా చెప్పారు. '' ముఖ్యమంత్రికి, హోం మినిస్టరుకు నేనంటే కోపం. పోలీసు శాఖలో ఒక వ్యక్తి నియంతృత్వం అనర్థం. పుట్టపర్తిలో నలుగురి హత్య జరిగితే, ఆ రోజే పోలీసు చరిత్రలో బ్లాక్ డే. పోలీసులు చేసిన హత్యలపై న్యాయ విచారణ జరగాలి. నక్సలైట్ల సమస్య ఇప్పుడు కొత్తగా వచ్చింది కాదు, జలగం గారి కాలంలో కంటే ఈ రోజు తీవ్రంగా వుందా? ఆంధ్రప్రదేశ్ కేడరుకు ఎన్నిక అయినందుకు ఆనాడు గర్వపడ్డాను, కాని నాలుగేళ్లుగా చింతిస్తున్నాను.''

గడచిన నాలుగైదు ఏళ్లుగా పోలీసు వ్యవస్థ ఎంత కుళ్లిపోయిందో అన్నదానికి ఇంతకన్న ప్రబలమైన తార్కాణం అక్కరలేదు. గతంలో కూడా పొరబాట్లు జరిగాయి. మిత్రులు తెలుగుదేశం సభ్యులు మాట్లాడుతూ కాంగ్రెసు అధికారంలో ఉన్నపుడు చుండూరులో దారుణ మారణ కాండ జరగలేదా అని అన్నారు. జరగలేదని నేనడం లేదు. అయితే చేసింది ఎవరు? ఎప్పుడైనా కాంగ్రెసు పార్టీ అధికారంలో ఉన్నపుడు ఎక్కడైనా, ఇందిరాగాంధీ గారి టైము గానీ, అంతకు ముందు గాని కాంగ్రెసు పార్టీ అధికారంలో ఉన్నపుడు ఎక్కడైనా అన్యాయాలు జరిగినపుడు ఒక ప్రాపర్ సిగ్నల్ పంపించేవాళ్లం. మళ్లీ మళ్లీ జరగకుండా ఉండటానికి. బెల్చిలో ఒక దళితుడు అన్యాయానికి గురైతే, అప్పుడు ఇందిరాగాంధీ గారు అపోజిషను లీడరుగా వున్నారు.
మ . 2 .00

ఆమె అపోజిషన్ లీడర్‌గా అక్కడకు పోవడానికి హెలికాప్టర్, విమానంగానీ మరొకటిగా రవాణా సౌకర్యం లేకపోతే నది దాటవలసి వస్తే ఏనుగుపైకి ఎక్కి అటు వెళ్లి పరామర్శించి వారికి ధైర్యం చెప్పడం జరిగింది . పదిరికుప్పంలో టిడిపి వచ్చిన కొత్తలో టిడిపికి సంబంధించి వారు దారుణమారణ కాండ చేస్తే, హరిజనుల ఇండ్లు కాలబెట్టడమే కాదు సజీవంగా హరిజనులను దహనం కాండ చేస్తే రాజీవ్‌గాంధీ స్వయంగా రావడం జరిగింది . వాళ్లకు నేను ఉన్నానని ధైర్యం చెప్పడం these are the positive signals. మేము ఉన్నాము, తప్పనిసరిగా అక్కడ వారికి ఏ విధమైన ఇబ్బంది జరగకుండా రక్షిస్తామని అధికారంలో ఉన్నవారు చెప్పగలిగితే మళ్లీ మళ్లీ, ఇటువంటివి రాకుండా ఆపవచ్చు . కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉండగా దళితులకు పూర్తిగా రక్షణ కల్పించడానికి చేసిన ప్రత్యేక చట్టాలను ప్రభుత్వం ఉల్లంఘించుతోంది . తూర్పుగోదావరి జిల్లా కరప మండలం, చిక్కాల రామచంద్ర రావు గారి స్వగ్రామం, సిరిపురం గ్రామానికి సంబంధించిన

గ్రామసర్పంచి దళిత మహిళ ఆదిలక్ష్మిని అగ్రకులానికి చెందిన నున్న శ్రీనివాస్, వెంకట సత్యనారాయణ, పట్టన్న అనే ముగ్గురు చాలా అవమాన పరిచారు . ఆమె ఏమి అడిగింది, ఆమె చేసిన పాపం పనికి ఆహారం పథకం అడ్డగోలుగా చే స్తున్నారు . చట్టపరంగా జరగడం లేదని అంటే ఆమెను నానారకాలుగా హింసించారు . ఆమెను తిట్టడం జరిగింది వంటిపైన చేయివేసి తోశారు . కులం పేరు పెట్టి దూషించారు . కంప్లయింట్ ఇస్తే లెక్క లేదు . జిల్లా కాంగ్రెస్ నాయకులంతా కలిసి ఎస్ పి గారి దగ్గరకు పోతే పట్టించుకోరు . కేసు పెడితే హరిజన్ హెరాస్‌మెంట్ క్రింద కేసు బుక్ చేయలేదు . జిల్లా కాంగ్రెస్ నాయకులంతా ఎస్‌పి గారికి మొర పెట్టుకుంటే, 15 రోజుల తరువాత ఆ ముగ్గురికి యాంటిసిపేటరీ బెయిలు వచ్చే వరకు వారిని అరెస్ట్ చేయరు . 15 రోజుల తరువాత యాంటిసిపేటగరీ బెయిలు వస్తుంది . గడచిన రెండు మాసాలుగా 17 జిల్లాల్లో 60 హరిజన, గిరిజన అత్యాచారాలు, 2 పాలేరు పనిచేస్తున్న బాలురను కొట్టినవి, 7 హత్యలు, 3 ఆత్మహత్యలు, 2 ఆత్మహత్యా యత్నాలు, 6 అత్యాచారాలు, 27 దాడులు, 9 వివక్షకు గురిచేసినవి, 7 భూ ఆక్రమణ సంఘటనలు, కేవలం రెండు మాసాలకు సంబంధించిన చరిత్ర ఇది . మొత్తం మీద ఈ రాష్ట్రప్రభుత్వం గడచిన కొన్ని సంవత్సరాలుగా వారు చేస్తున్న వ్యవహారాలకు వ్యతిరేకంగా దళితులు ఉంటే పూర్తిగా రాష్ట్రప్రభుత్వానికి, రాష్ట్రంలో అధికారంలో ఉన్నవారికి వ్యతిరేకులు అనే సిగ్నల్ ఎక్కడ వీలుంటే అక్కడకు పంపుతున్నారు . మరీ ఈ మధ్యకాలంలో పోలీసులు చాలా అన్యాయంగా దోచుకు తింటున్నారు . రాజమండ్రిలో 14 లక్షలు పెట్టి షాపింగ్ కాంప్లెక్స్ కట్టి, నాకు తెలిసి మీరు కూడా గమనించి ఉంటారు . ప్రతి డివిజన్ హెడ్‌క్వార్టరుకు ఒక పోలీసు రెస్ట్ హౌస్ ఉంది . ఎన్ని గవర్నమెంట్ శాంక్షన్ చేసింది ? ఏ విధంగా ఎంత మందికి ఎన్ని పోలీసు గెస్ట్‌హౌస్‌లు గవర్నమెంట్ డబ్బులతో కట్టబడ్డాయి ? ప్రజలనుండి సోకాల్డ్ విరాళాలు ప్రజలను బెదిరించి వసూలుచేసిన డబ్బు అవునా కాదా ? ఈ మధ్యకాలంలో గడిచిన రెండు సంవత్సరాలుగా దళితులపై ప్రత్యేకమైన వర్గవిద్వేషం ఉందని చూపించడమే కాకుండా ఈ రాష్ట్రప్రభుత్వం రాష్ట్రంలోని మైనారిటీలకు పూర్తిగా వ్యతిరేకంగా ఉన్నామని చెబుతున్నారు . వీరు బిజెపి వారు ఒకటి కావడం వలన మైనారిటీలలో పూర్తిగా అభద్రతాభావం వచ్చింది . ఆఖరుకు మైనారిటీ ఎంఎల్ఏను గడచిన మూడు సంవత్సరాల క్రితం అన్యాయంగా ఎన్నికల సమయంలో చేతులు విరగగొడితే కనీసం ఆయనపై జరిగిన అఘాయిత్యం పట్ల ఇంతవరకు ఏ విధమైన చర్య తీసుకోకపోతే అసలు మైనారిటీల పట్ల ఈ రాష్ట్రప్రభుత్వానికి ఉన్న ప్రత్యేకమైన వివక్షత కనపడడంలేదా ? ఇది న్యాయమా ? దళితులు అంటే పడదు . మైనారిటీలు అంటే పడదు . మహిళలు, మహిళా పార్టీ కార్యకర్తలపైన ఎక్కడ పడితే అక్కడ అత్యాచారాలు చేస్తున్నారు . మహబూబ్‌నగర్ జిల్లాలో మొన్న మొన్న సజీవంగా దళితుణ్ణి గడ్డివాములో వేసి దహించివేశారు . లేచిరావడానికి ప్రయత్నం చేస్తే అటు ఇటు ఇద్దరు నిచ్చెన వేసి అదిమిపట్టి చంపివేశారు . ఆ కేసులో ఇంతవరకు ఎంతమందిని అరెస్ట్ చేశారు ? చేసినవాళ్లు టిడిపి వారు . మైసిగండి కేసుకు సంబంధించి అత్యాచారం చేసింది టిడిపి వాళ్లు, బి జెపి వాళ్లు వారికి ఒకన్యాయం, మిగిలిన పార్టీలకు, సామాన్యులకు మరొకన్యాయం . ఇది పద్ధతి కాదు . గడచిన మూడు నాలుగు సంవత్సరాలలో కుళ్లిపోయిన పోలీసువ్యవస్థ దారిన పెట్టవలసిన అవసరం ఉంది . ప్రాపర్ సిగ్నల్స్ పంపవలసిన అవసరం ఉంది . రాష్ట్రప్రభుత్వం దళితులకు వ్యతిరేకం కాదని చెప్పవలసిన అవసరం ఉంది . మహిళల పట్ల అత్యాచారాలు జరిగితే సహించమని చెప్పాల్సిన అవసరం ఉంది . ఈ రాష్ట్రప్రభుత్వం మైనారిటీల పట్ల పోలీసులు ఎక్కడ వ్యతిరేకించినా ఊరుకోమని తప్పకుండా ప్రాపర్ సిగ్నల్స్ పంపవలసిన అవసరం ఉంది . .It will be possible only if the Hon'ble Minister for Home resigns. Atleast for the heaven sake and for the sake of the poor people, the Minister should resign so that proper signals can go to the poorer sections of the society because so many attoricities are being committed on them.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : అధ్యక్షా, గౌరవ శాసనసభ్యురాలు కుతూహలమ్మగారు మాట్లాడుతూ మహిళలపై ఏ విధమైన అత్యాచారాలు జరుగుతున్నాయి, వాటిని తగ్గించడానికి ఏ ప్రయత్నం చేస్తున్నారు అని అడిగారు . మాన్యువల్ గురించి మెన్షన్ చేశారు . పోలీసు మాన్యువల్‌లో మహిళలకు సంబంధించిన చాప్టర్లు లేవని చెప్పారు . వారు బహుశా టోటల్‌గా చూచి ఉండకపోవచ్చు . అందులో ప్రతి ఇన్సిడెంట్ గురించి, ప్రతి వ్యవహారం గురించి చాలా డీటెయిల్డ్‌గా ఉంది .

మాన్యుయల్‌లో ఉండకపోవడం అనే ప్రసక్తి లేదు . వారు చాలా సంవత్సరాలు అధికారంలో ఉన్నా దానిని కనీసం మార్చాలనే ఆలోచన కూడా చేయలేదు . మేము ఇప్పుడు దానిని టోటల్‌గా అప్ డేట్ చేశాము . కావలసిన కౌన్సిలింగ్ సెంటర్లను ప్రతి రెవిన్యూ డివిజన్‌కు ఏర్పాటు చేయాలని అనుకున్నాము . మహిళా పోలీసుస్టేషన్లు, మహిళాపోలీసుల సంఖ్యను పెంచి మహిళలపై జరుగుతున్న అత్యాచారాలపై ప్రత్యేకశ్రద్ధ తీసుకుని ఏ విధంగా తగ్గించాలో కావలసిన యాక్షన్‌ప్లాన్ తయారుచేసుకుని ముందుకు పోతున్నాము . టైం లేదు కనుక . I am not going into the details. గౌరవ సభ్యులు జైపాల్ యాదవ్‌గారు మాట్లాడుతూ, మైసిగండి మిగతా కేసుల గురించి ఎంక్వయిరీ చేశారా అని అడిగారు . కేసులు పెట్టాము . నడుస్తున్నాయి . కేసెస్ తీసుకోవడం జరుగుతుందని మనవిచేస్తున్నాను . శ్రీనివాస్‌గారు మాట్లాడుతూ నారాయణపూర్ ఎస్ ఎం విషయం ప్రస్తావించారు . అంతకుముందు మాట్లాడిన నోముల నర్సింహయ్యగారు అడిగారు . నారాయణపూర్ విషయం గురించి రిపోర్టు వచ్చిన తరువాత శాసనసభ్యులతో ఒక మీటింగ్ పెట్టి డిఎన్ఇ రిపోర్టు నెగెటివ్‌గా వచ్చింది, రిపోర్టు చూడమని చెప్పడం జరిగింది . అప్పుడు కూడా అనుకున్నాము . ప్రభుత్వం ఏమి చేసిందో అది చెప్పడానికి సిద్ధంగా వున్నాము . వాస్తవం వస్తుంది అంటే ఏమి చెయడానికైనా సిద్ధంగా వున్నాము . న్యాయ విచారణకు ఆర్డర్ చేస్తున్నాను అని నేను చెప్పినట్లు నాకు జ్ఞాపకం లేదు . శాసనసభ్యులు ఎప్పుడు కోరినా నేను సిద్ధంగా వున్నాను . దీంట్లో ఎవరిని వెనకేసుకుని రావలసిన అవసరం లేదు . ఈనాడు ఏమి అడిగినా మేము ఇవ్వడానికి సిద్ధంగా వున్నాము . కావలసిన ఆఫీసర్స్ అందరిని అడిగి ఆ విధంగా తీసుకున్నదానిపై ఇంకా అసత్యం ఉంది, ఇంకా కొన్ని విషయాలు బయటకు రావాలన్నప్పుడు మేము సిద్ధంగా ఉన్నాము . ఏమాత్రం వెనక్కు పోయే ప్రసక్తి లేదని మీద్వారా తెలియజేస్తున్నాను .

మ.2.10

అదే విధంగా మైసూరా రెడ్డిగారు మాట్లాడుతూ ఏ రకమైన కేసులు పెట్టారని, ఏ సెక్షన్స్ క్రింద పెట్టారని అడిగారు. ఐ.పి.సి. సెక్షన్ 302, 323, 334 క్రింద, సెక్షన్ 3, 5 ఎస్.సి., ఎస్.టి. యాక్ట్ క్రింద కేసులు పెట్టడం జరిగింది. ఎక్కడా కూడా ఎటువంటి లాప్సెస్ లేకుండా జాగ్రత్తగా చర్యలు తీసుకుంటున్నాము. ఐ.జి., సి.ఐ.డి. ని పంపించాము. కేసులో ఎక్కడా పొరపాటు జరగకుండా, ఛార్జ్‌షీట్ వేయడంలో పొరపాటు లేకుండా జాగ్రత్తలు తీసుకున్నామని చెప్పడం జరిగింది. సీనియర్ ఆఫీసర్స్ సూపర్‌విజన్‌లో వారు వర్క్ చేస్తున్నారు. బాబూరావు గారు కొన్ని విషయాలను మెన్షన్ చేసారు. పొలిటికల్‌గా కొన్ని విషయాలను ........

డా. ఎం.వి.మైసూరా రెడ్డి : నేను రెండు విషయాలు అడిగాను, మీరు సెక్షన్స్‌కు సంబంధించి చెప్పారు. రెండోది, పోలీసు స్టేషన్లు, గెస్ట్‌హౌజ్‌ల నిర్మాణానికి డొనేషన్లు వసూలు చేస్తున్నారని అడిగాను. దానికి సమాధానం చెప్పండి.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ : జన్మభూమిలో శాంక్షన్ అయిందే తప్ప, గవర్నమెంట్ డబ్బులు ఇవ్వకుండా, అంతా కేవలం డొనేషన్లతో చేసేది కాదది. జన్మభూమిలో రు.5.00 లక్షలు శాంక్షన్ వుంది. ఆ విధంగా వారు కన్‌స్ట్రక్షన్స్ చేస్తున్నారు.

డా. ఎం.వి.మైసూరా రెడ్డి : నేను అడిగిన విషయం ఏమిటంటే, మామూలుగా పోలీసు స్టేషన్లు, గెస్ట్ హౌజ్ భవనాల నిర్మాణ కార్యక్రమాలకు ప్రభుత్వం జన్మభూమిలో నిధులను శాంక్షన్ చేస్తే, ఆల్‌రైట్. కాని ఎటువంటి ప్రభుత్వ శాంక్షన్స్ లేకుండా పోలీసులే డొనేషన్లు కలెక్ట్ చేసి ఎక్కడైనా నిర్మాణాలు చేస్తే, అటువంటి అధికారుల మీద చర్య తీసుకుంటారా? సిమెంట్ ఇవ్వమని, కడ్డీలు ఇవ్వమని అడుగుతున్నారు. కొత్తూరు సంఘటన అదే. అటువంటి సంఘటనలు పబ్లిక్‌గా వుంటాయి. అటువంటి అధికారులు ఎవరైతే ఇటువంటి కార్యక్రమాలను చేస్తున్నారో, వారిపై చర్య తీసుకుంటే భవిష్యత్తులో ఈ రకమైన సంఘటనలు

నిలుపుదల అవుతాయని అడిగాను. ఆస్థి తగాదాల కేసుల వంటి సంఘటనలు సివిల్ కేసెస్ అవుతాయి. అవి వీరు తీసుకోవలసిన అవసరం ఏముంది? అటువంటి కేసులను వారు తీసుకోకుండా వుండేందుకు మీరు సూచనలు ఇస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ : గవర్నమెంట్ ఈ మధ్య కాలంలో మాడర్నైజేషన్ కార్యక్రమం క్రింద చాలా డబ్బులను ఇస్తోంది. ఆ మాడర్నైజేషన్ కార్యక్రమం క్రింద పోలీసు స్టేషన్లు, గెస్ట్ హౌజ్‌లు మొదలైన వాటి నిర్మాణాన్ని తీసుకోవడం జరుగుతోంది. గెస్ట్ హౌజెస్ నిర్మాణాలు వంటివి ఎవరి ఇష్టానుసారంగా వారు చేయకుండా ఆర్డర్స్ ఇస్తాము. ఆ విధంగా we will stop that one. లోకల్ డొనేషన్ క్రింద ఆ రకంగా చేస్తున్నారని అంటున్నారు. ఆ విధమైన కన్‌ఫ్యూజన్ లేకుండా వుండేలా ఆర్డర్స్ ఇస్తాము.

డా. ఎం.వి.మైసూరా రెడ్డి : కొత్తూరు ఇన్‌సిడెంట్ ఏదైతే జరిగిందో, అదే మాదిరిగా భవిష్యత్‌లో జరగకుండా ఒక ఎంక్వైరీ వేయండి. ఎక్కడెక్కడ కట్టడాలు చేపట్టారో, వాటికి డొనేషన్లు వసూలు చేసారో, దాని మీద మీరు ఎంక్వైరీ వేయండి. అలా చేయిస్తే, ఇటువంటి పనులకు పాల్పడకుండా ఆఫీసర్లు ఊరుకుంటారు కదా, నేను అనేది అదే.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ : నేను తప్పకుండా చేస్తాను. తప్పకుండా వారి అడ్వైజ్ తీసుకుంటాము, తప్పకుండా బాధ్యులైన వారిపై చర్య తీసుకుంటాము. నోముల నర్సింహయ్య గారు మాట్లాడుతూ డి.ఎస్.పి.ల గురించి చెప్పారు. మనకు డి.ఎస్.పి.లు వున్నారు, వారు ఎస్.సి, ఎస్.టి. యాక్ట్‌ను ఇంప్లిమెంట్ చేస్తున్నారు. ఒక కమిటీ రాష్ట్ర స్థాయిలో సి.ఎం.గారి ఛైర్మన్‌షిప్‌లో మీట్ అయి, కొన్ని డెసిషన్స్‌ను తీసుకోవడం జరుగుతోంది. అది ఫ్రీక్వెంట్‌గా మీట్ అవవలసిన అవసరం వుందని మేము రియలైజ్ అయ్యాము. ఇంతకు ముందర నేను ఆ మీటింగ్స్‌ను నిర్వహించే వాడిని కాని సి.ఎం.గారి స్థాయిలో జరగాలని అనుకున్నాము, మొన్న ఒక మీటింగ్ కూడా జరిగింది.

అధ్యక్షా, రాజశేఖర రెడ్డిగారు కొన్ని విషయాలపైన చాలా స్పష్టంగా చెప్పారు. ముఖ్యంగా సంజయ్ జెయిన్ గారి గురించి, నిజామాబాదులో, కర్నూలులో జరిగిన ఇన్‌సిడెంట్స్ గురించి, నాయర్ గారి గురించి కొన్ని విషయాలను ప్రస్థావనకు తీసుకొచ్చారు. ఒ.ఎస్.డి. గారు అక్కడ జరుగుతున్న ఎక్స్‌ట్రీమిస్ట్ యాక్టివిటీస్‌పై ఇన్‌వెస్టిగేషన్‌లో కొంతమందిని తీసుకువెళ్లి అక్కడ స్టేట్‌మెంట్ తీసుకోవడం జరుగుతోందని చెప్పారు. దానికి సంబంధించిన రిపోర్టర్లు, వారి జర్నలిస్టుల అసోసియేషన్ వారు నా దగ్గరకు వచ్చారు. నేను ఇమ్మీడియట్‌గా ఎస్.పి.గారితో మాట్లాడాను. You personally enquire about it. ఎక్కడా పొరపాటు జరగడానికి వీలు లేదని చెప్పాను. కోర్టుకు కూడా ప్రొడ్యూస్ చేసారు.

ఎంక్వైరీస్ అంటే, రకరకాలైన ఎంక్వైరీస్ వస్తున్నాయి. వారు ఇచ్చిన ఇన్‌ఫర్మేషన్ ప్రకారం చాలా లింక్స్ వున్నాయి, కాన్‌ఫిస్‌కేట్ చేయడం వంటివి అన్నీ కూడా వారికి చెప్పాను. ఆ విధంగా ఎక్స్‌ట్రీమిస్ట్స్ యాక్టివిటీస్‌లో ఇన్‌వాల్వ్ అయి వున్నారు అనే ఉద్దేశ్యంతో కేసులో ముందుకు వెళుతున్నారు కాని, ఎవర్ని పడితే వారిని తీసుకువెళుతున్నారని చెప్పడం కరెక్ట్ కాదు. కావాలంటే, they can also enquire into it. మీకు కావాలంటే I am telling you because you are a responsible Opposition Leader. మీకు కావాలంటే, ఆ ఇన్‌ఫర్మేషన్ ఇవ్వడానికి అభ్యంతరం లేదు.

ఆ విధంగా కాన్ఫిడెన్షియల్‌గా చాలా విషయాలలో అక్కడ ఎంక్వైరీ జరుగుతోంది. కాబట్టి ఆ విధంగా అక్కడ జరుగుతున్న ఇన్‌వెస్టిగేషన్ తప్ప ఎవర్ని పడితే వారిని తీసుకువెళ్లడం లేదని వారు నాకు చెప్పడం జరిగంది. సరే, నాయర్ గారి గురించి చెప్పారు, వారు హౌజ్‌లో లేని వ్యక్తి కాబట్టి, వారిని గురించి మాట్లాడడం న్యాయం కాదు. I cannot defend him. వారు ఎంత గొప్పవారో, ఆయన క్యారెక్టర్ ఏ విధంగా వుందో, I do not want to go into those details. ఒక అపోజిషన్ లీడర్‌గా

వుండి ఏ విధంగా అతనిని ఎగ్జాంపుల్‌గా తీసుకుని కోట్ చేసే దారుణమైన పరిస్థితి వుంది అంటే, I leave it to you. అది వారి విజ్ఞతకే ఒదిలిపెడుతున్నాను కాని నేను ఆ వివరాలలోకి పోవడం లేదు.

'పోలీసులు నిస్సహాయంగా వున్నారు, సమాజమే ఎక్కడికక్కడ మార్పులు చేసుకోవాలి, సమాజంలో అటువంటి పరిస్థితి రావాలి తప్ప నేనేమీ చేయలేనని' అన్నట్లుగా చెబుతున్నారు. అధ్యక్షా, ఇది ఒక శాసన సభ. ఇది ఒక హయ్యస్ట్ బాడీ. మనమందరమూ శాసన కర్తలము. ఈ రాష్ట్రంలో ఒక దశ, దిశ నిర్ధారణ చేసే అవకాశం ప్రజలు మాకు ఇచ్చారు. నేను ఒక వ్యవస్థలో వస్తున్న సమస్యలను మీ ముందర పెట్టాను. మీరు ఇచ్చిన 304 నోటీసు చూస్తే, ఒక జనరల్ నోటీసుగా, అట్రాసిటీస్ జరుగుతున్నాయి, పోలీసులు ఎక్సెస్ యాక్షన్ చేస్తున్నారు అని చెప్పారు. ఈ విధంగా నోటీసు ఇచ్చినపుడు, మనం ఒక డిబేట్‌లోకి పోతున్నాము.

నేను ఒక సిస్టమ్‌లో వుండే సమస్యలను గురించి చెప్పాను. దానిని ఏ విధంగా సరిచేయాలో చెప్పాను. ఆ విధంగా ముందుకు వెళుతున్నాము అనే విషయాలను కూడా మీ ముందర పెట్టానే తప్ప మరొకటి కాదు. మనకు ఉన్న సామాజిక పరిస్థితులలో, వున్న సిస్టమ్‌లో వుండే ప్రాబ్లమ్స్‌ను విశ్లేషించి, ఇటువంటి సంఘటన జరుగుతోంది, దానిపై ఏమి చర్య తీసుకుంటున్నారు అనేటటువంటివి మన ముందర వున్నాయి. భవిష్యత్తులో ఇంకా ఎక్కువ మార్పులు చేసుకోడానికి, ఇంకా లోతుపాతులను చూసి ఆలోచన చేసుకోడానికి ఇక్కడ చర్చ జరిగి, తద్వారా సత్ఫలితాలు వచ్చి, ఆ ఫలితాలను ప్రజల వద్దకు తీసుకువెళితే బాగుంటుందనే ఉద్దేశ్యంతో చెప్పాను తప్ప, మేము నిస్సహాయంగా వున్నామని కాదు, మేము నిస్సహాయులమూ కాదు.

We know how to control. We know how to guard. We know how to control crime. We know how to control our own officers and our system. We know that. We are doing it and we will do it. మీరు ఏదో అడిగినంత మాత్రాన పారిపోతారని అనుకోవడం తప్పు. ముఠా నాయకత్వాన్ని ఏ విధంగా కంట్రోల్ చేస్తున్నామో go and enquire in Rayalaseema. రాయలసీమలో గతంలో ఏ విధంగా జరిగింది, ఇప్పుడు ఏ విధంగా కంట్రోల్ చేస్తున్నామో మీరు వెళ్లి అడగండి. You go and enquire the commonman. అత్యాచారాలు కాని, అన్యాయాలు కాని, రౌడీయిజమ్ కాని, వీటన్నటినీ ఏ విధంగా కంట్రోల్ చేస్తున్నామో you go and enquire. అని తెలియజేస్తున్నాను. సామాన్య ప్రజానీకానికి అన్నీ తెలుసు, మీరు ఏదో రాజకీయానికి మాట్లాడి, మీ మీద ఎన్నో రకాలైన సమస్యలు వస్తుంటే హోమ్ మినిస్టర్‌ను టార్గెట్‌గా చేసి రెండు మాటలు మాట్లాడి బెదరగొట్టేస్తే అదిరిపోతారని అనుకోవడం చాలా పొరపాటు.

ఎంతవరకు పీపుల్ కాన్ఫిడెన్స్ మాపై వుంటుందో మేము ఇక్కడ వుంటాము. అంతవరకూ మేము ఖచ్చితమైన, న్యాయబద్ధమైన, నీతివంతమైన పరిపాలన చేస్తాము, ఖచ్చితంగా మీకు చూపిస్తాము కాని ఈ విధమైన సంఘటనలను ఒదిలిపెట్టే పరిస్థితి లేదు. We will try. కాకపోతే సమాజంలో సమస్యలు వున్నాయి, అనేక ఇబ్బందులు వున్నాయి. వాటిని ఏ విధంగా సరిచేసుకోవాలి అనే దాని గురించి ఆలోచనలను మీ అందరితో షేర్ చేసుకోవాలని చెప్పానే తప్ప, లేకపోతే వీటినుంచి తప్పించుకోడానికీ కాదు, మేము హెల్ప్‌లెస్‌గా వున్నామని అనుకోవడం పొరపాటే. We will produce the results. We are already producing the results అని మీకు అందరికీ తెలియజేసుకుంటూ నేను సెలవు తీసుకుంటున్నాను.

మ.2.10

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః సఫిషియంట్‌గా జవాబు వచ్చింది. క్లారిఫికేషన్స్‌కి చాలా సమయం ఇచ్చాను. హోమ్‌శాఖపద్దుల మీద మాట్లాడేటప్పుడు ఎలాబరేట్‌గా అప్పుడు మాట్లాడడానికి సమయం ఇస్తారు. ఇప్పుడు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు చెబుతూ, దాని మీద చర్చ......

( అంతరాయం )

శ్రీ జక్కంపూడి రాంమోహనరావుః హోమ్ మినిస్టర్ ఏమి కంట్రోల్ చేస్తున్నారు. అన్యాయాలు జరుగుతున్నాయి. కనీసం క్లారిఫికేషన్స్‌కి సమయం ఇప్పించండి, మాట్లాడతాము. ఇది చాలా ముఖ్యమయినది. ...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః క్లారిఫికేషన్స్‌కి సమయం సఫిషియంటగ్ ఇచ్చాను. ....

( అంతరాయం )

( గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు )

మేడమ్ స్పీకర్ః 12 గంటలకు మొదలయిన 304 ఇప్పటివరకూ జరిగింది. ఇంకా ఎంత మంది మాట్లాడడానికి సమయం కావాలి.

( అంతరాయం )

How much time you want to take?

శ్రీ ఎన్. రఘువీరారెడ్డిః దీనిని ప్రొలాంగ్ చేయాలనే ఉద్ధేశ్యం కాదు. రిపోర్ట్ సబ్మిట్ చేయమని అంటున్నాము. మంత్రిగారు మారల్ రెస్పాన్సిబిలిటి తీసుకోవడానికి ఈ రోజు తయారుగా ఉన్నారా, లేదా? రాయలసీమలో చూడండని అన్నారు. నిన్నగాక మొన్న కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్స్‌ని తెలుగుదేశం పార్టీవారు పొట్టన పెట్టుకున్నారు. దానిని ఏమంటారు. దానిలోకి నేను పోదలచుకోలేదు. వారు మారల్ రెస్పాన్సిబిలిటి తీసుకోవడానికి తయారుగా ఉన్నారా, లేదా? ఇటువంటి తీవ్రమయిన పరిస్థితులు వచ్చిన తరువాత మారల్ రెస్పాన్సిబిలిటి తీసుకునే పరిస్థితి వస్తే వారు రాజీనామా చేసే పరిస్థితి తప్ప మరొకటి లేదు. మారల్ రెస్పాన్సిబిలిటి తీసుకొని రాజీనామా చేయమని చెప్పండి. డిమాండ్ చేస్తున్నాము. అంతకు మించి చర్చ అవసరం లేదు.

SRI T.DEVENDER GOUD: I have already told whatever I wanted to tell. నేను చెప్పదలచుకున్న విషయం చాలా స్పష్టంగా చెప్పాను. ఈ రాష్ట్రంలో శాంతిభద్రతలను పరిరక్షించవలసిన బాధ్యత మాది. ఆ విధంగానే చేస్తాము. వారేదో బెదిరించి, శాసనసభలో ఏదో ఒకటి బెదిరిస్తే, మళ్లీ మాట్లాడకుండా ఉండాలనేది రాంగ్. We are not going to yield for anything. మాకు అధికారం ప్రజలు ఇచ్చారు. ఖచ్చితంగా ప్రజలకు సేవ చేసే విధంగా పరిపాలన చేస్తాము.

MADAM SPEAKER: Matters posted under Rule 304 are over.

(INTERRUPTION)

MADAM SPEAKER: What more you want? I have given ample time for clarifications.

(INTERRUPTION)

The House is adjourned to meet again at 8.30 a.m. tomorrow.

(Then the House adjourned at 2.25 p.m. to meet again at 8.30 a.m. on Tuesday, the 19th February, 2002.)